అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :244 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ బుధవారం- 11 - మార్చి - 2026


## విజయ్, త్రిష వ్యవహారంపై స్పందించిన బీజేపీ నాయకురాలు ఖుష్బూ



- వీరి విషయంలో ప్రజలకు ఏం ఆసక్తి అనేది అర్థం కావడం లేదన్న ఖుష్బూ
- అది వారి వ్యక్తిగత విషయమన్న ఖుష్బూ
- దీనిని ఎందుకు పెద్ద విషయంగా చూస్తున్నారని ప్రశ్న

ఢిల్లీ : ప్రముఖ తమిళ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్, నటి త్రిష వ్యవహారంపై తమిళనాడు బీజేపీ నాయకురాలు ఖుష్బూ స్పందించారు. వీరి విషయంలో ప్రజలకు ఏం ఆసక్తి అనేది తనకు అర్థం కావడం లేదని అన్నారు.

### హర్ముజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా యుద్ధం
## దీర్ఘకాలం కొనసాగితే పరిస్థితేంటి

- భారత్‌పై మొదలైన 'హర్ముజ్' ఎఫెక్ట్- మనదేశానికి జరిగే చమురు సప్లైలకు తీవ్ర అంతరాయం
- భారత్ వద్ద స్ట్రాటజిక్, ఆపరేషనల్ నిల్వలు



ఢిల్లీ : అమెరికా - ఇజ్రాయెల్‌లతో యుద్ధంలో ఉన్న ఇరాన్ హర్ముజ్ జలసంధిని మూసివేసిన ప్రభావం భారత్‌పై స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఎల్‌పీజీ వంటగ్యాస్ డెలివరీల వ్యవధిని పెంచేశారు. మార్చి 7 నుంచి ఇప్పటివరకు గృహ వినియోగ సిలిండర్ ధర సగటున రూ.60 పెరిగింది. వాణిజ్య సిలిండర్ ధరను రూ.115 వరకు పెంచారు. యుద్ధం కనుక దీర్ఘకాలంపాటు కొనసాగితే, ఎల్ పీజీ కొరత ఏర్పడే అవకాశం ఉంది. అందుకే కేంద్ర ప్రభుత్వం దేశీయ ఇంధన మార్కెట్ ను కాపాడడానికి మంగళవారం నిత్యావసర వస్తువుల చట్టం (ఈసీ యాక్ట్ )ను అమల్లోకి తెచ్చింది. దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ఎల్ పీజీ ఉత్పత్తిని పెంచాలని ఆదేశాలు జారీ చేసింది. అంతేకాదు అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ లాంటివి జరగకుండా గృహ వినియోగదారులకు 100 శాతం వంట గ్యాస్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. వాహనదారులకు సీఎన్ జీ కూడా నిరంతరం సరఫరా అయ్యేలా చూడాలని స్పష్టం చేసింది. ఇక కమర్షియల్ ఎల్ పీజీ గ్యాస్ సరఫరా విషయంలో ఇప్పటికే ఇబ్బందులు మొదలయ్యాయి. మిగతా..2లో

### వంటగ్యాస్ ఆందోళన...
## ప్రధాని మోదీ కీలక సమీక్ష

- 10 శాతం మేర ఉత్పత్తి పెంచాలని ఇంధన ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు
- భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయన్న కేంద్రం
- దేశానికి 70 శాతం ఉత్పత్తులు ఇతర మార్గాల్లో వస్తున్నాయన్న కేంద్రం



ఢిల్లీ : వంటగ్యాస్‌పై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వంటగ్యాస్‌ను బ్లాక్ మార్కెట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో 10 శాతం మేర ఉత్పత్తిని పెంచాలని ఇంధన ఉత్పత్తి కంపెనీలకు ఆదేశాలు జారీ చేసింది. మిగతా..2లో

## లక్షల గొంతుకల పోరాటం.. 15 ఏళ్ల కిందటి ఉద్యమ ఘట్టం: మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్న కేటీఆర్



- మిలియన్ మార్చ్‌కు 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేటీఆర్ స్పెషల్ పోస్టు
- తెలంగాణ ఉద్యమంలో అదొక కీలక ఘట్టమని వెల్లడి
- నిర్బంధాలు ఉద్యమకారుల స్ఫూర్తిని ఆపలేకపోయాయని వ్యాఖ్య
- ట్యాంక్‌బండ్‌పై లక్షల గొంతుకలు గర్జించాయని పోస్టులో పేర్కొన్న కేటీఆర్

# గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

- రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
- ఇవాళ వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు.



హైదరాబాద్, మార్చి 10: రాబోయే మూడేళ్లలో శాశ్వత భవనాలు లేని అన్ని గ్రామ పంచాయతీలకు కొత్త భవనాలు నిర్మిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఇవాళ(మంగళవారం) వివిధ శాఖల అధికారులు, మంత్రులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారులతో సమావేశమై, హాస్టళు ,, గురుకులాల అభివృద్ధికి మిగతా..2లో

### నీళ్లివ్వమని అడిగిన రైతులను
## జైల్లో పెట్టడం ఏమిటి?

- రంగనాయక్ సాగర్ పనులను వెంటనే పూర్తి చేయాలని బండి సంజయ్ డిమాండ్
- పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శ
- పనులు పూర్తయి ఉంటే 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని వ్యాఖ్య



హైదరాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లాలో సాగునీటి కాలువ పనుల కోసం ఆందోళన బాట పట్టిన రైతులను పోలీసులు అరెస్టు చేయడంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా మండిపడ్డారు. తమ పొలాలకు నీళ్లివ్వమని అడిగిన రైతులను జైల్లో పెట్టడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రంగనాయక్ సాగర్ నుంచి పెద్దలింగాపూర్, తంగళ్లపల్లి మండలాలకు సాగునీరు అందించే 11వ ప్యాకేజీ (ఎల్‌ఎం 4, ఎల్‌ఎం 6) కాలువ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కాలువ పనుల కోసం రూ. 3 కోట్ల నిధులు విడుదలయ్యాయని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించి ఏడాది దాటినా, ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంపై బండి సంజయ్ విస్మయం వ్యక్తం చేశారు.

## తిరుమలకు వెళుతున్న కారులో అలిపిరి వద్ద భారీగా నగదు స్వాధీనం



- అలిపిరి వద్ద సాధారణ తనిఖీల్లో రూ.60 లక్షల నగదును గుర్తించిన విజిలెన్స్ సిబ్బంది
- నాణేల మార్పిడి కోసం నగదును తీసుకెళుతున్నట్టు చెప్పిన వ్యక్తి
- సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్న పోలీసులు

తిరుపతి : తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లే భక్తుల రద్దీ కొనసాగుతున్న వేళ, అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భారీ మొత్తంలో నగదు పట్టుబడటం కలకలం రేపింది. టీటీడీ విజిలెన్స్ విభాగం నిర్వహించిన సాధారణ తనిఖీల్లో ఒక కారులో అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.60 లక్షల నగదును అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఉదయం ఒక వ్యక్తి తన కారులో మిగతా..2లో

## చర్లపల్లి-కామాఖ్య అమృత్ భారత్ రైలు... ఈ నెల 13న ప్రారంభం



- చర్లపల్లి - కామాఖ్య మధ్య కొత్త అమృత్ భారత్ రైలు
- మార్చి 13న కామాఖ్యలో ప్రారంభించనున్న రైల్వే శాఖ
- తెలుగు రాష్ట్రాల్లో పలు ముఖ్య స్టేషన్లలో ఆగుతుందని ప్రకటన
- తక్కువ ఖర్చుతో సురక్షితమైన ప్రయాణం కల్పించడమే లక్ష్యం
- ఇటీవలే నాగర్‌కోయిల్ - చార్లపల్లి మధ్య మరో రైలును ప్రకటించిన రైల్వే

హైదరాబాద్: హైదరాబాద్‌లోని చర్లపల్లి స్టేషన్ నుంచి అసోంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కామాఖ్య వరకు కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే మంగళవారం ప్రకటించింది. ఈ కొత్త రైలు సర్వీసును మార్చి 13న కామాఖ్యలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ రైలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను ఈశాన్య రాష్ట్రాలకు ముఖద్వారంగా ఉండే అసోంతో కలుపుతుంది. మిగతా..2లో

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ రాష్ట్రస్థాయి వేడుకల రద్దు.. పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సూచనలు



- ఈ నెల 14న పిఠాపురంలో జరగాల్సిన వేడుకల రద్దు
- ఎండల తీవ్రత, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో కీలక నిర్ణయం
- జిల్లా, నగర, మండల కేంద్రాల్లో స్థానికంగా ఘనంగా వేడుకలు నిర్వహించాలన్న పవన్

అమరావతి : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ప్రణాళికలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

### తెలుగు వైభవాన్ని ప్రపంచానికి
# చాటేలా అమరావతి అభివృద్ధి

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం
- రాజధానిలోని వివిధ సంస్థలకు జరపాల్సిన భూ కేటాయింపులు, మౌలిక వసతులపై ప్రధానంగా చర్చ, తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి రూ. 119 కోట్లు



అమరావతి : తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటుతూ భావితరాలకు అందించేలా అమరావతిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాజధానిలో సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టులను చేపట్టేలా అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. క్రీడలు, పర్యాటకానికి పెద్ద పీట వేసేలా ప్రణాళికలు ఉండాలని తేల్చి చెప్పారు. పెట్టుబడులు పెట్టడానికి వచ్చే సంస్థలతో అధికారులు నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని దిశానిర్దేశం చేశారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 59వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. రాజధానిలోని మిగతా..2లో

### భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా
## జగన్ పాలన సాగించాడు



- సిమెంట్ ధర పెంచి ప్రజలపై రూ.165 కోట్ల భారం మోపారని విమర్శ
- జగన్ చేసిన అప్పులకు ఏటా రూ.71,800 కోట్లు చెల్లించాల్సి వస్తోందని వెల్లడి
- వైసీపీ ఐదేళ్ల పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే నిదర్శనమని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ధ్వజం

అమరావతి : గత ఐదేళ్ల జగన్ పాలనంతా సొంత కంపెనీలకు లబ్ధి చేకూర్చడం కోసమే సాగిందని, ముఖ్యంగా భారతి సిమెంట్ వ్యాపారాన్ని

మొదటి పేజీ తరువాయి

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ రాష్ట్రస్థాయి వేడుకల రద్దు..
# పార్టీ శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక సూచనలు

ఈ నెల 14న పిఠాపురంలో భారీ ఎత్తున వేడుకలను నిర్వహించాలని జనసేన తొలుత నిర్ణయించింది. అయితే, ఆ వేడుకలను రద్దు చేస్తున్నట్లు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రకటించారు. ముఖ్యంగా రాష్ట్రంలో పెరుగుతున్న ఎండల తీవ్రత, వాతావరణ పరిస్థితులపై అందిన నివేదికలను దృష్టిలో ఉంచుకుని జనసైనికుల క్షేమం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తొలుత పిఠాపురం వేదికగా రాష్ట్ర స్థాయి వేడుకలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపాలని భావించినప్పటికీ, ప్రతికూల వాతావరణం దృష్ట్యా వ్యూహం మార్చారు. రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభకు బదులుగా, ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా, నగర, మండల కేంద్రాల్లో ఎక్కడికక్కడ స్థానికంగానే ఘనంగా నిర్వహించాలని పవన్ కల్యాణ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. మార్చి 14 అనేది జనసైనికులకు, వీర మహిళలకు ఒక పండగలాంటి రోజని, ఆ ఉత్సాహం తగ్గకుండా స్థానిక స్థాయిలోనే కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. పిఠాపురంలో భారీ సభ రద్దు కావడంతో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జనసేన కార్యాలయాలు పండుగ వాతావరణానికి సిద్ధమవుతున్నాయి. నియోజకవర్గాల వారీగా పార్టీ జెండా ఆవిష్కరణలు, సేవా కార్యక్రమాలతో ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.

# గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి

నిధుల మంజూరుపై సమీక్షించారు. 'తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు కలిపి నిర్మించే అవకాశాలు పరిశీలించాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అదే విధంగా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లలో ఉపాధి కల్పించే కోర్సులు ప్రవేశపెట్టాలి. గ్లోబల్ సమ్మిట్‌లో ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీలతో ఏటీసీ కోర్సులు ప్రారంభిస్తాము. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇసుక మైనింగ్ ట్రైబల్ ఏజెన్సీల ద్వారానే జరగాలి' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'ఐటీడీఏల సహకారంతో గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలి. తెలంగాణ పర్యాటక రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి. కవ్వాల్, శ్రీశైలం టైగర్ జోన్ల అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. ప్రభుత్వం ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం అభివృద్ధిపై చర్యలు తీసుకుంటుంది.డ్రగ్స్ మహమ్మారి నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. డ్రగ్స్ దుష్ప్రభావాలపై కళారూపాల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# నీళ్లివ్వమని అడిగిన రైతులను జైల్లో పెట్టడం ఏమిటి?

ఈ పనులు గనుక పూర్తయి ఉంటే దాదాపు 9,500 ఎకరాలకు సాగునీరు అందేదని ఆయన అన్నారు. గత పదేళ్లు అధికారంలో ఉండి కూడా సిరిసిల్ల జిల్లాకు నీరివ్వని కేటీఆర్ ఒక 'రైతు ద్రోహి' అని ఆయన ఘాటుగా విమర్శించారు. అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ వైఫల్యాల వల్లే రైతులు పంటలు నష్టపోతూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు మద్దతుగా నిలిచిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గోపి సహా ఇతర నాయకులను అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. రైతులపై అక్రమ కేసులు నమోదు చేస్తే ఊరుకునేది లేదని, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని హెచ్చరించారు. రైతుల డిమాండ్లు నెరవేరే వరకు బీజేపీ అండగా ఉంటుందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి కాలువ పనులు ప్రారంభించకపోతే పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని బండి సంజయ్ స్పష్టం చేశారు.

## లక్షల గొంతుకల పోరాటం.. 15 ఏళ్ల కిందటి ఉద్యమ ఘట్టం:
# మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్న కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక ఘట్టమైన 'మిలియన్ మార్చ్'కు నేటితో 15 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆనాటి ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన అద్భుత పోరాట రూపాల్లో ఇదొకటని ఆయన పేర్కొన్నారు. ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. 2011 మార్చి 10న జరిగిన మిలియన్ మార్చ్‌ను స్మరించుకున్నారు. "స్వరాష్ట్ర సాధన కోసం ట్యాంక్‌బండ్‌పై యావత్ తెలంగాణ ప్రజలు ఏకమై గర్జించి నేటికి 15 ఏళ్లు. నిర్బంధాలు, దిగ్బంధాలు, అడ్డంకులు, బ్యారికేడ్లు, ఇనుపకంచెలు ఏవీ తెలంగాణ ఉద్యమకారుల స్ఫూర్తిని దెబ్బతీయలేకపోయాయి" అని కేటీఆర్ తన పోస్టులో రాసుకొచ్చారు. స్వరాష్ట్రం కోసం లక్షల గొంతుకలు ట్యాంక్‌బండ్‌పై ఏకమై నినదించిన అద్భుత పోరాటానికి నేటితో 15 ఏళ్లు పూర్తయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ తన పోస్టుకు ఆనాటి మిలియన్ మార్చ్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను జతచేశారు. "తెలంగాణ అమరవీరులకు జోహార్లు, జై తెలంగాణ" అంటూ తన పోస్టులో రాసుకొచ్చారు.

# వంటగ్యాస్ ఆందోళన... ప్రధాని మోదీ కీలక సమీక్ష

ఇంధన ఉత్పత్తిపై ఆందోళనలు రేకెత్తుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలక భేటీ నిర్వహించారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరితో ఉన్నతస్థాయి చర్చలు జరిపారు. ఎల్పీజీ నిల్వలు, సరఫరాపై సమీక్ష జరిపారు. కాగా ఐవోసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో కేంద్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. కమర్షియల్ ఎల్పీజీ వాస్తవ అవసరాలను గ్యాస్ కంపెనీలు అందుకోవాల్సిందేనని ఇంధన కంపెనీలకు స్పష్టం చేసింది. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో కొంత సంక్షోభం వాస్తవమే కానీ పెట్రోలియం ఉత్పత్తుల ప్రస్తుతానికి ఇబ్బంది లేదని కేంద్రం తెలిపింది. పశ్చిమాసియాలో యుద్ధానికి ముందు తరహాలోనే భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. దేశానికి వచ్చే 70 శాతం ఉత్పత్తులు హోర్ముజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర మార్గాల్లో వస్తున్నట్లు కేంద్రం తెలిపింది.

## విజయ్, త్రిష వ్యవహారంపై
# స్పందించిన బీజేపీ నాయకురాలు ఖుష్బూ

ఈ వ్యవహారంతో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని అభిప్రాయపడ్డారు. అది వారి వ్యక్తిగత విషయమని వెల్లడించారు. దీనిని ఎందుకు పెద్ద విషయంగా చూస్తున్నారని వ్యాఖ్యానించారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమానికి ఖుష్బూ హాజరయ్యారు. ఈ క్రమంలో విజయ్, త్రిష అంశం తమిళనాడు ఎన్నికల్లో టీవీకే పార్టీపై ప్రభావం చూపుతుందా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. ఖుష్బూ స్పందిస్తూ, ఎవరికి, ఎందుకు ఓటు వేయాలో ప్రజలకు బాగా తెలుసని అన్నారు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదని అన్నారు.

## తిరుమలకు వెళుతున్న కారులో
# అలిపిరి వద్ద భారీగా నగదు స్వాధీనం

తిరుమల కొండపైకి వెళుతుండగా, అలిపిరి వద్ద విజిలెన్స్ సిబ్బంది వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఈ క్రమంలో కారులో దాచి ఉంచిన కరెన్సీ కట్టలు బయటపడ్డాయి. దీనిపై విజిలెన్స్ అధికారులు సదరు వ్యక్తిని నిలదీయగా, తిరుమలలో నాణేల మార్పిడి కోసం ఈ నగదును తీసుకెళుతున్నట్టు పొంతన లేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. అంత భారీ మొత్తానికి సంబంధించి ఎటువంటి ఆధారాలు లేదా బ్యాంకు పత్రాలు చూపకపోవడంతో, విజిలెన్స్ అధికారులు నగదుతో పాటు సదరు వ్యక్తిని అలిపిరి పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం పోలీసులు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ నగదు ఎక్కడి నుంచి వచ్చింది? దీని అసలు యజమాని ఎవరు? నిజంగానే నాణేల కోసమా లేక ఇతర రాజకీయ లేదా వ్యాపార లావాదేవీల కోసమా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే తిరుమలలో పలు ఘటనలు చర్చనీయాంశంగా మారిన తరుణంలో, ఈ భారీ నగదు పట్టుబడటం మరిన్ని ప్రశ్నలకు దారితీస్తోంది.

## చర్లపల్లి-కామాఖ్య అమృత్ భారత్ రైలు...
# ఈ నెల 13న ప్రారంభం



ఈ రైలులో స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి. తక్కువ ఖర్చుతో సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించే ఈ రైలు, ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలకు వెళ్లే సుదూర ప్రయాణికులకు ఎంతగానో ప్రయోజనకరంగా ఉంటుందని రైల్వే శాఖ తెలిపింది. ఈ రైలు శ్రీకాకుళం రోడ్, విజయనగరం, పెందుర్తి, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, తణుకు, భీమవరం టౌన్, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నల్గొండ స్టేషన్లలో ఆగుతుంది. రెండు రోజుల క్రితమే తమిళనాడులోని నాగర్‌కోయిల్ నుంచి చర్లపల్లి వరకు మరో అమృత్ భారత్ రైలును రైల్వే శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే. సామాన్య, మధ్యతరగతి ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని ఈ రైళ్లను ప్రవేశపెట్టారు. అధునాతన భద్రతా ఫీచర్లు, సెమీ ఆటోమేటిక్ కప్లర్లు, ఫైర్ డిటెక్షన్ సిస్టమ్స్ వంటి సౌకర్యాలతో వీటిని రూపొందించారు. నాన్-ఏసీ కోచ్‌లలో కూడా ప్రయాణికుల భద్రత కోసం ఆధునిక టెక్నాలజీని ఉపయోగించడం ఈ రైళ్ల ప్రత్యేకత.

# తెలుగు వైభవాన్ని ప్రపంచానికి చాటేలా అమరావతి అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి



వివిధ సంస్థలకు జరపాల్సిన భూ కేటాయింపులు, సెక్రటేరియేట్, హెచ్ఓడీ భవనాల్లో కల్పించాల్సిన మౌలిక వసతులపై చర్చించారు. సీఆర్డీఏ నుంచి వచ్చిన వివిధ ప్రతిపాదనలను సీఆర్డీఏ అథారిటీ సమావేశం ఆమోదించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కార్యాలయ నిర్మాణానికి 80 సెంట్ల భూమి కేటాయించారు. హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణానికి రూ.2,316 కోట్లు: తుళ్లూరు ఎడ్యుకేషనల్ సొసైటీకి 3 ఎకరాలు కేటాయింపునకు ఆమోదం లభించింది. పంచాయితీరాజ్ విభాగంలోని ఏపీఎస్ఐఆర్డీకి 5 ఎకరాల కేటాయించేందుకు అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏపీ సచివాలయం, హెచ్‌ఓడీ టవర్ల నిర్మాణంలో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2316 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. అందుకుగాను రూ. 119 కోట్ల వ్యయంతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు. అధికారులకు సీఎం దిశానిర్దేశం: నీరుకొండ వద్ద చేపట్టే టూరిజం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా చేపట్టాలన్న సీఎం, అందుకు మొత్తంగా 167 ఎకరాల విస్తీర్ణంలో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. ఈ ప్రాజెక్టులో వాటర్ ఫ్రంట్, కల్చరల్ సెంటర్ తదితర విభాగాలు వస్తాయని, పర్యాటకంతో పాటు నిత్యం రకరకాల కార్యక్రమాలు నిర్వహించుకునే వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. హోటళ్లు, అమ్యూజ్ మెంట్ పార్కులను అభివృద్ధి చేయాలని తెలిపారు. భవిష్యత్తులో క్రీడా రంగం అతి పెద్ద ఆదాయ వనరు కాబోతోందన్న సీఎం, దీనికి బీసీసీఐ, ఐసీసీ సంస్థలే అతి పెద్ద ఉదాహరణ అని వివరించారు. ఒకప్పుడు నిధుల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఇప్పుడు అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా క్రికెట్ బోర్డులు ఎదిగాయన్నారు. ఇదే విధంగా మరికొన్ని క్రీడలు సైతం కమర్షియలుగా టర్న్ అవుతాయన్న చంద్రబాబు ఇలాంటి వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. అమరావతిలోని స్పోర్ట్స్ సిటీకి సంబంధించిన మాస్టర్ ప్లాన్ ఇదే విధంగా రూపొందించామని తెలిపారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని వదులుకోకూడదని పెద్ద సంస్థలు భావిస్తుండడం కూటమి ప్రభుత్వానికి ఉన్న క్రెడిబులిటీ అని చెప్పారు.

అమరావతిలో తెలుగు కల్చరల్ సెంటర్:

ఓవైపు రాజధానిలో పనులను త్వరితగతిన చేపట్టేలా పర్యవేక్షణ చేస్తూనే పెట్టుబడులు పెట్టే సంస్థలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూనే ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్మించబోతున్న తెలుగు కల్చరల్ సెంటర్ కు మంచి పేరును పరిశీలించాలని సూచించారు. రాజధానిలో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఓ పెద్ద కన్వెన్షన్ సెంటర్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్, సీఎస్ సాయి ప్రసాద్, పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, ఏడీసీ అధికారులు పాల్గొన్నారు.

# భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా జగన్ పాలన సాగించాడు

మొదటి పేజీ తరువాయి

విస్తరించడమే లక్ష్యంగా పనిచేశారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్రస్థాయిలో విమర్శించారు. సిమెంట్ ధరను కృత్రిమంగా పెంచి ప్రజాధనాన్ని తన కంపెనీకి మళ్లించారని, అదే సమయంలో తన మీడియా సంస్థ అయిన సాక్షికి వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చుకున్నారని ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

భారతి సిమెంట్‌కు రూ.165 కోట్ల లబ్ధి

జగన్ తన అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేశారని పార్థసారథి ధ్వజమెత్తారు. "రాష్ట్రానికి ఆదాయం తెచ్చే మార్గాలను గాలికొదిలేసిన జగన్, తన కంపెనీల ఆదాయానికి మాత్రం ఎలాంటి లోటు రాకుండా చూసుకున్నారు. భారతి సిమెంట్‌కు లబ్ధి చేకూర్చేందుకు సిమెంట్ బస్తాపై రూ.3 పెంచి, ప్రజలపై ఏకంగా రూ.165 కోట్ల భారం మోపారు. ఈ నిర్ణయంతో భారతి సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం మూడు రెట్లు పెరిగింది. మరోవైపు, సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో రూ.400 కోట్లకు పైగా కట్టబెట్టారు. ప్రత్యేక జీవోలు జారీ చేసి వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో బలవంతంగా సాక్షి పత్రికను కొనిపించారు. దీన్నిబట్టి ఆయన పాలన ఎవరి కోసం సాగిందో స్పష్టమవుతోంది" అని పార్థసారథి విమర్శించారు.

ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యం

జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆయన సృష్టించిన ఆర్థిక విధ్వంసానికి కాగ్ నివేదికే సాక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం మొత్తం రూ.9.70 లక్షల కోట్ల అప్పు చేసిందని, ఈ అప్పులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏటా రూ.71,800 కోట్లు అసలు, వడ్డీల రూపంలో చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పుడు అసెంబ్లీకి రాకుండా ఇంట్లో కూర్చుని, కూటమి ప్రభుత్వంపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ.87 వేల కోట్లు అప్పు చేసిందని దుష్ప్రచారం చేస్తున్నారు. కానీ కాగ్ నివేదిక ప్రకారం ఆ ఏడాదిలో మొత్తం అప్పు రూ.81 వేల కోట్లు. అందులో తొలి మూడు నెలలు అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వమే రూ.27,025 కోట్లు అప్పు చేసింది. ఆ తర్వాత తొమ్మిది నెలల్లో కూటమి ప్రభుత్వం రూ.53 వేల కోట్లు మాత్రమే అప్పు చేసింది. జగన్ చేసిన అప్పులతో ఆస్తులు సృష్టించలేదు, కానీ మేం మూలధన వ్యయం కింద రూ.16 వేల కోట్లు ఖర్చుచేసి భవిష్యత్ తరాలకు ఆస్తులను అందిస్తున్నాం" అని పార్థసారథి వివరించారు.

సంక్షేమం, అభివృద్ధిలో ముందున్నాం

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాల అమలులో రాజీ పడటం లేదని మంత్రి తెలిపారు. "జగన్ హయాంలో ఐదేళ్లలో అమ్మ ఒడికి రూ.26 వేల కోట్లు ఖర్చు చేస్తే, మా ప్రభుత్వం ఐదేళ్లలో రూ.35 వేల కోట్లు ఖర్చు చేయనుంది. సామాజిక పింఛన్లకు జగన్ రూ.58,500 కోట్లు ఖర్చు చేస్తే, మేం కేవలం 20 నెలల్లోనే రూ.58,654 కోట్లు చెల్లించాం. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో రాష్ట్రంలో మళ్లీ విశ్వసనీయత పెరిగింది. జగన్ పాలనలో



వెళ్లిపోయిన కంపెనీలు తిరిగి పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నాయి. ఇప్పటికే 20 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చి, 20 నెలల్లో రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. తద్వారా 6.50 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాం. ఇచ్చిన హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. అన్నం పెట్టే రైతులను సైతం జగన్ మోసం చేశారని, ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1600 కోట్లు చెల్లించకుండా వెళ్ళిపోయారని పార్థసారథి మండిపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తోందని తెలిపారు. పోలవరం, అమరావతి వంటి కీలక ప్రాజెక్టులను నాశనం చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను పక్కదారి పట్టించి రాష్ట్రాన్ని ఐదేళ్లు వెనక్కి నెట్టిన జగన్, ఇప్పుడు ప్రజలను మభ్యపెట్టాలని చూడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

# ప్రాణాంతక వ్యసనానికి విరుగుడు మందేది?

గుడి, బడి అన్న తేడా లేకుండా అన్నింటి దగ్గరా మద్యం దుకాణాలు కనిపిస్తున్నాయి. మందుబాబులు పూటుగా తాగి రోడ్డుమీదే వీరంగం సృష్టిస్తున్నారు. నేడు చాలామంది మద్యంతో పాటు డ్రగ్స్‌కూ బానిసలుగా మారుతున్నారు. ఇలాంటి వారికి చికిత్స అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి జిల్లాలో, వైద్య కళాశాలల్లోనూ డీఅడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయించడం శుభపరిణామం. మిగతా రాష్ట్రాలకూ ఇది అనుసరణీయం. అయితే, డీఅడిక్షన్‌తో పాటు నోఅడిక్షన్‌పైనా దృష్టి సారించడం అత్యావశ్యకం. దేశంలో మద్యం వినియోగం అంతకంతకు పెరిగిపోతోంది. అత్యధిక మద్యం వినియోగమవుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ, ఏపీ ఉన్నాయి. చాలాచోట్ల ఎగువ, దిగువ తరగతి వర్గాల్లో మందు తీసుకోవడాన్ని అత్యంత సాధారణ, అంగీకారయోగ్యమైన విషయంగా చూస్తున్నారు. చాలాకాలం ఆల్కహాల్‌కు దూరంగా ఉంటూ వచ్చిన మధ్యతరగతి కూడా ఇప్పుడు మద్యపానం మత్తులో పడుతోంది. నగరాలు, గ్రామాలనే తేడా లేకుండా యువకులు, ముఖ్యంగా కాలేజీ, హైస్కూల్ విద్యార్థులు మద్యానికీ, డ్రగ్స్‌కు బానిసలుగా మారుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్‌లోని మానసిక చికిత్సాలయానికి(ఐఎంహెచ్) మొన్న ఒక్క జనవరిలోనే ఇలాంటివి 700కేసులు వచ్చాయంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. తెలంగాణలో సుమారు 25లక్షల మంది మద్యం లేకుండా రోజు గడవని దుస్థితిలోకి వెళ్లిపోయారని అంచనా! ఇలాంటి వారి కోసం ప్రభుత్వ వైద్య కళాశాలల అనుబంధ ఆస్పత్రుల్లో పదేసి పడకలతో డీఅడిక్షన్ సెంటర్లను నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. కానీ, అక్కడ అందించే చికిత్సలు వ్యసనం నుంచి మందుబాబులను పూర్తిగా బయటపడేస్తాయా?

చుట్టుముడుతున్న వ్యాధులు...

డీఅడిక్షన్ కేంద్రాల్లో చికిత్సతో పాటు కౌన్సెలింగ్ కూడా ఇస్తారు కాబట్టి, బాధితులపై ఆ ప్రభావం కొన్నాళ్లవరకు ఉంటుంది. కానీ, చికిత్స తరవాత వారు మళ్లీ మద్యం సేవించడానికి 60శాతం మేర అవకాశాలున్నాయి. మానసిక ఒత్తిళ్లు, ఆందోళన, కుంగుబాటు, నిరుద్యోగం, ఆర్థిక సమస్యలు, కుటుంబ పరిస్థితులు సరిగ్గా లేకపోవడం వంటివి మళ్లీ మద్యాన్ని ఆశ్రయించేలా వారిని పురిగొల్పుతున్నాయి. అయితే, 'మల్టీ మోడల్, మల్టీ స్పెషాలిటీ' సేవల ద్వారా ఈ సమస్యను అధిగమించే అవకాశముంది. బాధితులు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలకు సలహాలివ్వడంతో పాటు కుటుంబంలో, పనిచేసే చోట వారి ప్రవర్తనను గమనిస్తూ ఉండాల్సి ఉంటుంది. అయితే, దీనికి నిపుణుల తోడ్పాటు అవసరం. దేశంలో సుమారు 17కోట్ల మంది ఆల్కహాల్ తీసుకునేవారిలో వ్యసనపరులు ఆరు కోట్ల మంది ఉంటారని అంచనా. వీరిలో మూడోవంతు మందిలో జీర్ణవ్యవస్థ పోషకాలను శోషించుకునే సామర్థ్యాన్ని కోల్పోతోంది. 15శాతం మందిలో మద్యపానం అధిక రక్తపోటుకు కారణమవుతోంది. మెదడులో రక్తస్రావం జరిగే ప్రమాదాన్నీ పెంచుతోంది. లివర్ సమస్యలకూ; జీర్ణకోశ, పేగు క్యాన్సర్లకూ ఆల్కహాల్ ప్రధాన కారణమవుతోంది. ఇలా దేశంలో ఏటా దాదాపు మూడు లక్షల మరణాలకు మద్యపానమే ప్రధాన కారణమవుతోంది. అందుకనే, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆల్కహాల్‌ను గ్రూప్-1 క్యాన్సర్ కారకాల జాబితాలో చేర్చింది. అనారోగ్యానికే కాదు, మద్యపానం వల్ల భారీ సంఖ్యలో రోడ్డు ప్రమాదాలూ జరుగుతున్నాయి. నిజానికి మద్యం, మత్తుపదార్థాలకు బానిసలుగా మారిన వారిలో 5-12శాతం మంది ప్రమాదకర స్థితిలోకి వెళ్లిపోతుంటారు. తీవ్రస్థాయి మానసిక వ్యాధులు, నరాల బలహీనతకు గురవుతారు. ఆల్కహాల్ విచక్షణ కోల్పోయేలా చేసి, హింసాత్మక ఆలోచనలను ప్రేరేపిస్తుంది. సాధారణ కుటుంబాలతో పోలిస్తే, భర్త తాగొచ్చే ఇళ్లలో హింస మూడురెట్లు అధికంగా ఉంటుందని అంచనా. మద్యం మత్తులో గొడవలు, హత్యలు, ఆత్మహత్యలు జరుగుతుంటాయి. ఇంట్లో ఒక్క వ్యసనపరుడు ఉన్నా కుటుంబం మొత్తం కష్టాలపాలవుతుంది. దానివల్ల పిల్లలు అన్యాయమైపోతారు. భవిష్యత్తులో వారు కూడా మద్యంప్రియులు

# హర్ముజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే పరిస్థితేంటి

మొదటి పేజీ తరువాయి

మరోవైపు ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు రేట్లు భారీగా పెరిగాయి. త్వరలోనే పెట్రోలు, డీజిల్ ధరలనూ పెంచుతారని అంటున్నారు. మన దేశం వినియోగించే ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీలలో దాదాపు 85 నుంచి 89 శాతం విదేశాల నుంచే వస్తోంది. భారత్ ఎక్కువగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచే వీటిని కొనుగోలు చేస్తుంటుంది. ఆ దేశాల నుంచి హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌లోని ఓడరేవులకు ఇంధన వనరులు చేరుతాయి. మరి ఇప్పుడు ఏర్పడిన హోర్ముజ్ సంక్షోభం నుంచి భారత్ గట్టెక్కగలదా? ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ వార్ నెలల తరబడి కొనసాగితే భారత్ పరిస్థితేంటి? ఎన్ని నెలలకు సరిపడా ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ నిల్వలు భారత్ దగ్గరున్నాయి? పశ్చిమాసియా ఉద్రిక్తతల ఎఫెక్ట్ ఇంధన ధరలపై పడుతుందా? అనే అంశాలపై ఇంధన రంగ నిపుణుల విశ్లేషణను ఈ కథనంలో తెలుసుకుందాం.

హర్ముజ్ ఎఫెక్ట్ - ఇరాన్ ప్లాన్

హర్ముజ్ జలసంధి ఇరాన్ పరిధిలో ఉంది. ఇది పర్షియన్ గల్ఫ్ ప్రాంతాన్ని అరేబియా సముద్రంతో కనెక్ట్ చేస్తుంది. అందుకే ఇది అత్యంత వ్యూహాత్మక సముద్ర మార్గం. సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ), కువైట్ వంటి దేశాలకు చెందిన ముడి చమురు, సహజ వాయువు హర్ముజ్ జలసంధి మీదుగానే ప్రపంచ దేశాలకు సప్లై అవుతుంది. ఇప్పుడు ఈ మార్గం మీదుగా ఆయిల్ ట్యాంకర్లు, నౌకలను ఇరాన్ ఆర్మీ వెళ్లనివ్వడం లేదు. తద్వారా అరబ్ దేశాలకు ఆరో ప్రాణమైన చమురు వ్యాపారాన్ని దెబ్బతీసి, తనపై దాడులు చేస్తున్న అమెరికాపై ఒత్తిడిని పెంచాలని ఇరాన్ భావిస్తోంది. కానీ ఈ పరిణామం ప్రభావం ఇంధన వనరుల కోసం అరబ్ దేశాలపైనే ఆధారపడిన భారత్ లాంటి దేశాలపైనా పడుతోంది.

ఈ యుద్ధం ఎక్కువ కాలం కొనసాగదు: ఎంకే సురానా

"ప్రస్తుతానికి మిడిల్ ఈస్ట్‌లో పరిస్థితి అస్థిరంగానే ఉంది. కానీ ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ సైనిక ఉద్రిక్తతలు ఎక్కువ కాలం పాటు కొనసాగే అవకాశాలు లేవు. ఎందుకంటే ప్రపంచం అంతపెద్ద అంతరాయాన్ని ఎక్కువ కాలం పాటు భరించలేదు. చమురు వాణిజ్యం కుదేలు అవుతున్నందున అరబ్ దేశాలు దౌత్యపరమైన మార్గాల్లో ఈ యుద్ధాన్ని ఆపే దిశగా అడుగులు వేయొచ్చు. అయితే ఈ యుద్ధం ఆగే వరకు చమురు సంక్షోభాన్ని ప్రపంచ దేశాలు ఎంత సమర్థంగా ఎదుర్కొంటాయి అనేది కీలకమైన అంశం. పశ్చిమాసియా నుంచి ముడి చమురు సప్లైలో ఏర్పడిన అంతరాయాలు ఇప్పటికే మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. దీని ఫలితంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. హర్ముజ్ జలసంధి మీదుగా ప్రతిరోజు 20 మిలియన్ టన్నుల చమురు సప్లై జరిగేది. ఇప్పుడది ఆగిపోయింది" అని హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) మాజీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంకే సురానా విశ్లేషించారు.

ఇలాంటి సంక్షోభాల్లో రెండు అతిపెద్ద నష్టాలు

"ఇలాంటి సంక్షోభాల సమయంలో రెండు అతిపెద్ద నష్టాలు ఉంటాయి. మొదటిది ఏమిటంటే, సరఫరా లభ్యత అంతగా ఉండదు. రెండోది ఏమిటంటే, మార్కెట్‌లో ధరలు పెరుగుతాయి. ఎందుకంటే ప్రపంచ దేశాల దగ్గర అంతపెద్దగా ఇంధన నిల్వలు ఉండవు. సప్లైలో ఏమాత్రం అనిశ్చితి ఏర్పడినా ముడి చమురు ధరలు పెరిగిపోతాయి. దీంతో రవాణా ఛార్జీలు పెరుగుతాయి. ఫలితంగా నిత్యావసరాల రేట్లు పెరుగుతాయి. ఈ అంశం జన జీవితాలపై భారాన్ని పెంచుతుంది" అని ఎంకే సురానా తెలిపారు.

భారత్ చమురు నిల్వలు రెండు కేటగిరీలు

"భారతదేశ చమురు నిల్వలను రెండు కేటగిరీలుగా డివైడ్ చేయొచ్చు. మొదటి కేటగిరీ వ్యూహాత్మక (స్ట్రాటజిక్) నిల్వలు. రెండో కేటగిరీ కార్యాచరణ (ఆపరేషనల్) నిల్వలు. భారతదేశ వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు కేవలం ఆరు రోజులకే సరిపోతాయి. కానీ కార్యాచరణ నిల్వలను దాదాపు 74 రోజుల వరకు వినియోగించుకోవచ్చు. ఈ రెండు కేటగిరీల చమురు కూడా ఆయిల్ రిఫైనరీల ట్యాంకులు, ఓడరేవుల వద్ద ఉంటుంది. ఈ నిల్వల వల్లే అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు రేట్లు పెరిగినా, వెంటనే పెట్రోలు, డీజిల్ ధరలను భారత ప్రభుత్వం పెంచదు. అంటే ఇంధన ధరల పెరుగుదలను అడ్డుకునే అస్త్రంగా ఈ నిల్వలు పనికొస్తున్నాయి. ముడి చమురు కొరత కారణంగా వీటినీ వాడుకునే పరిస్థితి వస్తే, పెట్రోలు, డీజిల్ రేట్లు పెరుగుతాయి. వంట గ్యాస్ (ఎల్పీజీ)ను భారత చమురు కంపెనీలు ఇప్పటికే నష్టానికి అమ్ముతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో వాటిపై నష్టాల భారం మరింత పెరిగే ముప్పు ఉంది" అని ఐసీఆర్ఏ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, కో గ్రూప్ హెడ్ ప్రశాంత్ వశిష్ట్ హెచ్చరించారు.

ముడి చమురు సేకరణ నుంచి పంపింగ్ దాకా

"ముడి చమురు, సహజ వాయువు పశ్చిమాసియా దేశాలు, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, రష్యాల నుంచి భారతదేశంలోని ఓడరేవులకు చేరుకుంటాయి. అక్కడి నుంచి పైప్‌లైన్ ద్వారా ఆయిల్ రిఫైనరీలకు వాటి సప్లై జరుగుతుంది. అనంతరం వాటిని ఆయిల్ రిఫైనరీలలో ప్రాసెస్ చేసి పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, విమాన ఇంధనంలుగా మారుస్తారు. తదుపరిగా దేశవ్యాప్తంగా ఉన్న డిపోలు, పెట్రోల్ పంపులకు పంపిణీ చేస్తారు. ఈవిధంగా సేకరణ నుంచి పంపింగ్ వరకు దాదాపు 45 నుంచి 60 రోజుల టైం పడుతుంది" అని ప్రశాంత్ వశిష్ట్ చెప్పారు.

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలో భూగర్భంలో వ్యూహాత్మక నిల్వలు

"భారతదేశం వద్దనున్న వ్యూహాత్మక చమురు నిల్వల విషయానికొస్తే, ఇవి పెట్రోలియం మంత్రిత్వ శాఖలోని చమురు కంపెనీల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల పర్యవేక్షణలో ఉంటాయి. ఇందుకోసం సాధారణంగా 6 నుంచి 8 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడి చమురును సిద్ధంగా ఉంచుతారు. వీటిని అత్యవసరాల్లో వినియోగిస్తారు. భద్రతా కారణాల దృష్ట్యా వ్యూహాత్మక చమురు నిల్వలను కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాలలో భూగర్భంలో దాచి ఉంచారు. ఇక కార్యాచరణ నిల్వలను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి చమురు కంపెనీలు నిర్వహిస్తాయి. ఇవి 50 నుంచి 60 రోజుల అవసరాలను తీర్చగలవు. సంక్షోభ సమయంలో జాతీయ చమురు సరఫరాకు మద్దతు ఇవ్వాలని ప్రైవేట్ శుద్ధి కర్మాగారాలను ప్రభుత్వం ఆదేశించొచ్చు" అని సీనియర్ ఇంధన రంగ నిపుణుడు సుధీర్ బిష్త్ తెలిపారు.

దిద్దుబాటు చర్యలతోనే సంక్షోభాలను ఎదుర్కోవచ్చు

"భారత ప్రభుత్వరంగ ఆయిల్ కంపెనీలు ఎక్కువగా మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి చమురును కొంటున్నాయి. కానీ రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ లాంటి ప్రైవేట్ రిఫైనరీలు ఎక్కువగా రష్యా నుంచి చమురును కొంటున్నాయి. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనాల కొరతను భారత్ ఎదుర్కొంటుందని నేను భావించడం లేదు. అయితే ఎల్ఎన్‌జీ విభాగంలో భారత్ బలహీనంగా ఉంది. దాదాపు 60 శాతం ఎల్ఎన్‌జీని మనం ఒక్క ఖతర్ నుంచే సప్లై చేసుకుంటున్నాం. ఈవిషయంలోనూ వైవిధ్యాన్ని పాటిస్తే బాగుండేది. పశ్చిమాసియా సైనిక ఘర్షణ ముగిసే వరకు పైప్ లైన్ల ద్వారా ఎల్ఎన్‌జీ సప్లైకు అంతరాయం ఏర్పడొచ్చు. ఈ పరిస్థితి రాకూడదు అంటే, చమురు దిగుమతుల కోసం దీర్ఘకాలిక ఒప్పందాలు కుదుర్చుకోవాలి. షిప్పింగ్ లభ్యతను, ఆయిల్ రిఫైనరీల సామర్థ్యాన్ని పెంచాలి. అత్యవసర పరిస్థితుల్లో వైటల్ లేదా ట్రాఫిగురా వంటి స్పాట్ మార్కెట్ల నుంచి ముడి చమురును కొనొచ్చు. అయితే అక్కడ రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఒకవేళ ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధం మూడు నెలల కంటే ఎక్కువ కొనసాగితే అది పెద్ద సమస్యలు ఎదురుకావచ్చు" అని ఇంధన రంగ నిపుణుడు సుధీర్ బిష్త్ చెప్పారు.

చమురు రేట్ల పెరుగుదల కొనసాగితే అంతే సంగతి

"విదేశాల నుంచి దిగుమతి చేసుకునే చమురుపైనే భారతదేశం ఆధారపడటం వల్ల, సప్లైకు అవాంతరం కలిగినప్పుడల్లా ఇక్కడ ఇంధన ధరలు పెరుగుతాయి. ప్రస్తుతం ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లు దాటాయి. ఈ ధరలే ఎక్కువ కాలం పాటు కొనసాగితే, చమురు మార్కెటింగ్ కంపెనీలు ఆ భారాన్ని వినియోగదారులపైకి బదిలీ చేస్తాయి. అంటే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను పెంచుతాయి. దీనివల్ల దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది. రవాణా ఖర్చులు పెరిగితే, నిత్యావసరాల రేట్లు కూడా పెరుగుతాయి" అని ఆర్థికవేత్త శరద్ కోహ్లీ విశ్లేషించారు.

చమురు, సహజ వాయువు రంగానికి భారత్ ప్రాధాన్యత పెంచాలి

"ఇకనైనా చమురు, సహజ వాయువు రంగానికి జాతీయ స్థాయి ప్రాధాన్యతను భారత ప్రభుత్వం ఇవ్వాలి. చమురు, గ్యాస్ అన్వేషణ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలి.

# జర్నలిస్టుపై దాడి చేసినవారిపై
# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

జర్నలిస్టుపై దాడి చేసిన ముగ్గురు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు




**విజేత చేవెళ్ల :** మైనింగ్ అక్రమాలను ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి చేసిన ముగ్గురు నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్యింది. గత నెల 25న చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని మిద్దంగూడెం రెవెన్యూ పరిధిలోని 1589 ప్రభుత్వ భూమిలో మిద్దెంగూడెం గ్రామమాజీ సర్పంచ్ భర్త సుదర్శన్ అక్రమ మైనింగ్ పాల్పడుతున్నాడు. నేటిధాత్రి రిపోర్టర్ మరో రిపోర్టర్తో కలిసి అక్రమాలను చిత్రీకరించి తిరిగి వస్తుండగా సుదర్శన్ ఆయన అనుచరులు షాబాద్ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ పొని మోనీ రమేష్, మోంటెస్సారీ స్కూల్ ఇంచార్జ్ కావలి మహేష్ కుమారులు ఆస్పల్లిగూడా గేటు వద్ద ఆపి దళిత జర్నలిస్టు శేఖర్ పై తీవ్ర పదజాలంతో దూషించి దాడిచేశారు. మాదిగ సామాజికవర్గానికి చెందిన శేఖర్ పై దాడిచేసిన ముగ్గురు వ్యక్తులపై షాబాద్ సీఐ కాంత రెడ్డి, చేవెళ్ల ఏసీపీ కిషన్ గౌడ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి నిందితులను రిమాండ్ కు పంపిస్తామని ఏసీపీ కిషన్ గౌడ్ తెలిపారు.

# నాగూర్ల వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు..






**విజేత/ పరకాల :** పరకాల మండల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఫర్టిలైజర్ ఫస్టిసైడ్స్ సీడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు జన్మదినం పురస్కరించుకొని పరకాల పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రం కుంకుమేశ్వర స్వామి దేవస్థానము నందు ప్రత్యేక పూజ మరియు అర్చన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పరకాల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ రావు నవత బ్రదర్స్ షాప్ ఆవరణలో నాగూర్ల యువసేన మరియు ఆరే సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం పరకాల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకి బ్రెడ్డు, పండ్లు, జ్యూస్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు మాజీ కుంకుమేశ్వర దేవస్థానం చైర్మన్ మాట్లాడుతూ. మా పరకాల ముద్దుబిడ్డ ప్రజా నాయకుడు రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ అన్నా అంటే ఆపదలో ఉన్నవారికి అండగా ఉండే నాయకుడు మన నాగుర్ల అని అలాంటి మంచి మనసున్న మహారాజు ఆయురారోగ్యాలతో ఆ దేవుని ఆశీస్సులతో మరెన్నో ఉన్నత స్థాయి పదవులను అధిరోహించాలని మనస్పూర్తిగా కోరుకున్నట్లు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఫర్టిలైజర్ యజమానులు వ్యాపారులు నాగూర్ల అభిమానులు పలువురు పాల్గొన్నారు.

# పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత




**విజేత చేవెళ్ల :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతవెంకట్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన-ప్రగతి కార్యాచరణ ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ కురువ మంగమ్మ మల్లేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశం, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, కౌన్సిలర్లు బండారి శైలజాఆగిరెడ్డి, నాయకులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వీధులల్లో ఎక్కడబడితే అక్కడ చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. 99 ప్రజాపాలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

# పశువులకు గాలికుంటు వ్యాధి
# నివారణ టీకాలు వేయించాలి:పశువైద్యాధికారి





**విజేత,రాయికోడ్ :** సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ తో పాటు వివిధ గ్రామాల్లో మంగళవారం నుండి వచ్చేనెల (ఏప్రిల్) 9వ తేదీ వరకు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు పశువైద్యాధికారి పాండ్యన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులందరు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు, అలాగే మంగళవారం రాయికోడ్, కోడూర్ గ్రామాలలోని 96 ఆవులు,బర్రెలకు టీకాలు వేసినట్లు తెలిపారు.

# గ్రామీణ ప్రాంత శ్రామిక మహిళల ఉపాధిని దెబ్బతీసే బీ జే పీ మోడీ ప్రభుత్వం కుట్రలను తిప్పికొట్టాలి

గ్రామీణ పేదలను ఉపాధికి దూరంచేసే బి జే పీ మోడీ ప్రభుత్వం ముందుకు తెచ్చిన వీ బి జీ రామ్ జీ పథకాన్ని,మోడీ ప్రభుత్వ కుట్రలను త్రిప్పి కొట్టాలి

ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి వై. గీత గ్రామీణ శ్రామిక మహిళలకు పిలుపు నిచ్చారు.



**విజేత, చేవెళ్ల :** వికారాబాద్ జిల్లా కేంద్రం పాత ఐసిడిఎస్ ఆవరణలో లో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినంను ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే వి బి జీ రామ్ జీ పథకానికి వ్యతిరేకిస్తూ జిల్లా స్థాయి సదస్సు జరిగింది. సదస్సుకు పీ ఓ డబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు ఏ ప్రభావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వై గీత మాట్లాడుతూ, కేంద్రంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని ఆర్ఎస్ఎస్- బిజెపి నాయకత్వాన ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై తన పాసిస్టు దాడిని తీవ్రతరం చేయడమే కాకుండా కనీసం శ్రమ మీద ఆధారపడి జీవించలేని పరిస్థితికి ప్రజలను నెట్టివేస్తుందని,అందులో భాగమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు పూనుకున్నదని ఆ నేపథ్యంలోనే ముందుకు వచ్చిన విబి జీరాంజీ పథకమని, ఈ పథకం అమలు మూలంగా దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో లక్షలాదిమంది గ్రామీణ పేదలు,శ్రామిక మహిళలు ఉపాధిని కోల్పోతారని ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, మహిళలు ముందుకు రావాలని కోరారు. నేడు మహిళల రక్షణ కోసమని చెప్పబడుతున్న నిర్భయ,అభయ,దిశ తదితర ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలపై,పసిపిల్లలపై, వృద్దులపై,ఉద్యోగులపై, చివరికి ప్రాణాపాయం నుంచి కాపాడే మహిళా డాక్టర్ల పై గ్యాంగ్ రేఫ్ లు,మర్డర్ లు జరుగుతుంటే పాలకులకు ఎంత మాత్రం సిగ్గనిపించడంలేదని విమర్శించారు. కులం పేరుతో దళితులను హత్యలు చేస్తున్నారని,బడిలో, గుడిలో దళితులకు స్థానం లేదని పసిపిల్లలను నెలకేసి కొట్టి చంపడం అనాగరిక కాలంలో కూడా జరిగి ఉండదని,అగ్రవర్ణాలు పరువు హత్యలకు పాల్పడుతుంటే నివారణ చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. మత మూఢత్వం మనిషిలో ప్రవేశిస్తే మానవత్వమనేదే ఉండదని,మనిషి అన్నీ మరిచిపోయి అనాగరికుడుగా మారుతాడని,మానవత్వమే లేకుంటే మనిషి మనుగడ కష్టమని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా మహిళలు పోరాటాలోకి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ)జిల్లా నాయకురాలు పద్మమ్మ, సరిత, లక్ష్మి, సునీత, ముని, ఎం ఆర్ పి ఎస్ నాయకురాలు పుష్పలత మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు పాల్గొన్నారు.

# పర్యావరణానికి హాని లేకుండా పంటల ఉత్పత్తి



**విజేత చేవెళ్ల :** సోమవారం రోజున చేవెళ్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి, మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ పెంట గౌడ్ పాల్గొన్నారు, కృషి విజ్ఞాన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీ కృష్ణ ఉద్యానవన శాస్త్రవేత్త, పండ్లు ,పూల, కూరగాయ పంటల సాగులపై సంబంధించిన యాజమాన్య పద్ధతులుగురించి వివరించడం జరిగింది,రైతులకు తగిన సలహాలు సూచన కూడా ఇవ్వడం జరిగింది. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం నుంచి డాక్టర్ దిలీప్ వ్యవసాయ శాస్త్రవేత్త నానో ఎరువుల వినియోగం గురించి వివరించుతూ, నానో యూరియా, నానో డి.ఏ.పీ. వంటి ఎరువులను సరైన మోతాదులో పిచికారీ చేయడం ద్వారా పంటల ఎదుగుదల మెరుగుపడడంతో పాటు ఎరువుల ఖర్చులు తగ్గుతాయని తెలిపారు. పర్యావరణానికి హాని లేకుండా పంటల ఉత్పత్తి పెరుగుతుందని వివరించారు చేవెళ్ల ఏ డి ఏ మాట్లాడుతూ చిరుధాన్యాల గురించి ససరక్షణ చర్యలు వివరించడం జరిగింది,. కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) లో భాగంగా రైతులకు మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ అధికారి శంకర్ లాల్ ,(హెర్బిసైడ్ టోలరెంట్ పత్తి) పత్తి సాగు వల్ల కలిగే ప్రతికూలతలు, పత్తి పంటలో సమగ్ర ఎరువుల యాజమాన్యం, ఎచ్ ఏ పత్తి విత్తనాలను రైతులు వాడడం వలన గ్లైఫోసేట్ (గలైఫోసట్) అనే కలుపు మందు వాడకం పెరిగి వాతావరణం కలుషితం కావడం మాత్రమే కాకుండా జీవ వైవిధ్యం దెబ్బతింటుందని తెలిపారు. అలాగే ఇతర పత్తి హైబ్రిడ్లు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందని చెప్పారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ చేవెళ్ల దేవర వెంకట రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాము గౌడ్, ఏ ఈ ఓ లు బాల కోటేశ్వరరావు, రమ్య, ప్రతిభ, మౌనిక , వరుణ్ కుమార్. వివిధ గ్రామాల రైతులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టులపై దాడి అమానుషం

టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కమిటీ సంఘీభావం

టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల అధ్యక్షుడు రాజు ఆగ్రహం



**విజేత చేవెళ్ల :** షాబాద్ మండలంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు శివగళ్ల శేఖర్, నాగర్గూడ నరేందర్లపై జరిగిన దాడిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు చేగూరి రాజు తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జర్నలిస్టులపై భౌతిక దాడికి పాల్పడిన నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, వారిని రిమాండ్కు తరలించాలని డిమాండ్ చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టులు తలుచుకుని పెన్ డౌన్ చేస్తే ప్రభుత్వ యంత్రాంగం స్తంభించిపోతుందని, పాలకులకు ప్రజలకు మధ్య వారధిగా ఉండే వ్యవస్థకు విఘాతం కలిగించడం ఎవరికీ మంచిది కాదని హెచ్చరించారు. దాడికి గురైన జర్నలిస్టులకు సంఘం అండగా ఉంటుందని, నిందితులకు శిక్ష పడే వరకు పోరాడుతామని రాజు స్పష్టం చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ చేవెళ్ల డివిజన్ కమిటీ తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలి

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి







**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయానికి వస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు.ప్రతి రోజు ఇన్ పేషెంట్ , ఔట్ పేషంట్ ఎంతమంది పేషంట్లు వస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు చెకప్ కు ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకొని వచ్చిన పేషెంట్ల తో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి నెల ఎన్ని డెలివరీలు జరుగుతున్నాయని అడిగి తెలుసుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, రోగులకు అందుతున్న సౌకర్యాలను ఈ సందర్భంగా పరిశీలించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆసుపత్రిలో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మందుల అందుబాటు వంటి అంశాలను పరిశీలించారు. వైద్య సేవలు మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా సిబంది హాజరు రిజిస్టర్, ఎన్ సి డి స్క్రినింగ్, హౌట్, ఇన్ ఫెషేంట్ల రిజిస్టర్ లను మరియు వార్డు రూమ్ , మందుల రూమ్ లను పరిశీలించారు. అనంతరం పక్కనే ఉన్న సఖి కేంద్రం ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి స్వర్ణ కుమారి , డాక్టర్ సౌమ్య , రజని వైద్యులు మరియు సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# కర్బుజా సాగు....
# మండువేసవిలో మంచి డిమాండ్!





**విజేత, మామడ:** వేసవిలో కర్బూజా(పుచ్చ)పంటకు ఎక్కువ డిమాండ్ డిమాండ్ ఉండటంతో రెండున్నర ఎకరాలలో బెడ్డింగ్ విధానంలో మల్చింగ్ ఏర్పాటు చేసి సాగుచేస్తున్నారు మామడ కు చెందిన రైతు సోదరులు గొల్లెన నరేష్,కిష్టన్న. ఈ కొత్త టెక్నాలజీ విధానంలో కలుపు సమస్య తక్కువగా ఉండటమే కాకుండా తక్కువ సమయంలో అధిక మొత్తం లో నాణ్యమైన దిగుబడి వస్తుందని అంటున్నారు. అయితే ఎండలు ఎంత ఎక్కువగా ఉంటే అంతే స్థాయిలో గిరాకీ ఉంటుందనీ ఎకరాకు సుమారు యాభైవేలరూపాయల వరకు పంట పెట్టుబడి వ్యయం అవుతుందని పేర్కొన్నారు .

# 10 లక్షల నిధులతో
# పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం

మహమ్మదాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎన్కెపల్లి శ్రీనివాస్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల పరిధిలోని మహమ్మదాన్ పల్లి గ్రామ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పాఠశాలకు 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ప్రహరీ గోడ నిర్మాణ పనులను చేస్తున్నామని గ్రామ సర్పంచ్ ఎంకేపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మహమ్మదాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎంకేపల్లి శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్ రెడ్డి తో కలిసి ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ముగ్గు వేయించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో పశు వులు, కుక్కలు పాఠశాల ఆవరణలో తిరుగుతున్నాయని ఆవేదనను వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన విద్యార్థులు మంచి విద్యను అందించాలని సదుద్దేశంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులను చేపడుతున్నామని అన్నారు. ప్రహరీ గోడ నిర్మాణంతో విద్యార్థులకు అసౌకర్యము దూరం అవుతుందని అన్నారు. భవిష్యత్తులో పాఠశాలకు ఏ అవసరం ఉన్న ముందుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెల్చాల్ అనంతయ్య, వార్డ్ మెంబర్లు జింజరీ పెంటయ్య, వరుగు అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, జింజరి ముత్యాల్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో ఎస్ఐ
# అమూల్య స్వామి వారికి ప్రత్యేక పూజలు





**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో టేకుమట్ల ఎస్ఐ గా నియమితులైన గైకవాడ అమూల్య మంగళవారం గణపేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపురం రెండవ ఎస్ఐ గా పనిచేసిన అమూల్య మంగళవారం జరిగిన బదిలీల్లో భాగంగా టేకుమట్ల ఎస్ఐ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె గణపతి, నందీశ్వరుడు, గణపేశ్వరునికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

# మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయండి

సర్వే నంబర్ 3లో
5.13ఎకరాలు, 30లో 3 ఎకరాలు
తోలుకట్ట ఎల్లయ్యకు ఆరుగురు కుమారులు
తోలుకట్ట గోపయ్య వాటా భూమిని అక్రమంగా తమ పేర్లపైన బదలాయించుకున్న తోలుకట్ట శివయ్య వారసులు బందయ్య, రాజు
బాధితురాలు తోలుకట్ట వెంకటమ్మ భర్త కీ.శే.తోలుకట్ట గోపయ్య.



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి మా భూమి మాకు ఇప్పించి న్యాయం చేయాలని తోలుకట్ట వెంకటమ్మ భర్త కీర్తిశేషులు తోలుకట్ట గోపయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బాధితురాలు తోలుకట్ట వెంకటమ్మ ఆమె కుమారులు తోలుకట్ట బాబురావు తోలుకట్ట కృష్ణలతో కలిసి మీడియాతో మాట్లాడారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా పరిధిలోగల పూడూరు మండలానికి చెందిన ఎన్కేపల్లి గ్రామ నివాసి తోలుకట్ట ఎల్లయ్యకు ఆరుగురు కుమారులు. తోలుకట్ట శివయ్య, తోలుకట్ట లక్ష్మయ్య, తోలుకట్ట చంద్రయ్య, తోలుకట్ట జంగయ్య, తోలుకట్ట నర్సిములు, తోలుకట్ట గోపయ్య. సర్వే నంబర్ 3 లో 5.13 ఎకరాలు, సర్వే నంబర్ 30 లో 3 ఎకరాలు కలదని బాధితురాలు తోలుకట్ట వెంకటమ్మ భర్త కీ.శే.గోపయ్య తెలిపారు. మొత్తం 8.13 ఎకరాల భూమి ఉన్నదని ఆమె స్పష్టం చేశారు. తోలుకట్ట ఎల్లయ్య ఆరుగురు కుమారులు భూమిని పంచుకుంటే ముగ్గురికి 1.15ఎకరాలు, మరో ముగ్గురికి 1.16 ఎకరాలు రావల్సి ఉన్నదని ఆమె చెప్పారు. 1985వ సంవత్సరం నుండి 2005 వరకు పహాణిలో ఆరుగురి పేర్లపై రికార్డె ఉందని ఆమె అన్నారు. కానీ, కీ.శే. తోలుకట్ట గోపయ్యకు రావాల్సిన భూమిని కీ.శే.తోలుకట్ట శివయ్య వారసులైన తోలుకట్ట బందయ్య, తోలుకట్ట రాజు అక్రమంగా మా భూమిని తమ పేర్లపై చేసుకున్నారని తోలుకట్ట వెంకటమ్మ తెలిపారు. సంబంధిత రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి పరిశీలించి మాకు రావాల్సిన భూమిని మాకు ఇప్పించి బాధ్యులను కఠినంగా శిక్షించి మాకు న్యాయం చేయాలని ఆమె కోరారు. మాకు రావాల్సిన భూమి గురించి తహశీల్దార్ కు, ఆర్డిఓకు, జిల్లా కలెక్టర్ కు 2026 ఫిబ్రవరి 9 న లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. నేను ఇచ్చిన ఫిర్యాదుపై ఎలాంటి స్పందన లేకపోవడంతో 2026 మార్చి 9న కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశామని ఆమె తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె, ఆమె కుమారులు చెప్పారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. శనిగరం రాజేందర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే భారత దేశంలో మొట్టమొదటిగా చదువు కొన్న మహిళ ఉపాధ్యాయురాలని వారు చదువుకొని భారతదేశంలో బాలికల పాఠశాల నిర్మించారని. అట్టడుగు వర్గాల బాలికలకు ఉచిత విద్య,మధ్యాహ్నం భోజనం, మహిళా సేవా మండల్ స్థాపించి స్త్రీలకు హక్కులు, వితంతువుల పునర్వివాహం, శివమొండన నిరసన వంటి ఉద్యమాలు నడిచారని అన్నారు.బాల్య హత్య ప్రతిబంధక గృహ ప్రారంభించి గర్భిణీ వితంతు బాధితులకు ఆశ్రమం కల్పించారని జ్యోతిరావు పూలే తో కలిసి సత్యశోధన సమాజ్ కుల వివక్ష మూఢనమ్మకాలు వ్యతిరేకంగా పోరాడారని.వారు చేసే సేవకు వారిని "క్రాంతి జ్యోతి "అని పిలిచేవారు అంటే మార్పు( క్రాంతి) తీసుకొచ్చి వెలుగు ఈ పేరుతో పిలిచేవారు ఎందుకంటే ఆమె శ్రీ విద్యా దళిత కుల వివక్ష పోరాటం ద్వారా అంధకారంలో ఉన్న సమాజానికి జ్ఞాన వెలుగు చూపించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భూపాల్ పల్లి మార్కెటింగ్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్, అంబేద్కర్ సంఘంగ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్, అంబేద్కర్ సంఘ వ్యవస్థాపకులు కట్ల శంకర్, కోటగుళ్ల పరిరక్షణ సమితి అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆరుమూల ఎల్ల స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు, మాదిగ మండల నాయకులు చిలువేరు దయాకర్, మూల రఘు, సామర్ల సంపత్, ఏ న్నిండ్ల శ్రీకాంత్,తాళ్లపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్యపుష్కరాల పనుల ఏర్పాట్లు వేగవంతంగా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలి







జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** కాళేశ్వరంలో నిర్వహించనున్న అంత్య పుష్కరాల ఏర్పాట్ల పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో అంత్య పుష్కరాల ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, దేవాదాయ, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్, మిషన్ భగీరథ, వైద్య, ప్రణాళిక శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంత్య పుష్కరాలకు చేపట్టిన అన్ని పనులు ఏప్రిల్ 30 వరకు శాశ్వత పనులను మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఘాట్ల వద్ద పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, విద్యుత్, తాత్కాలిక మరుగుదొడ్లు, పార్కింగ్ సదుపాయాలు, భక్తులు సురక్షితంగా స్నానం చేసేలా ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ శాఖ ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వైద్య శాఖ అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్ సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పనుల పురోగతిని తరచూ పరిశీలిస్తూ సమయానికి పూర్తిచేసేలాచర్యలుతీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ, ఇరిగేషన్, పీఆర్, ఆర్ అండ్ బి, విద్యుత్తు, మిషన్ భగీరథ,, ప్రణాళిక, పోలీసు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

రైతులు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
మండల పశు వైద్య అధికారి డా.ఎ శిరీష
మర్కూక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేష్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేటవ జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో మంగళవారం ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని మర్కూక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేష్ ప్రారంభించారు.మార్చి 10 వ తేదీ నుండి ఏప్రిల్ 9 వ తేదీ వరకు నెల రోజుల పాటు మండలంలోని వివిధ గ్రామాలలో పశువులకు ఉచితముగా టీకాలు పశువైద్య సిబ్బంది ఉచితముగా టీకాలు వేయడం జరుగుతుందని మార్కుక్ మండల పశువైద్య అధికారి డా.ఎ శిరీష తెలిపారు.ఈ సందర్భంగా పశువైద్య అధికారి డా.ఎ శిరీష మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు మూడు నెలల పైబడిన దూడలు ఆవులు గేదెలకు వేయడం జరుగుతుంది అని ఈ వ్యాధి నివారణ టీకాలు వేయడం వలన పశువులు ఆరోగ్యంగా ఉండి పాల దిగుబడి పెరుగుతాయి అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు టీకాలు వేయించు కోవాలని పాడి రైతులను కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాణిమల్లేష్ మాట్లాడుతూ రైతులందరు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాధవ రెడ్డి,సతీష్ గౌడ్, రవి, తీగుల్ల కనకయ్య, గద్దల రాజు,నాగరాజు,శతంగారి రవి,వి ఎల్ ఓ భాస్కర్,ఓస్ కృష్ణ, గోపాలమిత్రులు రవీందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి కిసాన్ ఉర్జా ఉత్తం అభయాన్ పథకం కింద తొలి 2.0 మెగావాట్ సోలార్ ప్లాంట్ ప్రారంభం





**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ప్రధానమంత్రి కుసుమ్ పథకం కింద ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామ పరిధిలో రైతు బీరవల్లి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన 2.0 మెగావాట్ సామర్థ్యం గల సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని, ఖమ్మం జిల్లా సూపరింటెండెంట్ ఇంజ నీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి విజయవంతంగా గ్రిడ్‌కు అనుసంధానం చేసి ప్రారంభించడం జరిగింది. జిల్లాలో ఈ పథకం కింద ఏర్పాటు చేసి గ్రిడ్‌కు అనుసంధానం చేసిన మొట్టమొదటి సోలార్ ప్లాంట్ ఇదే కావడం విశేషం. జిల్లాలో 43 మంది రైతులు 70 మెగా వాట్స్ కు ఉత్తర విద్యుత్తు పంపిణీ సంస్థ వారితో కొనుగోలు ఒప్పందం చేసుకోగా మిగతావి నిర్మాణంలో ఉన్నవి ఈ సౌర విద్యుత్ ప్లాంట్ ద్వారా పర్యావరణానికి హాని లేకుండా స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ప్లాంట్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు సరఫరా చేయడం ద్వారా రైతుకు 25 సంవత్సరాల పాటు స్థిరమైన ఆదాయం లభించనుంది. అదేవిధంగా పునరుత్పాదక శక్తి వినియోగం పెరగడం ద్వారా కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుంది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పి ఎం -కుసుమ్ పథకం రైతులకు అదనపు ఆదాయం కల్పించే ఉత్తమ అవకాశం అని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రైతులు తమ భూములను వినియోగించి సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ఆర్థికంగా లాభపడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బీరవల్లి శ్రీనివాసరావు తో పాటు నపీడీసీల్ ఎస్ ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, టీజీరెడకో డీమ్ పోలిశెట్టి అజయ్ కుమార్,డి ఇ .నాగేశ్వరరావు, భద్రుపవార్, ఏ డి ఇ లు , ఏ ఇ లు, గ్రామ సర్పంచులు నరేందర్ రెడ్డి, గండు చంద్రయ్య , గూడూరు ఉపేందర్ , ఆత్మ కమిటీ చైర్మన్ ఓరా వెంకటేశ్వర్లు, ఎస్ బి ఐ బ్యాంక్ మేనేజర్,ఏపీసీ కాంట్రాక్టర్ పునర్వి ఎనర్జీస్ ప్రతినిధులు మరియు టీజీరెడకో ఫీల్డ్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా ప్రారంభం కావడం ద్వారా జిల్లాలో మరిన్ని రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు వైపు ముందుకు రావాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొత్త మలుపులు తిరుగుతున్న మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో బిజెపి మద్దతు ఎవరికీ లేదు.
ఇబ్రహీంపట్నం బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల మహేందర్.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో బిజెపి పార్టీ మద్దతు ఎవరికీ లేదని ఇబ్రహీంపట్నం బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు ముత్యాల మహేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ కొత్త మలుపులు తిరుగుతుంది. తాజాగా బిజెపి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ పత్రికా ముఖంగా మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలో బిజెపి పార్టీ తటస్థంగా ఉంటుందని ఏ పార్టీకి మద్దతు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. మా పార్టీ నుండి గెలిచిన ఇద్దరు కౌన్సిలర్స్ కూడా ఏ పార్టీకి మద్దతు ఇవ్వకూడదు అని పార్టీ నిర్ణయించడం జరిగిందని, మా నిర్ణయానికి ఏమైనా కారణాలు ఉన్నాయని అనిపించవచ్చు, అయితే మా పార్టీ నిర్ణయాన్ని మేం గౌరవిస్తాం అన్నారు.

# భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి నివాళులు

దళిత రత్న అవార్డు గ్రహీత ఎల్వీఆర్.



**విజేత ఖమ్మం ప్రతినిధి :-** సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు దళిత రత్న అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా ఇన్చార్జి లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ మాదిగ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలు మొట్టమొదటి చదువుకున్న మహిళ బడుగు బలహీన మహిళలకు ఆదర్శంగా నిలబడి చదువు నేర్పిన గొప్ప మహిళ ఎందరో మహిళలకు చదువులో ఉన్నత స్థానం ఉంచిన గొప్ప మహిళ ఎన్నో అవమానాలు భరించి ఎదురు తిరిగి ఎందరో మహిళలకు చదువు నేర్పిన గొప్ప మహిళ సావిత్రిబాయి ఆమె త్యాగాలను మరువలేం ఆమె బాటలోనే నడుద్దాం అందరికీ చదువు నేర్పిద్దాం ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం అని మాట్లాడటం జరిగినది.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్.వి.ఆర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి





**విజేత ముదిగొండ :** విద్యార్థులు క్రమశిక్షణ తో ఉన్నత స్థాయికి ఎదగాలని,పాఠశాలకు గ్రామానికి మంచిపేరు తేవాలని సర్పంచ్ మల్లెల రామారావు, ప్రధానోపాధ్యాయులు యం. పద్మావతి విద్యార్థులను కోరారు. మంగళవారం నాడు గంధసిరి ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు యం పద్మావతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షా సామాగ్రిని సర్పంచ్ మల్లెల రామారావు అందజేశారు. పరీక్షా సామాగ్రిని అందజేసిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు బాగున్నాయని ప్రధానోపాధ్యాయులు యం. పద్మావతి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మట్టా సీతారామిరెడ్డి, ఉపాధ్యాయులు ఇందిరాసుందరి, భాస్కరరావు, శ్రీను, నర్సయ్య, ఆదాం, మల్లిఖార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరిమణులకు దుస్తుల పంపిణీ నిర్వహించిన పావని రవీందర్

ముఖ్య అతిథిగా పాల్గొన్న: కాట సుధా శ్రీనివాస్ గౌడ్





**విజేత అమీన్పూర్ :** పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి ప్రాంతంలో మాజీ కౌన్సిలర్ పావని రవీందర్ గారి ఆధ్వర్యంలో ముస్లిం సోదరిమణులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ హాజరై దుస్తులు పంపిణీ చేశారు. రంజాన్ మాసం సేవా భావానికి, దాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రజల మధ్య సోదర భావం పెంపొందించడానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నానగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** రసూల్‌పుర వార్డ్-2లోని అన్నానగర్ ప్రాంతంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రక్షణ సమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రక్షణ సమితి నాయకురాలు జ్యోతి అక్క అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు మహిళల ఆరోగ్యం, పోషణ, భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టి.ఎన్. శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నరసింహ, పాము గణేష్, శివ యాదవ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మామడలో ప్రజాపాలనా..ప్రగతి నివేదిక సమావేశం





**విజేత, మామడ:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె ప్రగతికి 99 రోజుల కార్యాచరణ లో భాగంగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశానుసారం మండలంలో సర్పంచులందరికీ మండల స్థాయి అధికారులకి ప్రజా పాలన ప్రగతి నివేదిక పై సమావేశం మండల పరిషత్ కార్యాలయం లో మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది, కార్యక్రమంలో మండల తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీఓ సుశీల్ రెడ్డి, ఎంఇఓ, ఆర్డబ్ల్యూఎస్ఏఈ,హౌసింగ్ ఏఈ, ఏవో మరియు మండల సర్పంచులు మరియు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ప్రజాపాలన..ప్రగతిపాలన కార్యక్రమంలో భాగంగా మండల తహసీల్దార్ కార్యాలయం లో చెత్తను తొలగించి కార్యాలయ ఆవరణ పరిసరాలను శుభ్రంచేయడం జరిగింది.

## సీతారాంపూర్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సీతారాంపూర్‌లోని శివపంచాయతి దేవాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యావతి పాండు యాదవ్ మరియు సాయి బాబా ఆలయ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల కోసం పలు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యావతి పాండు యాదవ్ కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పోటీల్లో విజేతలైన సంగీత, భాగ్య, కమల, స్వాతి, స్వరూప, కల్పన, మీనాక్షి తదితరులకు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు.

## అమీన్‌పూర్‌లో డంప్ యార్డ్ సమస్యపై కమిషనర్‌కు వినతిపత్రం



**అమీన్‌పూర్: విజేత :** అమీన్‌పూర్ ప్రాంతంలోని నివాస ప్రాంతాల మధ్యలో ఉన్న డంప్ యార్డ్ సమస్యపై అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ప్రతినిధులు అధికారులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల రెడ్డి సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి సమస్యను వివరించి వినతిపత్రం అందజేశారు. నివాస ప్రాంతాల మధ్యలో కొనసాగుతున్న ఈ డంప్ యార్డ్ కారణంగా పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ముఖ్యంగా దుర్వాసన, వాతావరణ కాలుష్యం, చెత్త పేరుకుపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని ప్రతినిధులు వివరించారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం మరియు పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని వెంటనే ఆ డంప్ యార్డ్‌ను అక్కడి నుంచి తొలగించి ఇతర అనుకూల ప్రాంతానికి తరలించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మోడి బిల్డర్స్‌కు చెందిన రమేష్, నాగరాజు, టైలర్స్ కాలనీకి చెందిన అరుణ్‌తో పాటు ఇతర స్థానిక నివాసితులు పాల్గొన్నారు. డంప్ యార్డ్ సమస్యపై అధికారులు తక్షణ చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

## భారత్ విజయం దేశానికి గర్వకారణం

పొత్తూరి రామరాజు



**విజేత, (నరసాపురం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో భారత క్రికెట్ జట్టు సాధించిన చారిత్రాత్మక విజయంపై నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు హర్షం వ్యక్తం చేస్తూ టీమ్ ఇండియాకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రపంచ స్థాయి పోటీలో భారత జట్టు అద్భుతమైన ప్రతిభ కనబరచి దేశానికి గర్వకారణంగా నిలిచిందని కొనియాడారు. ఆటగాళ్ల పట్టుదల, కృషి మరియు సమష్టి జట్టు భావన వల్లే ఈ ఘన విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ గెలుపు దేశంలోని కోట్లాది మంది క్రీడాభిమానులకు తీపి జ్ఞాపకంగా మిగిలిపోతుందని, క్రీడల్లో రాణించాలనుకునే యువతకు ఇది గొప్ప ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డా రు. భవిష్యత్తులో కూడా భారత జట్టు మరిన్ని విజయాలు సాధించి క్రీడా రంగంలో దేశ కీర్తిని దశదిశలా చాటాలని ఆకాంక్షిస్తూ, జట్టు సభ్యులకు మరియు దేశ ప్రజలందరికీ ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మార్చి 12న ప్రజా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం




జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

శిక్షణ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల పట్ల అవగాహన

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుపై సీఎస్ నిర్వహించిన వీసీలో పాల్గోన్న జిల్లా కలెక్టర్

**విజేత ఖమ్మం ప్రతినిధి :** మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ లు వంటి ప్రజా ప్రతినిధులకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, ఫైల్ క్లియరెన్స్, మార్చి12న సర్పంచ్, కౌన్సిలర్ లకు ఏర్పాటు చేయనున్న శిక్షణ కార్యక్రమంపై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు.



**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశంపై ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. క్షేత్ర స్థాయి సందర్శనలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్ల భాగస్వామ్యం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమంలో ఉండటం గమనించినట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 12న భక్త రామదాసు కళాక్షేత్రంలో సర్పంచ్, మున్సిపల్ చైర్ పర్సన్, వార్డు కౌన్సిలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ప్రతి ప్రజా ప్రతినిధికి ఆహ్వానం అందేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రోటోకాల్ ప్రకారం వివిఐపి, వి.ఐ.పి. లకు ఆహ్వానం అందేలా జాగ్రత్తలు పాటించినట్లు అన్నారు. శిక్షణ కార్యక్రమానికి వచ్చే ప్రజా ప్రతినిధులకు అవసరమైన ఆహారం, ఇతర ఏర్పాట్లు కూడా కల్పించామని, ఆడియో, వీడియో వ్యవస్థ సరిగ్గా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఉదయం సెషన్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ, 10 థీమ్స్ లో వివిధ శాఖల ద్వారా చేపట్టే పనులు, ప్రజా ప్రతినిధుల



భాగస్వామ్యంపై అవగాహన కల్పిస్తామని, లంచ్ అనంతరం పిఆర్ చట్టం, మున్సిపల్ చట్టంపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

**వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ**

శిక్షణ కార్యక్రమం సంబంధించి మినెట్ టు మినెట్ ప్రోగ్రాం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. పిఆర్ చట్టంపై ఇది వరకే శిక్షణ అందించినందున, దానికి కొంత సమయం కేటాయించి, మున్సిపల్ యాక్ట్ ముఖ్యమైన అంశాలు క్లియర్ గా తెలిసేలా అవగాహన కల్పించాలన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం ఉండేలా ఇంటారాక్టివ్ సెషన్ పెట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, విద్య, వైద్య శాఖలో చేపడుతున్న చర్యలు వంటి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలు, వాటి అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి కూడా స్థానిక ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, సిపీఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డిఓ కె. శ్రీరాం, డిపిఓ రాంబాబు, మునిసిపల్ కమీషనర్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం

**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలోని ఇందిరానగర్ కి చెందిన గుండేటి విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. డిసిసి అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యం సూచన మేరకు మంగళవారం చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరీ మహేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి, 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. భవిష్యత్తులోని వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఐదో వార్డ్ కౌన్సిలర్ వద్లూరి అనూష శ్యాంసుందర్, స్థానిక యువకులు,



వార్డు ప్రజలకు పాల్గొన్నారు.

## కూటమి ధర్మాన్ని పాటించాలి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** జనసేన,టిడిపి,బిజెపి పార్టీల కలయికలో ఏర్పడిన కూటమి ని ప్రజలు భారీ మెజారిటీ తో ఆదరించారని, ప్రజాభిప్రాయా న్ని గౌరవించి మూడు పార్టీల నేతలు కూటమి ధర్మాన్ని పాటించాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం రాచర్ల, పరిమెళ్ల గ్రామాల్లో నిర్వహించిన 'మీభూమి- మీహక్కు' పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను పార్టీ పరంగా జనసేన ఎమ్మెల్యే అయినప్పటికీ, కూటమికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెప్పారు. ఈ విషయంలో కూటమి నేతలు,కార్యకర్తలు అవగాహనకలిగివుండాలన్నారు. ఎమ్మెల్యేని గౌరవించకుండా, ఎమ్మెల్యేకి తెలియకుండా అధికార కార్యక్రమాలు ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. కూటమి అంటే మూడు పార్టీల్లో ఒక పార్టీకి చెందిన వ్యక్తి ఎమ్మెల్యే అవుతారని, మిగతా పార్టీలు గౌరవించాలని అదే కూటమి ధర్మమని అన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు వివిధ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే దగ్గరకు వెళ్లటం వారి హక్కు అని, వారిని టార్గెట్ చేయటం సరికాదని హితవు పలికారు. తాను అందరి పట్ల సమభావంతో వ్యవహరిస్తానని కూటమిలో ప్రోటోకాల్ ఉల్లం ఘనను సహించబోనని ఆయన హెచ్చరించారు. పరిమెళ్ల లో 556, రాచర్లలో 518 పాస్ బుక్కులను పంపిణీ చేశారు. అక్రమణలను తొలగించి పంటబొదెలను బాగుచేస్తామని, చెత్త డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తామని గ్రామస్తులు సహకరించాలని కోరారు. అనంతరం పెంటపాడు బేసిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభించారు. మౌంజిపాడు, ఉమామహేశ్వరంలలో కూడా త్వరలో అంగన్వాడీ భవనాలు పూర్తిచేస్తామని చెప్పారు. ప్రీ స్కూల్ పిల్లలకు బలవర్ధకమై న ఆహారం అందించి, విద్యా బోధనచేయటానికి ఏర్పాటు చేశామన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య దించాలనే ఆలోచనతో పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గం కన్వీనర్ ఈతకోట తాతాజీ, ఎమ్మార్వో సునీల్ కుమార్, పుల్ల బాబి, పాలూరు వెంకటేశ్వరరావు, కొండ్రెడ్డి రమేష్ బాబు, గట్టి రామకృష్ణ, రామ లక్ష్మణ్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, కొనగళ్ల హరినాథ్, కొవ్వూరి లక్ష్మారెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించండి

ఆసుపత్రి సలహా మండలి సమావేశంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు మర్యాదగా ప్రవర్తించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన సలహా మండలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత ఆయన ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే రోగులను పలకరించారు. ఆసుపత్రిలో 20 లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన పోర్టల్, డిజిటల్ ఎక్సరేలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఇటీవల మృతి చెందిన ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ తాతారావు కు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం డిప్యూటీ ఆర్ఎంవో డాక్టర్ నవీన్ సమావేశపు అంశాలను గత మూడు నెలలుగా ఆసుపత్రిలో జరిగిన వైద్య సేవలను వివరించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించినప్పుడు డాక్టర్ల పట్ల నమ్మకం కలుగుతుందని చెప్పారు.



కొంతమంది డాక్టర్లు, నర్సులు రోగులు పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఇప్పటికే ముగ్గురు డాక్టర్ల మీద ఫిర్యాదులు అందాయని చెప్పారు. వైద్య సేవలు అందించకుండా రూముల్లో కబుర్లు చెప్పుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రి గుండె ఆపరేషన్ చేసే స్థాయికి ఎదగాలని అది నా కల అని అన్నారు. వైద్యులు ఎక్కువ సమయం ఆసుపత్రిలోనే గడపాలని కోరారు. ఆస్పత్రిలో డాక్టర్ల కొరత ఉన్నా ఆస్పత్రిలో ఇచ్చే మందులు సక్రమంగా పనిచేయకున్నా తెలియజేయాలన్నారు. సమావేశంలో సలహా కమిటీ సభ్యులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, అడిషనల్ డిఎం హెచ్వో బాబు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, సభ్యులు బడుగు పెద్ద, కే గణేష్, గణేష్, పట్టణ ఎస్ఐ నాగరాజు, జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, మద్దాల మణికుమార్, పాలూరి వెంకటేశ్వరరావు, అడ్డ గర్ల సూరి, పిడుగు రామ్మోహన్ బ్రదర్, కొనగల హరినాథ్, నల్లగంచి రాంబాబు, పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలో 'చైల్డ్ సేఫ్టీ - యాంటీ డ్రగ్' అవగాహన సదస్సు

**విజేత :రఘునాథపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' 90 రోజుల కార్యాచరణలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన రఘునాథపల్లితో పాటు కుంచనపల్లి, కిలాషాపూర్, కోమళ్ల గ్రామాలలో 'చైల్డ్ సేఫ్టీ' మరియు 'యాంటీ డ్రగ్' అవగాహన సదస్సులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో విద్యార్థులు, అధికారులతో కలిసి భారీ అవగాహన ర్యాలీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈగిల్ ఫోర్స్ డీఎస్పీ శివన్నాయుడు, జనగామ రూరల్ సిఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు, యువత డ్రగ్స్ వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**ముఖ్య అంశాలు:**

సెల్ ఫోన్ల మితిమీరిన వాడకం వద్దు: విద్యార్థులు సెల్ ఫోన్లకు



బానిసలు కావద్దని, సమయాన్ని చదువుపై కేటాయించి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.

పిల్లల భద్రత: బాల్య వివాహాల నిరోధం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు పిల్లల రక్షణపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

డ్రగ్స్ రహిత సమాజం: మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను



వివరిస్తూ, డ్రగ్స్ రహిత సమాజం దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ డి. నరేష్, తహశీల్దార్ పణికిషోర్, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, వైద్యులు, గ్రామ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి



**విజేత సత్తుపల్లి :** సత్తుపల్లి: మహిళా విద్యకు పునాది వేసిన మహనీయురాలు, ప్రముఖ సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి యుటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు విద్య హక్కుగా అందించాలనే లక్ష్యంతో పోరాడిన తొలి మహిళా గురువుగా సావిత్రిబాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. అణగారిన వర్గాలు, మహిళలు విద్యను పొందాలని ఆమె చేసిన కృషి అపారమని అన్నారు. సమాజంలో ఉన్న కుల వివక్ష, లింగ వివక్షలను నిర్మూలించేందుకు ఆమె తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. మహిళలకు విద్య అందించేందుకు పాఠశాలలు స్థాపించి సమానత్వం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిగా ఆమె నిలిచారని తెలిపారు. మహిళల సాధికారత, సమాన హక్కుల సాధనలో సావిత్రిబాయి పూలే ఆలోచనలు నేటికీ మార్గదర్శకంగా ఉన్నాయని అన్నారు. యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, మహిళా సంఘం ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్‌కు బెస్ట్ టీచర్ అవార్డు





**విజేత బెల్లంపల్లి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బెల్లంపల్లి ప్రాజెక్టు, బెల్లంపల్లి సెక్టార్‌లోని హనుమాన్ బస్తీ 1వ సెంటర్‌కు చెందిన అంగన్వాడీ టీచర్ ఒడ్డేపల్లి రాజేశ్వరికు ప్రశంసా పత్రంతో పాటు బెస్ట్ అంగన్వాడీ టీచర్ అవార్డు అందజేశారు. సమాజంలో మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం ఆమె అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేశారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఐఏఎస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారుల ఆరోగ్యం, పోషణ, విద్యాభివృద్ధి కోసం ఒడ్డేపల్లి రాజేశ్వరి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు పీడీ రఫూఫ్ ఖాన్, సీడీపీఓ స్వరూపరాణి, సూపర్వైజర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. ఈ గుర్తింపు రావడం పట్ల ఒడ్డేపల్లి రాజేశ్వరి ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా మరింత సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

# కంటోన్మెంట్ బోర్డు నిర్లక్ష్యం...
# అనారోగ్య భయంతో ప్రజలు





**విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా గన్ బజార్ ప్రాంతంలో చెత్త కుప్పలు పేరుకుపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రెండో వార్డులోని రోడ్డు పక్కన చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. చెత్తను సమయానికి తొలగించకపోవడం వల్ల దోమలు, ఈగలు పెరిగి అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని వారు ఆరోపిస్తున్నారు. కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది, హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్ వెంటనే స్పందించి చెత్తను తొలగించే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు స్లాబ్ పనులుం
# ప్రారంభంబించిన కౌన్సిలర్ చింతలవసంత



**విజేత బెల్లంపల్లి :** టేకులబస్తి 15వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మిస్తున్న గృహం స్లాబ్ పనులను సోమవారం ప్రారంభించారు. బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి ఆశీస్సులతో టేకులబస్తికి చెందిన గుండేటి కృప (భర్త: గుండేటి మధు)కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం స్లాబ్ దశకు చేరుకుంది. ఈ సందర్భంగా 15వ వార్డు కౌన్సిలర్ చింతల వసంత కొబ్బరికాయ కొట్టి స్లాబ్ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవసాని ఆనంద్, టేకులబస్తి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కన్నూరి వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు దెబ్బేటి రమేష్, కాశీపాక రాజారత్నం, ఎస్కే గౌస్, బొల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సొంతింటి కలను నిజం చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని నాయకులు తెలిపారు.

# ఆత్మవిశ్వాసంతో
# పరీక్షలు రాయండి -విజయం మీదే

ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అట్లూరి వెంకటరమణ.







**విజేత ఖమ్మం ప్రతినిధి :-** ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పి క్యాంపులో గల ఎస్సీ బాలుర వసతి గృహ సముదాయంలో పదో తరగతి విద్యార్థుల కోసం ఈరోజు ప్రత్యేక మోటివేషనల్ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మరియు రచయిత అట్లూరి వెంకటరమణ విద్యార్థులకు పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించేందుకు ప్రేరణాత్మక ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని, సమయపాలనతో క్రమబద్ధంగా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఆత్మవిశ్వాసం, కృషి, సానుకూల ఆలోచనలతో విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించగలరని సూచించారు. పరీక్షలను ఒత్తిడిగా కాకుండా ఒక అవకాశంగా తీసుకుని కృషి చేయాలని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి ఉచితంగా సరఫరా చేయబడిన పరీక్షల సామాగ్రి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, వసతి గృహ సంక్షేమ అధికారులు టీ.స్టాలిన్, యన్.రమేష్, మరియు పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# మందమర్రి డివిజన్ లోని సింగరేణి సంస్థ
# నూతనంగా ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్లాంట్లు

ఈపీసీ కంపెనీ అయిన బొందాడ ఇంజనీరింగ్ లిమిటెడ్ 67.5 మెగావాట్స్ 4 సోలార్ పవర్ ప్లాంట్లను ట్రాయల్ రన్స్ కోసం ప్రారంభించబడింది



**విజేత బెల్లంపల్లి :** 67.5 మెగావాట్స్ ప్లాంట్ కి సంబంధించిన 33 కెవి ట్రాన్స్మిషన్ లైన్స్ ట్రయల్ రన్ నిమిత్తం ఆన్ చేయబడినవి ఈ సోలార్ పూర్తి ఛార్జ్ చేసే అంతవరకు ఈ ట్రయల్ రన్ కంటిన్యూగా ఆన్ లో ఉంటుంది కనుక బెల్లంపల్లి శాంతి గాని మైన్ ఏరియా, మ్యాగ్జిన్ సైట్, రడగంబాల బస్తి, సోమ గూడెం, మీదుగా మందమర్రి కేకే 5 సబ్ స్టేషన్ వరకు లైన్ ఆన్ లో ఉంటుంది. గనుక ఈ ఏరియాలోని టవర్ పరిసర ప్రాంతాలకు ప్రజలు వెళ్ళవద్దని టవర్ల పైకి ఎక్కరాద నీ కంపెనీ ప్రాజెక్టు మేనేజర్ శశిధర్ తెలియజేశారు.

# సిరి ఎన్ క్లేవ్ ఆధ్వర్యంలో
# ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

కృష్ణాలయం నుండి కళాశాలతో భారీ ఊరేగింపు

గోటి తలంబ్రాలు సిద్ధం చేసి రామకోటి రామరాజుకు అందజేశారు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని సిరి ఎన్ క్లేవ్ కాలని భక్తులు భద్రాచల రాములోరి కళ్యాణానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలు కలశాలలో నింపి రామనామ స్మరణ చేసుకుంటూ కృష్ణాలయం పురవీధుల గుండా కాషాయ జెండాలు కోలాటాల మధ్య కలశాలతో భారీ ర్యాలీతో ఊరేగింపు తీశారు. రామకోటి రామరాజు భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము ఓలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యాణానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం అన్నారు. ఇంతటి అదృష్టాన్ని కలగజేసిన రామకోటి రామరాజుకు సిరి ఎన్ క్లేవ్ బృందం ఘనంగా సన్మానించారు.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ

సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,

ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడు వల్లకంటి రమ్య నాగశేఖర్ ఇంటి నిర్మాణనికి మంగళవారం భూమి పూజ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉపసర్పంచ్ జుట్టు సుధాకర్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రవీణ్,వార్డు సభ్యులు నీరుడి రాజు,దండు కర్ణాకర్,కొండని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉంటేనే
# ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తారు

భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు






**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించగలమని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఆధ్వర్యంలో మెడికవర్ మరియు వైద్య ఆరోగ్య శాఖ సంయుక్తంగా మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించగలరని తెలిపారు. అందుకే ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. ఈ మెగా ఆరోగ్య శిబిరం ద్వారా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరంలో మెడికవర్, ప్రభుత్వ వైద్య బృందం రక్తపోటు, షుగర్, గుండె, కంటి సంబంధిత పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉద్యోగులకు ఆరోగ్య సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ మహమ్మద్ సంధాని, కార్యవర్గ సభ్యులు డా.మధుసూదన్, ఫణి కుమార్, డా వెంకన్న, సంతోష్, శ్రీనివాసరావు, స్వాతి టీజీఓ ప్రతినిధులు, మెడికవర్, ప్రభుత్వ వైద్యులు డా శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో వివో బిల్డింగ్ నిర్మాణానికి
# భూమి పూజ చేసిన సర్పంచ్, ఉప సర్పంచ్






**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని గిర్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులలో భాగంగా వివో బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పూసాల ప్రియాంక--భీమేష్, ఉప సర్పంచ్ గోలెన రాజేందర్ చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న పనులను గ్రామస్తుల సహకారంతో ముందుకు తీసుకెళ్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రదీప్, సీసీ ఈశ్వర్, గ్రామ పటేల్ ఆత్రం యాదవ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి మరిన్ని పనులు చేపడతామని నాయకులు తెలిపారు.

# ఏనుగు లింగారెడ్డి కి
# మాజీ మంత్రి అల్లోల పరామర్శ...



**విజేత, మామడ:** మామడ మండలంలోని న్యూ సాంగ్వి గ్రామంలో మాజీ మండల వైస్ చైర్మన్ ఏనుగు లింగారెడ్డి కి బైపాస్ సర్జరీ జరిగిన విషయం తెలుసుకున్న, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు ఇ రమేష్ రెడ్డి, రావుల ముత్యం రెడ్డి ,రాందాస్, వికాస్ రెడ్డి, ధర్మాజీ రాజేందర్ మాజీ ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్,రమణా రెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్, పీఏ శ్రీనివాస్, ఎలుగు సుధాకర్ మాజీ కౌన్సిలర్ పోశెట్టి తదితరులు ఉన్నారు.

# జనసేనను బలపరచండి

ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం జనసేన పార్టీని బలపరచాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. పెంటపాడు మండలం పడమర విప్పర్రు లో గంట సుబ్రమణ్యం ఆధ్వర్యంలో పసల శ్రీకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు 200 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం జనసేనలో చేరారు. కార్యక్రమా నికి మండల అధ్యక్షుడు పుల్ల బాబి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పాతిక కేజీల బియ్యం కోసం కాకుండా, పాతికేళ్ల భవిష్యత్తును ఆలోచించి నీతివంతమైన రాజకీయాలు చేయాలనే లక్ష్యంతో జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముందుకు వెళుతున్నారని అన్నారు. జగన్ అరాచక పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి కలిగించి అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నారని చెప్పారు సంక్షేమ పథకాల ముసుగులో జగన్ బృందం వేల కోట్ల ప్రజాధనాన్ని దోపిడీ చేసిందని ఈ అంశాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. తన మిత్రుడు తోట గోపి సహకారంతో ప్రజల వ్యక్తి గత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని విప్పర్రు రహదారి సమస్యను పరిష్కరించామని, పవన్ సహకారంతో చక్కని రోడ్డు నిర్మించామని అన్నారు. బక్లిస్ డ్రైన్ ను నిర్మిస్తామని విప్పర్రు ను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. తోట గోపి, పైబోయిన రఘు, పైబోయిన వెంకట రామయ్య, పైబోయిన వైదేహి, ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి, కృష్ణ ప్రసాద్, బోరాడ శ్రీను, పాలూరి వెంకటేశ్వరరావు, కందుల బాలకృష్ణ, పసల మహేష్, పసల సత్తి కొండలు, దూలం విజయకుమార్, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముద్దం నరసింహ యాదవ్
# ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**విజేత, హైదరాబాద్ బ్యూరో:** బోయిన్‌పల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా నాయకురాళ్లు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలతో పాటు ఉద్యోగాలు, ఇతర రంగాల్లో కూడా రాణిస్తూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రతి మహిళ స్వశక్తితో ఎదిగి ఆర్థికంగా, రాజకీయంగా బలపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ సెక్రటరీ హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, గడ్డం నర్సింగ్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు మట్టి శ్రీనివాస్, దుర్గా, ఉమారాణి, అనురాధ, స్వరూప గౌడ్, ఉదయ్ రాణి, సరోజ, శాలిని, రోజా, సంతోషి, హఫీజ్, కార్టూన్, కమల, పద్మలత, వరలక్ష్మి, సుమలత, కవిత, దేవి, శ్రీలక్ష్మి, పుష్ప, రాజకుమారి, రాధిక, దేవాబాయి, కొండమ్మ, పద్మ, స్వరూప, అర్చన, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి జి.ఎంను కలిసిన కౌన్సిలర్ ఉప్పు నాగమణి హనుమంతరావు



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై సత్తుపల్లి మున్సిపాలిటీ 13వ వార్డ్ కౌన్సిలర్ ఉప్పు నాగమణి హనుమంతరావు సింగరేణి సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మరియు రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ ఆదేశాల మేరకు ఈ సమావేశం జరిగినట్లు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావాలని, ముఖ్యంగా 13వ వార్డ్ పరిధిలో ఉన్న సింగరేణి కాలనీ, కొమ్మేపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీలలో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు సహకరించాలని కౌన్సిలర్ నాగమణి హనుమంతరావు జి.ఎంను కోరారు. కాలనీల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి సమస్యలను పరిష్కరించేందుకు సింగరేణి యాజమాన్యం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన జి.ఎం చింతల శ్రీనివాస్ కాలనీల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో సింగరేణి సంస్థ ఎప్పుడూ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు తీగల క్రాంతి కుమార్, పోగుల నాగేశ్వరరావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కొమ్మేపల్లి బాజీ, షేక్ ఖలీల్, పఠాన్, యూసుఫ్ ఖాన్, పెంద్ర బాపయ్య, గుంజ లక్ష్మణరావు, చల్లా వెంకటేశ్వరావు, రహీం, గుర్రాల చెన్నారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మృతురాలికి నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి



**విజేత, గణపురం:** గణపురం మండలంభారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సోమ దామోదర్ భార్య సోమ లక్ష్మి మరణించిన విషయం తెలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి వారి నివాసానికి చేరుకొని మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట మండల అధ్యక్షులు నవీన్ రావు, జిల్లా నాయకులు దుగ్గి శెట్టి పున్నం చందర్, వడ్డెం రాజశేఖర్, డాకూరి కృష్ణ రెడ్డి,సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బలన్‌పూర్ గ్రామంలో పశువులకు గాలి టీకాలు, సర్పంచ్ ప్రియాంక--భీమేష్, ఉప సర్పంచ్ రాజేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం





**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలకేంద్రంలోని గర్నూర్ గ్రామపంచాయతీ లో బలన్‌పూర్ గ్రామంలో పశువుల ఆరోగ్య రక్షణ కోసం ఆవులు, మేకలకు గాలి టీకాలు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ప్రియాంక--భీమేష్, ఉప సర్పంచ్ రాజేందర్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలోని పశువులకు వ్యాధులు రాకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తగా ఈ టీకాలు వేయించినట్లు తెలిపారు. పశువుల ఆరోగ్యం రైతుల ఆర్థిక స్థితికి ఎంతో ముఖ్యమని, అందుకే ప్రతి రైతు తమ పశువులకు సమయానికి టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ప్రలద్ పాల్గొని పశువులకు టీకాలు వేశారు. మారుతీ, దుర్గజీతో పాటు గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి సహకరించారు. పశువులకు వచ్చే అంటు వ్యాధులను నివారించేందుకు ప్రభుత్వం చేపడుతున్న టీకాల కార్యక్రమాన్ని రైతులు ఉపయోగించుకోవాలని అధికారులు తెలిపారు. గ్రామంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

# బుద్ధారంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**విజేత రేవల్లి వనపర్తి ప్రతినిధి :** వనపర్తి జిల్లా గోపాల్పేట మండలం బుద్ధారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఒక రోజు పాలన పాత్రలు పోషించారు---కలెక్టర్‌గా తేజ వర్ధన్ గౌడ్, డీఈవోగా మహేందర్, ఎంఈఓగా రోహిత్, హెచ్‌ఎంగా మానసతో పాటు 20 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. హెచ్‌ఎం రాజశ్రీ టీచర్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వం, బాధ్యత, బోధనా నైపుణ్యాలను వెలికి తెస్తాయన్నారు. బోధనలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పారిజాత, సునీత, అనిత, యాదమ్మ, కాంప్లెక్స్ హెచ్‌ఎం భాస్కర్ , బీసీ పాఠశాల ఉపాధ్యాయుడు రాజు సార్, ఐ ఈ ఆర్ పి కృష్ణ, అంగన్‌వాడీ టీచర్, స్కావెంజర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మాసాయిపేటలో ఘోర రోడ్డు ప్రమాదం



**విజేత ,మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం లో బంగారమ్మ దేవాలయం సమీపంలో హైదరాబాద్ నుండి కామారెడ్డి వెళ్లే కారు ఎన్ హెచ్ 44 రోడ్డు పై కారు ముందు టైర్ పగిలి అదుపుతప్పి చెట్టును బలంగా ఢీ కొట్టడంతో అందులోని ఒక వ్యక్తి మృతిచెందగా ఇద్దరికీ తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో కామారెడ్డి జిల్లా పోసానిపేటకు చెందిన మోహన్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చేగుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షాతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

# అందరి భాగస్వామ్యంతో ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో అందరినీ భాగస్వాములు చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు సూచించారు. ఈ నెల 12వ తేదీన నూతనంతా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు, చైర్మన్లు, మేయర్లకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు , 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యాచరణపై వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 12న నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు నిర్వహించే శిక్షణా కార్యక్రమంపై సీ.ఎస్ రామకృష్ణారావు మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, మున్సిపల్ పరిపాలన కార్యదర్శి టి.కె.శ్రీదేవి, సెర్ప్ సీఈఓ దివ్య, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదే పదే ఉటంకిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలకు ఏవిధంగానైతే ప్రామాణికమైన ఫలితాలు అందుతాయో, ఆ కోణంలో ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్లాగ్ షిప్ కార్యక్రమాలు, కేంద్ర ప్రాయోజిత పథకాలు , ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యం, సామాజిక రుగ్మతల నివారణ, విద్యా, వైద్యం తదితర అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగేలా ఉండాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12,700 గ్రామ పంచాయతీలు, 110 మున్సిపల్ సంస్థలున్నాయని, వీటన్నింటిలో 15000 మంది ప్రజాప్రతినిధులున్నారని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎం.పీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లను కూడా ఆహ్వానించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. జిల్లాలోని వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపేలా ఫోటో ప్రదర్శనను వేదిక వద్ద ఏర్పాటు చేయాలన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు ఫైళ్ల క్లియరెన్స్, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు జిల్లా కలెక్టర్లను రామకృష్ణా రావు అభినందించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. ఈసందర్భంగా, ఇంచార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దిలీప్ కుమార్ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గురువారం రోజున శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని సీఎస్ దృష్టికి తెచ్చారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని మేయర్ డిప్యూటీ మేయర్ కార్పొరేటర్లతో పాటు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల చైర్మన్లు, కౌన్సిలర్లకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్ లో, గ్రామ పంచాయతీల సర్పంచ్ లకు మరో వేదికలో మాస్టర్ ట్రైనర్లచే నిర్దేశిత అంశాలపై శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. వారికి మెటీరియల్, గుర్తింపు కార్డులు అందించేలా చర్యలు తీసుకున్నామని, అందరి భాగస్వామ్యంతో జిల్లాలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, సీపీఓ రతన్, మున్సిపల్ కమిషనర్ లు జాదవ్ కృష్ణ, ఉమా మహేశ్వర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ కళావేదిక లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



మహిళ కీర్తి రత్న నేషనల్ ఉమెన్స్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్న సమీక్ష యాడ్స్ అకాడమీ చైర్పర్సన్ మెర్సీ రాణి.

కీర్తిరత్న అవార్డు అందుకున్న చిన్నారి సమీక్ష



**విజేత రామకృష్ణాపూర్ :** శ్రీ శ్రీ కళావేదిక ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకల్లో తెలంగాణ ఆంధ్ర మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి సుమారు 400 మహిళలను పలు రంగాలలో ముందుకు వెళ్తున్న మహిళలను గుర్తించి మహిళా కీర్తి ఉమెన్స్ అవార్డు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక చైర్పర్సన్ కత్తిమండ ప్రతాప్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నారని భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అరుదోహించాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ మహా గాంధీ రోడ్ లో బెంజ్ సర్కిల్ సమీపంలోని సార్వతీత గ్రంథాలయంలో శ్రీ శ్రీ కళావేదిక, స్వయంగా గ్రూప్ ఆఫ్ ఇండియన్ సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ ఉమెన్ ఎక్సెంట్ 2026 మహిళా కీర్తి రత్న అవార్డులను ప్రధాన ఉత్సవంలో మంచిర్యాల్ జిల్లా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్ పర్సన్ మెర్సీ రాణి నేషనల్ ఉమెన్స్ ఎక్సలెంట్ 2026 మహిళా కీర్తి రత్న అవార్డు అందుకోవడం జరిగింది. చిన్నారి సమీక్ష కీర్తిరత్న అవార్డు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరి, భూషణం, జాతీయ అధ్యక్షురాలు కట్ల భాగ్యలక్ష్మి, జాతీయ అధ్యక్షులు డాక్టర పార్థసారథి, ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సపల్లి హారిక వీరి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది. కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఎందరో మహిళలతో పాటు ఇంత ఘనతను అవార్డును అందించినందుకు మెర్సీ రాణి మాట్లాడుతూ శ్రీశ్రీ కళావేదికకి చైర్పర్సన్ కత్తిమడు ప్రతాప్ కి విజయవాడ జాతి కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోఏటీసీ ద్వారా యువతకు ఉత్తమ శిక్షణ తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది




## భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు





**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన ఏటీసీ (అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్)ద్వారా యువతకు ఉత్తమ శిక్షణ అందించి వారికి మంచి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.మంగళవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఏర్పాటు చేసిన ఐటీసీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఏటీసీ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన 2డి, 3డి మిషన్, అడ్వాన్స్ సీఎన్‌సీ మిషన్, రోబోటిక్ వెల్డింగ్ మిషన్ మరియు ఎలక్ట్రిక్ వాహనాన్ని ప్రారంభించారు.అనంతరం నూతనంగా ప్రారంభించిన ఎలక్ట్రిక్ వాహనాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నడిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు ప్రాక్టికల్ శిక్షణ అందించడం ద్వారా వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఐటీఐ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, ఏటీసీ కేంద్రం ద్వారా విద్యార్థులు ఆధునిక యంత్రాలపై శిక్షణ పొందుతూ తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవచ్చని తెలిపారు. ఇటువంటి శిక్షణ కేంద్రాలు యువతకు ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ జమ్ముాలాల్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుపై నుండి పడి కల్లుగీత కార్మికుడు మృతి: రఘునాథపల్లిలో విషాదఛాయలు



**విజేత :రఘునాథపల్లి :** ప్రమాదకరమైన వృత్తి అని తెలిసినా, కులవృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఒక కల్లుగీత కార్మికుడు విధి వంచనతో ప్రాణాలు కోల్పోయాడు. రఘునాథపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవి గౌడ్ (కులవృత్తిదారుడు) ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడి చికిత్స పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది.

**సంఘటన వివరాలు:**

సోమవారం సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో రవి గౌడ్ కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు పట్టు తప్పి పైనుండి కిందపడటంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ ప్రాణాలతో పోరాడుతూ మంగళవారం మధ్యాహ్నం ఆయన తుదిశ్వాస విడిచారు. మృతుడికి భార్య ఉన్నారు.

**కత్తి మీద సాములా 'గౌడ' వృత్తి:**

గౌడ కులస్తుల వృత్తి అత్యంత సాహసోపేతమైనది. నిత్యం మండుటెండలో, వానలో వందల అడుగుల ఎత్తు ఉన్న తాటి, ఈత చెట్లను ఎక్కి కల్లు గీయడం అంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చేసే పోరాటమే.

నిరంతర ప్రమాదం: గీత కార్మికులు ప్రతిరోజూ పదుల సంఖ్యలో చెట్లు ఎక్కుతుంటారు. చిన్నపాటి అజాగ్రత్త లేదా గాలివాన వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే ప్రాణాపాయం తప్పదు.

కుటుంబానికి పెద్ద దిక్కు: రవి గౌడ్ వంటి శ్రామికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి కులవృత్తిని కాపాడుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంటారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ఆ కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా కోలుకోలేని దెబ్బ తింటున్నాయి. రవి గౌడ్ మృతి పట్ల స్థానిక గౌడ సంఘం నేతలు, గ్రామస్తులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, గీత కార్మికులకు పూర్తిస్థాయి రక్షణ మరియు బీమా సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.



# అబ్లాపూర్ లో వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం

## హాజరైన శ్రీ మదనానంద సరస్వతీ స్వామి

**విజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలం అబ్లాపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ దశమ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం శ్రీ లక్ష్మి సహిత పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండుగ జరిగింది. ఆలయంలో స్వామివారికి అభిషేకాలు తదితర హోమాలు నిర్వహించారు. రంగంపేట పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి హాజరయ్యారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామిని అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకుని, శ్రీ లక్ష్మి సహిత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని తిలకించారు. స్వామివారి కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలను, అన్నప్రసాదాలను స్వీకరించారు. ఆలయ వ్యవస్థాపకులు నీరడి లక్ష్మమ్మ- నారాయణ దంపతులు హోమ కార్యక్రమాలను నిర్వహించి, కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించి తమ తమ సేవలందించారు.

# టేకుమట్ల మండల కేంద్రంలో ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

### మహిళలకు శూద్రులకు విద్యను అందించిన తొలి మహిళ సావిత్రిబాయి పూలే”



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని టేకుమట్ల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ మారేపల్లి కొమురయ్య అధ్యక్షతన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య సిపిఐ ఎం ఎల్ లిరీబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ డీలర్ స్వరూప విచ్చేసి ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లయ్య సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారే పెల్లి మల్లేష్ లు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలను మూఢనమ్మకాలను రూపుమాపుతూ అందరికీ విద్యను అందిస్తూ వారి హక్కుల కొరకు పోరాడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. ఆమె మహారాష్ట్రలోని సతార జిల్లాలో 1831 జనవరి 3న జన్మించి 18 97 మార్చి 10 ప్లేగు వ్యాధితో మరణించిందని తెలిపారు. ఆమె బాలికలకు మహిళలకు అందరికీ సమానంగా విద్యను అందించి వారి హక్కులు మూఢనమ్మకాలు కుల నిర్మూలన కొరకు పోరాడిన మహనీయులన్నారు. సావిత్రిబాయి పూలే తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ద్వారా చదువు నేర్చుకుని 1848లో మొదటి పాఠశాలను ఏర్పాటు చేసిందనీ తెలిపారు. 1852లో మహిళ సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని ఏర్పాటు చేసిందన్నారు అలాగే 1853లో వితంతు మహిళ అనాథ శిశువుల కోసం సేవాసదానం ప్రారంభించింది అన్నారు. 1872లో బ్రాహ్మణ వితంతు కుమారుడి యశ్వంత్ ని పిల్లలు లేనందున దత్తత” తీసుకున్నారని చెప్పారు. కులాంతర వివాహాలను ప్రోత్సహిస్తూ తన కుమారుడికి కులాంతర వివాహం జరిపిందన్నారు. 1896లో కరువు వచ్చి అల్లాడిపోతున్న ప్రజలను రక్షిస్తూ మరో పక్క ప్లేగు వ్యాధిత” బాధపడుతున్న ప్రజలకు అన్ని విధాల ప్లేగు వ్యాధి నుంచి కాపాడిందని తెలిపారు. చివరకు లిలిలిసావిత్రిబాయి పూలే కు ప్లేగు వ్యాధి సోకి 1897 మార్చి 10న మరణించిందనీ” తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ మాట్ల శ్రీనివాస్, బోర్నపెల్లి సర్పంచ్ నేరెళ్ల రామకృష్ణ గౌడ్, సర్పంచ్ తోట సాగర్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రామ్ రామ్ చందర్, అంబేద్కర్ యువజన సంఘం టౌన్ మాజీ అధ్యక్షులు మచ్చ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి,మాజీ ఉప సర్పంచ్ మచ్చ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ సి సి డబ్ల్యూ - ఐఎఫ్టియు ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ సివిల్ కార్యాలయం వద్ద పోస్టర్ల విడుదల

### కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల నురద్దు చేయాలి

### మార్చి 16 న కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేయాలని కార్మిక వర్గానికి పిలుపు





**విజేత రామకృష్ణాపూర్ :** కేంద్ర ప్రభుత్వ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించి వాటి అమలుకు పూనుకుంది. ఏప్రిల్ ఒకటి నుండి ఈ లేబర్ కోడ్స్ ను అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకువస్తుంది. ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా మార్చి 16 న మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎస్ సి సి డబ్ల్యూ - ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పోస్టులను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి. బ్రహ్మానందం ( ఎస్ సి సి డబ్ల్యూ - ఐఎఫ్టియు ) సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మొత్తం 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను రద్దుచేసి.నాలుగు లేబర్ కోడ్ల ను తీసుకురావడం జరిగింది. పారిశ్రామిక సంబంధాల కోడ్, వేతనాల కోడ్, పని భద్రత పరిస్థితుల కోడ్, సామాజిక భద్రత కోడ్,లను తెచ్చారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు అనేక హక్కులను కోల్పోవాల్సి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఈ కోడ్స్ ను తీసుకురావడంలో ప్రధాన ఉద్దేశం ఏమిటి.? ఈ దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు పరిశ్రమలను అమ్మి అందుట్లో పని చేసే కార్మికులకు ఎలాంటి హక్కులు, సౌకర్యాలు లేకుండా చేయడం కోసం, సమ్మె చేసే హక్కు లేకుండా సంఘం పెట్టకునే హక్కు లేకుండా చేయడం కొరకు మాత్రమే ఈ కోడ్స్ ను తీసుకురావడం జరిగింది. పరిశ్రమలను ఎప్పుడైనా మూసేయవచ్చు కార్మికులను ఎప్పుడైనా తొలగించవచ్చు. కచ్చితంగా ఇవన్నీ చేసేటటువంటి ప్రక్రియని చేపడుతున్నారు. రాత్రిపూట కూడా మహిళలను డ్యూటీ చేయించే పద్ధతిని కొత్త చట్టంలో తీసుకొచ్చారు. 8 గంటల నుంచి10 గంటలు 12 గంటల వరకు పని చేయించే విధానాన్ని తీసుకువస్తున్నారు. ఫిక్స్ డ్ టర్మ్, టైంబండ్, ఎంప్లాయిమెంట్ అనేది కొత్త రూపాన్ని తీసుకొచ్చి పర్మనెంట్ ఉద్యోగం అనేది లేకుండా, ఉద్యోగానికి భద్రత లేనటువంటి పరిస్థితిని చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో కార్మిక వర్గం ఈనెల 16.న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేసే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్జి మల్లేష్,నడిగోట శంకర్, రామస్వామి, ముత్యాల వెంకటేష్, అప్పారావు, నాగరాజు శంకర్, రాణి, నరసమ్మ, లక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 17 వరకు జనసేన సభ్యత్వం నమోదు కార్యక్రమం పొడిగింపు..

### జనసేన పార్టీ పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని మండలం ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్..



**విజేత పోలవరం :** జనసైనికుల కుటుంబాల భద్రత కోసం, భరోసా కోసం పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం జనసేన సభ్యత్వం నమోదు కార్యక్రమం పోలవరం మండలంలో వేగంగా జరుగుతున్నాయని జనసేన పార్టీ పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని అన్నారు.జనసేన సభ్యత్వం నమోదు కార్యక్రమం మార్చి 10 తేదీకి ముగియవలసి ఉండగా మార్చి 17వ తేదీ వరకు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పొడిగించడం జరిగిందన్నారు. జనసేన పార్టీ సభ్యత్వం నమోదు చేయించుకోవాలనుకునేవారు మార్చి 17వ తేదీ లోపు నమోదు చేయించుకోవాలని గుణపర్తి చిన్ని సూచించారు. జనసేన మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్ సూచనలతో ఇప్పటివరకు సుమారు 260 సభ్యత్వ నమోదులు చేయించడం జరిగిందని జనసేన మహిళా నాయకురాలు సిగిలి సీత తెలిపారు. బీసీ గ్రామానికి చెందిన జనసేన నాయకులు ముంగర వెంకట్రావు ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు తెలగంశెట్టి రాంప్రసాద్ సహకారంతో మంగళవారం అధిక సంఖ్యలో బీసీ కాలనీ గ్రామం నుండి జనసేన సభ్యత్వం నమోదులు జరిగాయన్నారు. తమ దగ్గర జనసేన పార్టీ సభ్యత్వం నమోదు చేయించుకున్న ప్రతి ఒక్కరికి వంద రూపాయలు సొంతంగా తగ్గించి 300కే సభ్యత్వం నమోదు చేయడం జరుగుతుందని మార్చి 17 వరకు వంద రూపాయలు తగ్గింపు కొనసాగుతుందని జనసేన మహిళా నాయకురాలు సిగిలి సీత తెలిపారు. ఆసక్తి ఉండి జనసేన సభ్యత్వం చేయించుకోవాలనుకునే వారు 9703136782 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించాలని ఆమె కోరారు

# చిలకలూరిపేటనారాయణ స్కూల్, ఇ-కిడ్జ్ 2 ఎస్ ఎల్ సి-2 (స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్-2) కార్యక్రమం





**విజేత చిలకలూరిపేట :** నారాయణ స్కూల్, చిలకలూరిపేట ఇ-కిడ్జ్ 2 ఎస్ ఎల్ సి-2 (స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్-2) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందుంచి ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు ఏఎంజి వి .లక్ష్మణ్ రెడ్డి విచ్చేసి. విద్యార్థులను అభినందించారు. అలాగే జెడ్ సీఈవో షేక్. రేహానీ కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. శేషగిరి రావు . వైస్ ప్రిన్సిపాల్ వసుంధర మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఎస్ ఎల్ సి-2 కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రాజెక్టులు, అసైన్మెంట్లు, మోడల్స్ మరియు వివిధ క్రియేటివ్ కార్యకలాపాలను తల్లిదండ్రులకు వివరిస్తూ తమ అభ్యాస ప్రగతిని వివరించారు. విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులను ఎంతో ఆకట్టుకున్నాయి.

**ప్రిన్సిపాల్ కె. శేషగిరి రావు మాట్లాడుతూ.**

“ఎస్ఐసి’ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు బాధ్యతాభావాన్ని పెంపొందిస్తాయి” అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల మార్గనిర్దేశంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. తల్లిదండ్రులు కూడా కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించి విద్యార్థులను ప్రశంసించారు.

# నేతాజీ నగర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్





**పటాన్చెరు విజేత :** పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులు ఐక్యతకు ప్రతీకలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండల్‌గూడ నేతాజీనగర్ ఖాజా గారిబే నవాజ్ మసీద్ నందు మంగళవారం సాయంత్రం మాజీ ఎంపీపీ నాలకంటి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈనెల 13వ తేదీన పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందును విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నాగ మల్లేష్ యాదవ్, చంద్రశేఖర్, జబ్బర్, షాబుద్దీన్ , అక్రమ్, యాసిన్, సోహియల్, గోరి, పద్మ, మేరీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో భాగంగా శివంపేట లో ఆర్డీవో రామకృష్ణ అకస్మిక తనిఖీ!!





**విజేత,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ అయినా శివంపేట లో ప్రజా పాలనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను, మరియు గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులను, ఫర్టిలైజర్ షాపులను పరిశీలించారు. గూడూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహమును పరిశీలించి. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, మరియు స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేశం, మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, గ్రామకార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గణపురం ఎస్సైగా బి అశోక్



**విజేత,గణపురం :** గణపురం సబ్ ఇన్స్పెక్టర్ గా బి అశోక్ నియమితులయ్యారు. ప్రస్తుతం మొగుళ్లపల్లి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయనను గణపురానికి బదిలీ చేస్తూ రామగుండం సిపి(ఐజి ఇన్చార్జి) మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనలనా కారణాలతో జరిగిన ఈ బదిలీలో భాగంగా గణపురంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆర్ అశోక్ ని భూపాలపల్లి విఆర్ కు బదిలీపై వెళ్లారు. నూతనంగా గణపురం ఎస్ఐగా నియమితులైన బి అశోక్ పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.

# ఏపీ స్పోర్ట్స్ అథారిటీ నేతలకు ఘన స్వాగతం

### ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని. రవి నాయుడు, మరియు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి కి, సత్కారం



**విజేత పోలవరం :** పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణంలో క్రీడా వికాస కేంద్రాన్ని పరిశీలించేందుకు వచ్చిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని. రవి నాయుడు, మరియు ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి కి, ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి. రాధాకృష్ణ, నివాసంలో తణుకు నియోజకవర్గ టీడీపీ మహిళా నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వారు అభినందించారు. క్రీడాకారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు క్రీడా వికాస కేంద్రాల అభివృద్ధి అవసరమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల మహిళా దినోత్సవం, మండల కమిటీ ఎన్నిక



**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో మంగళవారం ఆశా వర్కర్ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయుసి ఆదిలాబాద్ జిల్లా మహిళా కార్యదర్శి చంద్రకళ, జిల్లా కార్యదర్శి కీర్తి వెంకటరమణ నాయకత్వం వహించారు. ముందుగా మండలంలోని ఆశా వర్కర్లతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను చర్చించారు. అనంతరం హార్కాయి ఆశా వర్కర్ లక్ష్మిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బజార్హత్నూర్ మండల ఆశా వర్కర్ల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా కళ, ఉపాధ్యక్షురాలిగా పి.మణి, కార్యదర్శులుగా కల్పనా, గంగామణి, సహాయ కార్యదర్శిగా జయమాల, గౌరవ అధ్యక్షురాలిగా నిఖిత ఎన్నికయ్యారు. సలహాదారులుగా గంగామణి, ఛాయాబాయి, పద్మ, దృపతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో పలువురు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి





**విజేత చిలకలూరిపేట :** గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి మంగళవారం చిలకలూరిపేట అర్బన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. వార్షిక తనిఖీలలో భాగంగా స్టేషన్‌కు చేరుకున్న ఆయన, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు స్టేషన్ ప్రాంగణాన్ని ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతలు సంతృప్తికరంగా ఉన్నప్పటికీ, నేరాల సంఖ్యను తగ్గించేందుకు సిబ్బంది పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు.క్షేత్రస్థాయిలో పోలీసులకు ఉన్న సిబ్బంది కొరత మరియు ఇతర సమస్యలను గుర్తించినట్లు తెలిపిన ఐజీ, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా, ప్రజలకు అందుబాటులో ఉంటూ నేర నియంత్రణకు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# జడ్.పి.ఎస్. పాఠశాలలోవీడ్కోలు సమావేశం





**విజేత వెంకటాపురం. నూగురు :** వెంకటాపురం. మండల కేంద్రంలోని జడ్.పి.ఎస్. వెంకటాపురం పాఠశాల యందు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ సమావేశానికి ఏఏపిసి చైర్మన్ స్వరూప రాణి మరియు వెంకటాపురం మండల్ గ్రామపంచాయతీ సర్పంచి సరస్వతి ఉప సర్పంచ్ సునీల్,విచ్చేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన గుడిమెట్ల లిఖితకి శ్రీదేవి, 5000 రూపాయలు నగదు బహుమతిని వారి తండ్రి రమేష్‌కి అందజేయడం జరిగింది .ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ సంవత్సరం గత సంవత్సరం 10వ తరగతి మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించాలని మీ తల్లిదండ్రులకి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది . తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చక్కటి పాటలకు డాన్సులు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.

# నిరుద్యోగుల పాలిట వరం పోలీస్ జాబ్ మేళా





**అక్షర విజేత అదిలాబాద్ టౌన్:** అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్ లో జిల్లా ఎస్పీ శ్రీ అఖిల్ మహాజాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా విశేష స్పందన లభించింది 12,000 మంది తీపైగా రిజిస్ట్రేషన్ చేసుకోగా మంగళవారం అభ్యర్థులు వారి నిజ ధ్రువ పత్రాలతో 3000 నుంచి 5000 మంది ఉద్యోగులు భారీగా తరలివచ్చారు ఇందులో 67 కంపెనీలు పాల్గొని నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగం వేతనం వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటిడిఏ పి ఓ యువరాజ్ మర్మాట్ మరియు జిల్లా ఉన్నతాధికారులు ఎంపికైన అభ్యర్థులకు జాయినింగ్ పత్రాలు అందించారు. భారీగా జాతరకు వచ్చినట్లుగా నిరుద్యోగులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని హర్షం వ్యక్తం చేశారు.

# రైతుల ఆదాయాన్ని పెంచేలా వ్యవసాయ రంగం అభివృద్ధికి దోహదపడేలా సమగ్ర కార్యక్రమాలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రైతుల ఆదాయాన్ని పెంచే , వ్యవసాయ రంగం అభివృద్ధికి దోహదపడేలా సమగ్ర కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడీఓసి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ, ఉద్యాన శాఖలు చేపట్టాల్సిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రణాళికను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రైతులకు అత్యంత సమీపంగా పనిచేసే శాఖలు వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖలని ఆయన పేర్కొన్నారు. రైతులు పంటల దిగుబడి, పంట మార్పిడి, ఎరువులు వినియోగం, నానో యూరియా వినియోగంపై అవగాహన తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే పంటలు, యూరియా కొరకు యాప్ ద్వారా బుకింగ్ చేయుట, పాడి పరిశ్రమ తదితర అంశాలపై రైతులకు అవగహన కల్పించాలని సూచించారు. పామాయిల్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి బాబూరావు, ఉద్యాన అధికారి సునిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్





**విజేత,గణపురం :** గణపురం మండలం ప్రజా ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని అందులో భాగంగా గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మిషన్ 99 లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో అన్ని విభాగాల్లో కలిపి మొత్తం 219 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి వైద్యులు డాక్టర్ అనిషా బేగం డాక్టర్ రాజ్ కుమార్ , గణేష్ , శ్రీనివాస్, రాహుల్ లు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి, సుచరిత, నిహారిక, హెల్త్ సూపర్వైజర్ రాజేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ వేణు, ఏఎన్ఎంలు ఆశాలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు!

కొడకంచి సుదర్శన్ గౌడ్!!



**విజేత, శివంపేట :** శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ హైదరాబాదులోని పీసీసీ నివాసంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మరియు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసన రెడ్డి తో కలిసి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిశారు. మండలంలోని రాజకీయ పరిణామాలు, మరియు శివంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు అని, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ తెలిపారు.

# స్వర్గీయ జిన్నారం పెద్ద గోని ప్రసాద్ గౌడ్ మండలానికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి!

ప్రముఖ న్యాయవాది జి.శ్రీనివాస్ గౌడ్!!

జిన్నారం సూర్యం గౌడ్!!!




**విజేత,శివంపేట :** శివ్వంపేట మండల మాజీ సర్పంచ్ గూడూరు గ్రామానికి చెందిన స్వర్గీయ జిన్నారం పెద్దగౌని ప్రసాద్ గౌడ్ మండల ప్రజలకు అందించిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని ప్రముఖ న్యాయవాది జి ,శ్రీనివాస్ గౌడ్ అన్నారు. స్వర్గీయ ప్రసాద్ గౌడ్ 22వ వర్ధంతి వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు కూడా హాజరై స్వర్గీయ ప్రసాద్ గౌడ్ కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది శ్రీనివాస్ గౌడ్. సర్పంచ్ బ్యాగరి నరసయ్య. ఉపసర్పంచ్ కొత్తపేట వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ ప్రసాద్ గౌడ్ రాత్రింబవళ్లు శ్రమించి శివంపేట గూడూరు గ్రామాలతో పాటు వివిధ గ్రామాల ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది జి, శివకుమార్ గౌడ్ స్వర్గీయ ప్రసాద్ గౌడ్ పేరిట చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి వివిధ రకాల సేవలు నిరవధికంగా అందిస్తున్నారని వారు వివరించారు, స్వర్గీయ ప్రసాద్ గౌడ్ పేరు కూడా ప్రజల గుండెల్లో నిలిచిపోయిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గూడూరు గ్రామంలోని ప్రసాద్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. శివ్వంపేట శివారులోని ప్రసాద్ గౌడ్ సమాధి వద్ద కూడా పూలమాలలు వేసి ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు, అనంతరం గూడూరు మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్. ప్రస్తుత సర్పంచ్ బ్యా గరి నరసయ్య. ఉపసర్పంచ్ కొత్తపేట వెంకటేష్ గౌడ్. ప్రముఖ వ్యాపారవేత్త రాజ్యం బిక్షపతి యాదవ్, జిన్నారం పెద్ద గౌని సూర్య కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గూడూరు పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది,. అదేవిధంగా దొంతి శివారులోని బేతని సంరక్షణ అనాథ ఆశ్రమంలో అనాథ పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఇసుగారి మల్లేష్ ,.భీమనపల్లి మురళి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధుల బిక్షపతి కే. సత్యనారాయణ గౌడ్, కొత్తపేట కిషన్ గౌడ్, కొమరయ్య,. కొత్తపేట రాములు గౌడ్. శెట్టిపల్లి కృష్ణ గౌడ్.. చెన్నాపూర్ ఎరుకల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# పినపాక ఇందిరా క్రాంతి, (వెలుగు) పథకంలో ఆ అధికారినీ రూటే వేరు

తన తోటి సిబ్బంది, మహిళా సమైక్యాలతో నిత్యం గొడవలే.

ఈ అధికారిని మాకొద్దు అంటున్న డ్వాక్రా మహిళా సంఘాలు.

అమే విధులు నిర్వహించిన ప్రతి చోట ఇంతేనంటా.

ఎమ్మెల్యే, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టింపే లేదు.

చచ్చి బ్రతుకుతున్న డ్వాక్రా సంఘాల ఉద్యోగులు.

రుణాల మంజూరులో జాప్యం చేస్తున్న అధికారిని.

తన కింద పని చేస్తున్న ఉద్యోగులను, డ్వాక్రా సంఘాల సమాఖ్యలను వేధిస్తూ.. నోటికి వచ్చిన తిట్లు

కలెక్టర్కు ఫిర్యాదు చేయనున్న

పినపాక డ్వాక్రా మహిళా సంఘాలు..




**విజేత,, పినపాక :** పినపాకలో ఇందిరా క్రాంతి (వెలుగు) పథకంలో అధికారి వ్యవహారశైలి వివాదాస్పదంగా మారింది... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో ఇందిరా క్రాంతి పథకం (వెలుగు)లో ఒక అధికారిణి వ్యవహారశైలి తీవ్ర వివాదాస్పదంగా మారినట్లు డ్వాక్రా మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. మండలంలోని అనేక డ్వాక్రా సంఘాల సభ్యులు ఆ అధికారిణి తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనతో పాటు పనిచేస్తున్న సిబ్బందితో మరియు మహిళా సమైక్యాల ప్రతినిధులతో ఆమె తరచూ ఘర్షణలకు దిగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్న విషయానికే ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిబ్బందిపై ఒత్తిడి తెస్తున్నారని ఉద్యోగులు చెబుతున్నారు. డ్వాక్రా సంఘాల సమాఖ్యలైన వివో (ూ)లతో కూడా ఆమె తరచూ తగాదాలు పడుతున్నారని మహిళలు అంటున్నారు. సమావేశాల్లో మహిళలతో గౌరవంగా మాట్లాడకుండా నోటికి వచ్చినట్లు తిట్లు కూడా మాట్లాడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీంతో అనేక మంది మహిళా సంఘాల సభ్యులు మానసికంగా బాధపడుతున్నట్లు చెబుతున్నారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు సంబంధించిన రుణాల మంజూరులో కూడా అనవసర జాప్యం జరుగుతోందని సంఘాల సభ్యులు పేర్కొంటున్నారు. రుణాలు ఆలస్యం కావడం వల్ల సంఘాల పనులు నిలిచిపోతున్నాయని వారు అంటున్నారు. ఈ పరిస్థితుల వల్ల డ్వాక్రా సంఘాల ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. విధులు నిర్వహించడంలో ఒత్తిడి ఎక్కువగా ఉండడంతో వారు "చచ్చి బ్రతుకుతున్న పరిస్థితి"లో ఉన్నామని వాపోతున్నారు. ఆ అధికారిణి పనిచేసిన ప్రతి చోట కూడా ఇదే విధమైన సమస్యలు ఎదురయ్యాయని మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారు. అందువల్ల ఇలాంటి అధికారిని తమ మండలంలో కొనసాగించకూడదని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యేకు మరియు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను అధికారులు పట్టించుకోకపోవడంతో ఇప్పుడు జిల్లా కలెక్టర్ను ఆశ్రయించాలని మహిళా సంఘాలు నిర్ణయించుకున్నాయి. మండలంలోని డ్వాక్రా మహిళా సంఘాలు కలిసి కలెక్టర్కు సమగ్ర ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. అలాగే తమపై జరుగుతున్న వేధింపులను ఆపాలని, రుణాల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యే విముక్తి మార్గం చదువులతల్లి సావిత్రిబాయి పూలే త్యాగ గాథ

సావిత్రిబాయి పూలే 129 వ వర్ధంతి

భారతీయ మహిళా విద్య చరిత్రలో అజరామరమైన అధ్యాయం







**విజేత మహేశ్వరం :** భారతీయ సమాజంలో మహిళలకు విద్య అనేది ఒకప్పుడు అపరాధంగా పరిగణించబడిన కాలంలో, ఆ నిషేధ గోడలను పగులగొట్టిన తొలి విప్లవ స్వరం సావిత్రిబాయి పూలే. ఆమె జీవితం కేవలం ఒక వ్యక్తిగత పోరాటం కాదు; అది శతాబ్దాలుగా అణచివేయబడిన మహిళల, శూద్రుల, అతి శూద్రుల సామూహిక విముక్తి యుద్ధం. సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నయగావ్ గ్రామంలో జన్మించారు. చదువును నిషేధించిన సమాజంలోనే చదువు నేర్చుకుని, అదే చదువును అణగారిన వర్గాలకు అందించడానికి తన జీవితాన్ని అంకితం చేశారు. ఆమెను "చదువులతల్లి"గా భారతీయ చరిత్ర స్మరిస్తుంది. మనువాద సామాజిక నిర్మాణంలో మహిళ స్థితి,పేరు మాత్రపు బ్రిటిష్ పాలన ఉన్నప్పటికీ, భారతీయ సమాజం వాస్తవంగా నడిచింది మనువాద ఆచారాల ఆధారంగా. మనుస్మృతి ప్రకారం మహిళలు విద్యకు అనర్హులు, స్వతంత్ర ఆలోచనకు అర్హులు కారు. బాల్య వివాహాలు, విధవా వివాహ నిషేధం, స్త్రీని వంటింటికే పరిమితం చేయడం వంటి అమానుష సంప్రదాయాలు వ్యవస్థాగతంగా అమలయ్యాయి. మహిళలను సమాజంలో ద్వితీయ శ్రేణి మనుషులుగా చూడడమే కాకుండా, శూద్రులు--అతి శూద్రులతో సమానంగా పరిగణించడం ద్వారా వారి మానవ గౌరవాన్ని హరించేశారు. ఈ అంధకార పరిస్థితుల్లో సావిత్రిబాయి పూలే వెలుగుల దీపంలా నిలిచారు.మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా విప్లవం తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయినిగా నిలిచారు. 1848లో పూణెలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడం భారతీయ సమాజ చరిత్రలో ఒక మలుపు. అంటరానితనాన్ని అనుభవించిన అతి శూద్రులు, నేటి ఎస్సీలు, వెనుకబడిన తరగతులు, అలాగే చదువు నిషేధానికి గురైన అనేక వర్గాలకు ఆమె విద్యను అందించారు. చదువు నేర్పేందుకు వెళు న్నప్పుడు ఆమెపై రాళ్లు వేయడం, చెత్త పారేయడం వంటి దాడులు జరిగాయి. అయినా ఆమె వెనుదిరగలేదు. చదువు కోసం అవమానాన్ని తట్టుకున్న ధీర వనిత ఆమె. విధవలు, అనాథల కోసం మాతృహృదయం, సావిత్రిబాయి పూలే కేవలం విద్యకే పరిమితం కాలేదు. విధవ మహిళల కోసం శరణాలయాలు ఏర్పాటు చేసి, సమాజం విస్మరించిన వారిని ఆదుకున్నారు. లైంగిక దోపిడీకి గురై గర్భవతులైన మహిళలను రక్షించి, వారి పిల్లలను సంరక్షించారు. అలా ఒక విధవరాలు వదిలిన శిశువును దత్తత తీసుకుని తమ కుమారుడిగా పెంచిన మానవత్వ మూర్తి ఆమె. ఆ బాలుడే యశ్వంత్ రావు. ఇది సావిత్రిబాయి పూలే జీవన విలువలకు అద్దం పడుతుంది. ప్లేగు సమయంలో సేవ త్యాగంలో పరాకాష్ఠ,1897లో పూణె ప్రాంతంలో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు, ప్రాణభయాన్ని లెక్కచేయకుండా రోగుల సేవలో పాల్గొన్నారు సావిత్రిబాయి పూలే. బాధితులను తన భుజాలపై మోసి ఆసుపత్రికి తీసుకెళ్లే స్థాయిలో సేవ చేశారు. ఆ సేవా క్రమంలోనే ఆమెకు ప్లేగు సోకి, 1897 మార్చి 10న మరణించారు. ఆమె మరణం ఒక వ్యక్తి అంతం కాదు -- ఒక త్యాగ సంప్రదాయానికి ముద్ర. సత్యశోధక సమాజం --సమానత్వ ఉద్యమానికి పునాది, 1873 సెప్టెంబర్ 24న మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే కలిసి సత్యశోధక సమాజంను స్థాపించారు. ఈ సంస్థ కులవ్యవస్థ, పురోహితాధిపత్యం, అంధవిశ్వాసాలపై తిరుగుబాటు చేసింది.1873 డిసెంబర్ 25న బ్రాహ్మణ పురోహితులు లేకుండా నిర్వహించిన మొదటి ఆదర్శ పరిణయం భారతీయ చరిత్రలో విప్లవాత్మక సంఘటన. ఆ వివాహ ఖర్చులను స్వయంగా సావిత్రిబాయి పూలే భరించారు. ఇది కేవలం ఒక పెళ్లి కాదు -- సమానత్వానికి చేసిన ప్రకటన. విద్యే విముక్తి -- సావిత్రిబాయి ఆలోచనా దృష్టి,శూద్రులు ఈ చట్రం నుంచి బయటపడాలంటే విద్య ఒక్కటే మార్గం" అనే సావిత్రిబాయి పూలే మాటలు నేటికీ ప్రాసంగికం. మానవత్వాన్ని గౌరవించే సమాజం నిర్మించాలంటే విద్యే ఆయుధమని ఆమె స్పష్టంగా చెప్పారు. నేడు భారతదేశంలో మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి, అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారంటే దానికి మూలం సావిత్రిబాయి--జ్యోతిరావు పూలే దంపతుల త్యాగమే. చరిత్రకు ఋణం వర్తమానానికి దారి సావిత్రిబాయి పూలే జీవితం మనకు ఒక ప్రశ్న వేస్తుంది -- మనం విద్యను విముక్తి సాధనంగా ఉపయోగిస్తున్నామా? లేక కేవలం ఉపాధి సాధనంగా పరిమితం చేస్తున్నామా? ఆమె ఆశయాలకు నిజమైన నివాళి అంటే, సమానత్వం, న్యాయం, మానవ గౌరవం కోసం విద్యను ఆయుధంగా మలచడం. సావిత్రిబాయి పూలే అసలైన అమ్మ. అసలైన గురువు. అసలైన విప్లవకారిణి. జై పూలే జై భీమ్

# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపండి.-- గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ ఐపీఎస్




**విజేత చిలకలూరిపేట :** చిలకలూరిపేట పట్టణం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ ఐపీఎస్ , పాల్గొన్న పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీ ఎస్ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నిర్మూలించుటకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం మరియు సరఫరా కేసుల్లో ఉన్న పాత, కొత్త నేరస్తులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను పసిగట్టి వారి కార్యకలాపాలను కట్టడి చేసి గంజాయిని సమూలంగా నిర్మూలించి గంజాయి రహిత జిల్లాగా పల్నాడు జిల్లాను తీర్చిదిద్దాలని, గంజాయి వినియోగం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలను ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించాలని ఆదేశించారు. రౌడీ షీటర్ల ఆగడాలను అరికట్టే విధంగా వారి వివరాలను బట్టి వారికి జియో ట్యాగింగ్ చేసి, ఎప్పటికపుడు వారి కదలికలను పసిగడుతూ వారు ఎటువంటి నేరాలలో పాల్గొనకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, ఎవరైనా తరచుగా నేరాలలో పాల్గొన్న, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించినా వారిపై పీడీ యాక్ట్ అమలు చేసి, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక దృష్టి సారించి సామాజిక మాధ్యమాల్లో అసత్యమైన, అసభ్యకరమైన, రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలపై చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరాదని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాపర్టీ నేరాలు, హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలు, దోపిడీలు వంటి నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక బృందాలను నియమించి, వాటిని నియంత్రించడానికి ప్రణాళికలను రూపొందించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రేంజ్ ఐజిపి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ఐపీఎస్ తో పాటు పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్ , నరసరావుపేట ఇన్చార్జి డిఎస్పి . ఎం.హనుమంతరావు , చిలకలూరిపేట పట్టణ సిఐ రమేష్ , ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరాన్--ఇజ్రాయిల్ యుద్ధం మూడో ప్రపంచ యుద్ధానికి సంతేకమా ?

(సి.హెచ్.ప్రతాప్)



ఇరాన్--ఇజ్రాయిల్ ఘర్షణ నేడు ప్రపంచ దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మధ్యప్రాచ్య ప్రాంతంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు కేవలం రెండు దేశాల మధ్య సాగే ప్రాంతీయ పోరాటంగా కాకుండా మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే సంకేతాలుగా కనిపిస్తున్నాయని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. దశాబ్దాలుగా ఈ రెండు దేశాల మధ్య కొనసాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం ఇప్పుడు ప్రత్యక్ష దాడుల రూపం దాల్చడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ఇరాన్ ప్రయోగించిన వందలాది క్షిపణులు, డ్రోన్లు, దానికి ప్రతిగా ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడులు ఈ ఉద్రిక్తతలను మునుపెన్నడూ లేనంత స్థాయికి తీసుకెళ్లాయి. గతంలో నీడ యుద్ధంగా సాగిన ఈ పోరాటం ఇప్పుడు బహిరంగంగా మారడం వల్ల ఏ క్షణానైనా భారీ యుద్ధం సంభవించే అవకాశం కనిపిస్తోంది. ఈ ఘర్షణ వెనుక ప్రధానంగా భౌగోళిక రాజకీయ ప్రయోజనాలు, మతపరమైన సిద్ధాంతాలు బలంగా ఉన్నాయి. ఇజ్రాయిల్ ఉనికిని ఇరాన్ గుర్తింపకపోవడం, అదే సమయంలో ఇరాన్ అణు కార్యక్రమం తమ దేశ భద్రతకు పెనుముప్పు అని ఇజ్రాయిల్ భావించడం ఈ వివాదానికి మూలకారణాలుగా ఉన్నాయి. ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా, హమాస్, హౌతీ వంటి సంస్థలు ఇజ్రాయిల్ సరిహద్దుల్లో నిరంతరం దాడులకు దిగడం వల్ల ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ తన ఆత్మరక్షణ కోసం తీసుకునే చర్యలు ఇరాన్ నేరుగా యుద్ధంలోకి దిగేలా చేస్తున్నాయి. లెబనాన్, సిరియా వంటి పొరుగు దేశాలు కూడా ఈ ఘర్షణలో భాగస్వాములు కావడంతో సమస్య జటిలమవుతోంది. అంతర్జాతీయ శక్తుల జోక్యం ఈ వివాదాన్ని ప్రపంచ యుద్ధం వైపు నడిపించే ప్రమాదం ఉంది. ఇజ్రాయిల్‌కు అమెరికా, పశ్చిమ దేశాలు గట్టి మద్దతును ప్రకటిస్తున్నాయి. మరోవైపు ఇరాన్‌కు రష్యా, చైనా వంటి దేశాల పరోక్ష సహకారం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ అగ్రరాజ్యాలు తమ ప్రయోజనాల కోసం ఈ ఘర్షణలో భాగస్వాములైనట్లయితే అది ప్రపంచ వ్యాప్త యుద్ధానికి నాంది అవుతుంది. గతంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు కూడా చిన్న ప్రాంతీయ వివాదాల నుంచే మొదలయ్యాయనే చారిత్రక సత్యాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. అగ్రరాజ్యాల ఆయుధ సరఫరా, సైనిక సమీకరణలు ఈ ప్రాంతాన్ని మందుపాతరలా మార్చివేశాయి. ఆర్థిక కోణంలో చూస్తే మధ్యప్రాచ్యం ప్రపంచ ఇంధన అవసరాలకు కీలకమైన ప్రాంతం. పర్షియన్ గల్ఫ్, హోర్ముజ్ జలసంధి వంటి మార్గాల ద్వారానే ప్రపంచవ్యాప్త చమురు రవాణా జరుగుతుంది. ఈ ప్రాంతంలో యుద్ధం తీవ్రమైతే చమురు సరఫరా నిలిచిపోయి అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చడమే కాకుండా ప్రతి దేశంపై తీవ్రమైన ద్రవ్యోల్బణ ప్రభావాన్ని చూపిస్తుంది. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధం వల్ల దెబ్బతిన్న ప్రపంచ సరఫరా గొలుసు ఈ కొత్త సంక్షోభం వల్ల మరింత క్షీణించే అవకాశం ఉంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతాయి. ఆధునిక యుద్ధ తంత్రంలో సాంకేతికత, అణ్వాయుధాల పాత్ర పెరగడం వల్ల ఈ ఘర్షణ మరింత భయంకరంగా మారవచ్చు. ఇరాన్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి వ్యవస్థలు, ఇజ్రాయిల్ వద్ద ఉన్న పటిష్టమైన రక్షణ కవచాలు యుద్ధ తీవ్రతను పెంచుతున్నాయి. సైబర్ దాడులు, అంతరిక్ష సాంకేతికత వినియోగం వంటివి కూడా ఈ పోరాటంలో కీలకంగా మారుతున్నాయి. ఒకవేళ ఈ ఘర్షణ అదుపు తప్పి అణ్వాయుధ ప్రయోగానికి దారితీస్తే అది మానవజాతి మనుగడకే ముప్పుగా పరిణమిస్తుంది. అందుకే ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ వేదికలు తక్షణమే స్పందించి దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలి. ప్రస్తుత ప్రపంచం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్న వ్యవస్థ. ఒక మూలలో జరిగే చిన్న అలజడి కూడా ఇతర ఖండాలపై ప్రభావాన్ని చూపుతుంది. శాంతి, సహకారం మాత్రమే స్థిరమైన అభివృద్ధికి దారి తీస్తాయి. వినాశకరమైన యుద్ధాల వల్ల కలిగే నష్టాలను చరిత్ర ఇప్పటికే చూపించింది. ప్రపంచ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలను పక్కన పెట్టి మానవాళి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అడుగులు వేయాలి. ఇరాన్--ఇజ్రాయిల్ మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోకపోతే అది ఊహించని ప్రపంచ సంక్షోభానికి కారణమవుతుంది. ఈ ఉద్రిక్తతలను ప్రాథమిక దశలోనే అదుపు చేయడం ద్వారా మాత్రమే మూడో ప్రపంచ యుద్ధం ముప్పును తప్పించడం సాధ్యమవుతుంది. దేశాల మధ్య దౌత్య సంబంధాలు పునరుద్ధరించడం, పరస్పర నమ్మకాన్ని పెంపొందించుకోవడం తక్షణ అవసరంగా కనిపిస్తోంది. శతాబ్దాల నాటి పగలను పక్కన పెట్టి శాంతి స్థాపన దిశగా సాగడం ద్వారానే రేపటి తరాలకు భద్రమైన ప్రపంచాన్ని అందించగలం. నేడు ప్రపంచ దేశాలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. మధ్యప్రాచ్య ప్రాంతంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు కేవలం రెండు దేశాల మధ్య సాగే ప్రాంతీయ పోరాటంగా కాకుండా మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే సంకేతాలుగా కనిపిస్తున్నాయని అంతర్జాతీయ రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. దశాబ్దాలుగా ఈ రెండు దేశాల మధ్య కొనసాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం ఇప్పుడు ప్రత్యక్ష దాడుల రూపం దాల్చడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ఇరాన్ ప్రయోగించిన వందలాది క్షిపణులు, డ్రోన్లు, దానికి ప్రతిగా ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడులు ఈ ఉద్రిక్తతలను మునుపెన్నడూ లేనంత స్థాయికి తీసుకెళ్లాయి. గతంలో నీడ యుద్ధంగా సాగిన ఈ పోరాటం ఇప్పుడు బహిరంగంగా మారడం వల్ల ఏ క్షణానైనా భారీ యుద్ధం సంభవించే అవకాశం కనిపిస్తోంది. ఈ ఘర్షణ వెనుక ప్రధానంగా భౌగోళిక రాజకీయ ప్రయోజనాలు, మతపరమైన సిద్ధాంతాలు బలంగా ఉన్నాయి. ఇజ్రాయిల్ ఉనికిని ఇరాన్ గుర్తింపకపోవడం, అదే సమయంలో ఇరాన్ అణు కార్యక్రమం తమ దేశ భద్రతకు పెనుముప్పు అని ఇజ్రాయిల్ భావించడం ఈ వివాదానికి మూలకారణాలుగా ఉన్నాయి. ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా, హమాస్, హౌతీ వంటి సంస్థలు ఇజ్రాయిల్ సరిహద్దుల్లో నిరంతరం దాడులకు దిగడం వల్ల ఉద్రిక్తతలు మరింత పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్ తన ఆత్మరక్షణ కోసం తీసుకునే చర్యలు ఇరాన్ నేరుగా యుద్ధంలోకి దిగేలా చేస్తున్నాయి. లెబనాన్, సిరియా వంటి పొరుగు దేశాలు కూడా ఈ ఘర్షణలో భాగస్వాములు కావడంతో సమస్య జటిలమవుతోంది. అంతర్జాతీయ శక్తుల జోక్యం ఈ వివాదాన్ని ప్రపంచ యుద్ధం వైపు నడిపించే ప్రమాదం ఉంది. ఇజ్రాయిల్‌కు అమెరికా, పశ్చిమ దేశాలు గట్టి మద్దతును ప్రకటిస్తున్నాయి. మరోవైపు ఇరాన్‌కు రష్యా, చైనా వంటి దేశాల పరోక్ష సహకారం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ అగ్రరాజ్యాలు తమ ప్రయోజనాల కోసం ఈ ఘర్షణలో భాగస్వాములైనట్లయితే అది ప్రపంచ వ్యాప్త యుద్ధానికి నాంది అవుతుంది. గతంలో జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు కూడా చిన్న ప్రాంతీయ వివాదాల నుంచే మొదలయ్యాయనే చారిత్రక సత్యాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. అగ్రరాజ్యాల ఆయుధ సరఫరా, సైనిక సమీకరణలు ఈ ప్రాంతాన్ని మందుపాతరలా మార్చివేశాయి. ఆర్థిక కోణంలో చూస్తే మధ్యప్రాచ్యం ప్రపంచ ఇంధన అవసరాలకు కీలకమైన ప్రాంతం. పర్షియన్ గల్ఫ్, హోర్ముజ్ జలసంధి వంటి మార్గాల ద్వారానే ప్రపంచవ్యాప్త చమురు రవాణా జరుగుతుంది. ఈ ప్రాంతంలో యుద్ధం తీవ్రమైతే చమురు సరఫరా నిలిచిపోయి అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతాయి. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చడమే కాకుండా ప్రతి దేశంపై తీవ్రమైన ద్రవ్యోల్బణ ప్రభావాన్ని చూపిస్తుంది. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధం వల్ల దెబ్బతిన్న ప్రపంచ సరఫరా గొలుసు ఈ కొత్త సంక్షోభం వల్ల మరింత క్షీణించే అవకాశం ఉంది. రవాణా ఖర్చులు పెరగడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోతాయి. ఆధునిక యుద్ధ తంత్రంలో సాంకేతికత, అణ్వాయుధాల పాత్ర పెరగడం వల్ల ఈ ఘర్షణ మరింత భయంకరంగా మారవచ్చు. ఇరాన్ వద్ద ఉన్న అత్యాధునిక క్షిపణి వ్యవస్థలు, ఇజ్రాయిల్ వద్ద ఉన్న పటిష్టమైన రక్షణ కవచాలు యుద్ధ తీవ్రతను పెంచుతున్నాయి. సైబర్ దాడులు, అంతరిక్ష సాంకేతికత వినియోగం వంటివి కూడా ఈ పోరాటంలో కీలకంగా మారుతున్నాయి. ఒకవేళ ఈ ఘర్షణ అదుపు తప్పి అణ్వాయుధ ప్రయోగానికి దారితీస్తే అది మానవజాతి మనుగడకే ముప్పుగా పరిణమిస్తుంది. అందుకే ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ వేదికలు తక్షణమే స్పందించి దౌత్యపరమైన చర్చల ద్వారా సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలి. ప్రస్తుత ప్రపంచం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్న వ్యవస్థ. ఒక మూలలో జరిగే చిన్న అలజడి కూడా ఇతర ఖండాలపై ప్రభావాన్ని చూపుతుంది. శాంతి, సహకారం మాత్రమే స్థిరమైన అభివృద్ధికి దారి తీస్తాయి. వినాశకరమైన యుద్ధాల వల్ల కలిగే నష్టాలను చరిత్ర ఇప్పటికే చూపించింది. ప్రపంచ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాలను పక్కన పెట్టి మానవాళి శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అడుగులు వేయాలి. ఇరాన్--ఇజ్రాయిల్ మధ్య ఉన్న విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోకపోతే అది ఊహించని ప్రపంచ సంక్షోభానికి కారణమవుతుంది. ఈ ఉద్రిక్తతలను ప్రాథమిక దశలోనే అదుపు చేయడం ద్వారా మాత్రమే మూడో ప్రపంచ యుద్ధం ముప్పును తప్పించడం సాధ్యమవుతుంది. దేశాల మధ్య దౌత్య సంబంధాలు పునరుద్ధరించడం, పరస్పర నమ్మకాన్ని పెంపొందించుకోవడం తక్షణ అవసరంగా కనిపిస్తోంది. శతాబ్దాల నాటి పగలను పక్కన పెట్టి శాంతి స్థాపన దిశగా సాగడం ద్వారానే రేపటి తరాలకు భద్రమైన ప్రపంచాన్ని అందించగలం.

# ఘనంగా ఆర్బిఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ఫ్యాక్టరీ సిబ్బంది



**విజేత తాండూరు :** తాండూర్ నియోజకవర్గంలో ఉన్న ఏకైక ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ అధినేత సీఈఓ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఫ్యాక్టరీ సిబ్బంది. కార్మికుల మధ్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ క్రమంలో ఫ్యాక్టరీ ఆవరణలో ఏర్పాటుచేసిన వేదికలో సిబ్బంది కార్మికులు కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు. విరివిరిగా సీఈఓ శ్రీనివాసరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిసి సంబరాలను నిర్వహించారు అనంతరం సీఈఓ శ్రీనివాస్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఫ్యాక్టరీ విజయానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి కార్మికులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఫ్యాక్టరీ అభివృద్ధికి ముందు ముందు కూడా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మొత్తం సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# వెంకటాపురం వైద్యశాలలో మెగా వైద్య శిబిరం

### అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు





**విజేత వెంకటాపురం. నూగురు :** వెంకటాపురం మండలంలో ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏదిరా వెంకటాపురం మండలం గ్రామాలలో ప్రజలకు మెగా ఉచిత వైద్య శిబిరం వెంకటాపురం వైద్యశాల నందు స్పెషలిస్ట్. వైద్య నిపుణులు ప్రసూతి మరియు స్త్రీలు రోగాల వైద్యుడు చిన్నపిల్లల వైద్యుడు ఎముకలు మరియు కీళ్ల వైద్యుడు కంటి వైద్యుడు. డెంటల్ వైద్యుడు జనరల్ మెడిసిన్ వైద్యుడు మరియు రక్త పోటు. మధుమేహం వంటి దీర్ఘకాల వ్యాధులకు ఉన్నవారిని వివిధ విభా గాలకు చెందిన వైద్య నిపుణులతో ప్రత్యేక వైద్య శిబిరం మంగళవారం రోజున పరీక్షించుకున్న వారి సంఖ్య 335 రిఫరల్ పంపించినది 41 మందికి పరీక్షలు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వైస్ సర్పంచి పంచాయతీ సెక్రెటరీ వెంకటాపురం వైద్యశాల వైద్యాధికారి రిజిస్టర్. వైద్యాధికారి భాస్కర్, పి హెచ్ ఎన్ ఏకమ్మహెచ్ వి. రామలక్ష్మి హెచ్ ఇ ఓ. కోటిరెడ్డి. హెల్త్ అసిస్టెంట్ ఏఎన్ఎంమరియు ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఘనంగా ఎమ్మెల్యే సోదరుడుని జన్మదిన వేడుకలు

### తమ్ముడికి శుభాకాక్షలు తెలిపిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి







విజేత తాండూరు : తాండూరు కాంగ్రెస్ నాయకులు ఆర్బీఓఎల్ సీఈఓ ఎమ్మెల్యే సోదరుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంగళవారం తాండూరు పట్టణంలో అన్నదమ్ముల అనుబంధం వెల్లివిరిసింది. శ్రీనివాస్ రెడ్డి నివాసంలో ఆయన జన్మదిన వేడుకలకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యారు. జన్మదినం సందర్భంగా తమ్ముడు శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శాలువా, పూలమాలతో సత్కరించారు. దగ్గరుండి కేక్ కట్ చేయించారు.కేక్ తినిపించి జన్మదిన శుభాకంక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో పాటు శ్రీనివాస్ రెడ్డి, మరో సోదరుడు సత్యానారయణరెడ్డిలు ముగ్గురు కలిసి ఆలింగం చేసుకుని అనుబంధాన్ని చాటుకున్నారు. ఈ దృశ్యాలతో నేతలు, అభిమానులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

**తాండూరు నియోజకవర్గంలో పలు**

కాంగ్రెస్ నాయకులు, శుభాకాంక్షలు వెల్లువ శ్రీనివాస్ రెడ్డి నివాసంలో జన్మదిన వేడుకల హంగామా ఆర్ధరాత్రి నుంచి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి వరకు కనిపించింది. తాండూరు నియోజకవర్గంతో పాటు పరిగి ప్రాంతానికి చెందిన ఆప్తులు, అభిమానులు, నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువలా తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా తాండూరుకు చెందిన ప్రముఖ వ్యాపారి కల్వ రాధాకృష్ణ, సీనీయర్ జర్నలిస్టు శెట్టి రవి శంకర్, టీజేఎస్ నాయకులు సోమశేఖర్ తదితరులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా పార్టీ నేతలు, యువకులు, అభిమానులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేరుతో రూపొందించిన వీడియో సాంగ్‌ను అర్ధరాత్రి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పట్లోళ్ల నీరజ బాల్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాస్ రెడ్డి, ఆర్బీఓఎల్ ఎండీ బుయ్యని సరళా రెడ్డి దంపతులను గజమాలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు.

# వాఘాపూర్--కొలంగూడా పనులు త్వరగా పూర్తి చేయాలి: భూపెల్లి శ్రీధర్





ADILABAD DISTRICT CONGRESS COMMITTEE

ADILABAD DISTRICT CONGRESS OFFICE - 504 001

DCC Working President

INWARD

**విజేత,ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో నూతనంగా నియమితులైన ఆదివాసీ పీవీటీజీ ఏపీఓ ఆత్రం భాస్కర్‌ను జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, ఎన్ఎస్‌యూఐ మావల మండల అధ్యక్షుడు మర్సకొల గౌతమ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వాఘాపూర్ నుంచి కొలంగూడా వరకు మంజూరు అయిన పనులు కాంట్రాక్టర్ మరణంతో నిలిచిపోయాయని తెలిపారు. ఆ పనులను మళ్లీ రీటెండర్ వేసి త్వరగా పూర్తి చేయాలని ఏపీఓ ఆత్రం భాస్కర్‌ను వారు కోరారు. అలాగే మావల మండలంలోని వాఘాపూర్, కొలంగూడా ప్రాంతాల్లోని కొలం గిరిజనులు, కొంరం భీమ్ కాలనీ ఆదివాసుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆయుధం విద్య

### పార్డ్ అధ్యక్షులు వెంకటేష్.



**విజేత గోపాలపురం :** మనిషి విద్య ద్వారా మాత్రమే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం మండల శాఖ అధ్యక్షులు దొడ్డి గర్ల వెంకటేష్ అన్నారు. ఈ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలు రాసి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని మంగళవారం సాయంత్రం అందజేశారు. స్థానిక బీసీ కాలనీలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వెంకటేష్ మాట్లాడారు. విద్యార్థినీ విద్యార్థులు విద్యపై దృష్టి పెట్టి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. అజ్ఞానం అనే అంధకారాన్ని విద్యనే జ్ఞాన వెలుగు ద్వారా తొలగించవచ్చు అన్నారు. పార్డ్ సంస్థ కార్యదర్శి చింతలపూడి భాస్కరరావు మాట్లాడుతూ పేదరికం విద్యకు ఆటంకం కాదన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన కడుపేదలు నాణ్యమైన విద్యను అభ్యసించి నేడు ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారన్నారు. అటువంటివారిని యువత ఆదర్శంగా తీసుకొని నాణ్యమైన విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. కోశాధికారి ఎం కొండలరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం ఎన్నో విద్యా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టుతున్నదని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాత ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మారుమూల గ్రామాల్లో విద్యాభివృద్ధిలో భాగంగా బడి తరువాత పిల్లలకు ట్యూషన్లు, ఉచిత మెగా వైద్య శిబిరాలు, వివిధ రకాల బాధితులకు వస్తు ఆర్థిక సహాయం, ప్రమాదాల వారిని పడిన వారికి అంబులెన్స్ ఉచిత వాహన సౌకర్యం తదితర కార్యక్రమాల చేపడుతున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని సంస్థ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు వింజమూరి సుబ్బారావు, రేవుల గడ్డ రత్న భాస్కర్, పాముల తిరుపతయ్య, ఆర్ఎంపి వైద్యులు శ్రీనివాస్, కొండె సుబ్బారావు, జేమ్స్, డీలర్ ఏడుకొండలు, రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాదులు వృత్తి నైపుణ్యం పెంచుకోవాలి

### హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ దోనాడ రమేష్




**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:** న్యాయవాదులు తమ వృత్తిలో నైపుణ్యం పెంచుకొని కక్షిదా రులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తి, పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి దోనాడ రమేష్ సూచించారు. తాడేపల్లి గూడెం కోర్టు భవనాల సముదా యంలో సౌకర్యాలు కల్పించా మని, అందుకు అనుగుణంగా న్యాయ సిబ్బంది పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించే వీలున్న కేసులను గుర్తించి కక్షి దారుల కు అవగాహన కల్పించాలని, అందుకు న్యాయవాదులు ప్రత్యేకంగా కృషి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దోనాడి రమేష్, జస్టిస్ నైనాల జయసూర్య, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి లు మంగళవారం తాడేపల్లిగూడెంలో పర్యటిం చారు. 11 వ అదనపు జిల్లా కోర్టు, ఇతర కోర్టుల భవన సముదాయం ప్రధాన ప్రవేశ ద్వారాన్ని ప్రారంభించారు. అనంతరం బార్ అసోసియేషన్ భవనం పై అంతస్తును ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి ఎస్.శ్రీదేవి, 11 వ అదనపు జిల్లా జడ్జి షేక్ సికిందర్ బాషా, ఫస్ట్ అడిషనల్ సివిల్ జడ్జ్ లలిత దేవి, సెకండ్ అడిషనల్ సివిల్ జడ్జి అన్నామని, సీనియర్ సివిల్ జడ్జి కే.మాధవి, జూనియర్ సివిల్ జడ్జి ఎస్.సూర్య కిరణ్ శ్రీ పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు శిరిగినీడి విజయకృష్ణ అధ్యక్షత వహించారు.ప్రధాన కార్యదర్శి పెదగాడి భూపాల్ స్వాగతం పలికారు. ఉపాధ్యక్షులు తోట మురళీకృష్ణ, కోశాధికారి ఈడా ఫరోద్ బాబు, స్పోర్ట్స్ సెక్రటరీ పి.వి.భద్రుడు, న్యాయవదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కట్టడి పేరుతో బలవంతపు లేఖలా..

### ఎంజేపీ హాస్టల్ ఉపాధ్యాయుల నిర్వాకం

### కట్టుబాట్ల పేరుతో తల్లితండ్రులపై ఒత్తిడి



**విజేత చెన్నూరు :** కట్టుబాట్ల పేరుతో మహాత్మా జ్యోతిభా పూలే ప్రభుత్వ హాస్టల్ ఉపాధ్యాయులు మంగళవారం రోజున చేసిన ఓ నిర్వాకం స్థానికంగా విమర్శలకు తావిస్తోంది. హాస్టలులో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం సంబవించినా పూర్తి భాధ్యత తల్లిదండ్రులదే అంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులపై లేఖలు రాసివ్వాలని ఉపాధ్యాయులు ఒత్తిడి తీసుకువచ్చినట్లు భాదితులు ఆరోపించారు. కనీస వసతులు లేకుండా ప్రమాదకరంగా ఉన్న హాస్టలు భవనంలో ఎలాంటి ప్రమాదం జరిగినా తల్లిదండ్రులదే పూర్తి భాధ్యతని, ఆటలు ఆడుకోవడానికి పిల్లలు వెళ్ళినప్పుడు గానీ బయటకు వెళ్ళినప్పుడు గానీ పక్కనే ఉన్న రోడ్డుపై ఏదైనా ప్రమాదం జరిగినా తల్లిదండ్రులదే భాధ్యత అన్నట్లుగా పాఠశాల ఉపాధ్యాయులు లేఖ రాసి ఇవ్వమన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. దీనిని వ్యతిరేకిస్తూ హాస్టలు ఎదుట తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించడంతో ఉపాధ్యాయులు వెనక్కి తగ్గారని, ప్రభుత్వ హాస్టలు నిర్వహణకు అనుకూలంగా లేని భవనంలో హాస్టలు నిర్వహించడం అధికారుల అలసత్వమేనని ఇప్పటికైనా హాస్టలు నిర్వహణను అనుకూలమైన భవనంలోకి మార్చి విద్యార్థులకు రక్షణ కల్పించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన బీజేపీ కౌన్సిలర్లు

### తమ వార్డుల అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి





**విజేత తాండూరు :** తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఆయన నివాసంలో మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి కలిశారు. ఈ సందర్భంగా నాగారం మల్లేశం, అంతారం కిరణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డిలు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యేతో పలు విషయాలపై చర్చించారు. తాండూరు పట్టణంలోని తమ వార్డుల అభివృద్ధికి సహకరించాలని కోరారు. మౌళిక సదుపాయాలు కల్పించడంతో పాటు రోడ్లు, డ్రైన్లు వంటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు కౌన్సిలర్ నాగారం మల్లేశం తెలిపారు.

## బంగారం, వెండి కాదు.. ఇప్పుడు దీనిదే హవా.. ఆ దెబ్బకు 4 ఏళ్ల రికార్డులు బద్దలు..



ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతల కారణంగా కీలకమైన సరఫరా మార్గాలు మూతపడటంతో అంతర్జాతీయ మార్కెట్లో అల్యూమినియం ధరలు గత నాలుగేళ్ల గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. ఒకవైపు బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పడుతుంటే, పరిశ్రమలకు కీలకమైన ఈ సిల్వర్ మెటల్ మాత్రం ఆకాశమే హద్దుగా దూసుకుపోతోంది. అసలు ఈ ధరల పెరుగుదలకు కారణాలేంటి? భారత మార్కెట్‌పై దీని ప్రభావం ఎలా ఉండబోతోంది? పశ్చిమాసియాలో ముదురుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ కమోడిటీ మార్కెట్లను కుదిపేస్తున్నాయి. ముఖ్యంగా పారిశ్రామిక లోహమైన అల్యూమినియం ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. సరఫరా గొలుసులో అంతరాయం ఏర్పడుతుందనే భయాందోళనల మధ్య, సోమవారం అల్యూమినియం ధరలు గత నాలుగు ఏళ్లలో ఎన్నడూ లేనంత గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో అల్యూమినియం ధరల జోరు మామూలుగా లేదు.

లండన్ మెటల్ ఎక్స్ఛేంజ్: మూడు నెలల బెంచ్‌మార్క్ అల్యూమినియం ధర టన్నుకు 3,544 డాలర్లను తాకింది. ఇది మార్చి 2022 తర్వాత అత్యధికం.

షాంఘై ఫ్యూచర్స్ ఎక్స్ఛేంజ్: ఇక్కడ ధరలు 3.29శాతం పెరిగి 25,310 యువాన్లకు (3,658 డాలర్లకు) చేరుకున్నాయి.

భారత మార్కెట్: మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో కిలో అల్యూమినియం ధర 3శాతం పెరిగి రూ.350.90 వద్ద ట్రేడ్ అవుతోంది.

### ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు

ప్రపంచ అల్యూమినియం ఉత్పత్తిలో సుమారు 9శాతం వాటా కలిగిన కీలకమైన గల్ఫ్ జలమార్గం హార్ముజ్ జలసంధి ద్వారా రవాణాకు అంతరాయం కలగడం ప్రధాన కారణం. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ వాతావరణం ఈ మార్గాన్ని ప్రమాదంలో పడేసింది. ఖతార్‌కు చెందిన ఖతాలమ్ స్మెల్టర్ తన ఉత్పత్తిని తగ్గించడం, అలాగే అల్యూమినియం బహ్రెయిన్ షిప్‌మెంట్‌లపై ఫోర్స్ మేజర్ ప్రకటించడంతో మార్కెట్ ఒక్కసారిగా వేడెక్కింది. అల్యూమినియం తయారీకి భారీగా విద్యుత్ అవసరం. యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో అంతరాయం కలిగితే, స్మెల్టర్ల పనితీరు దెబ్బతింటుందనే ఆందోళన నెలకొంది.

### బంగారం, వెండి ధరల్లో భిన్నమైన ధోరణి

సాధారణంగా యుద్ధ సమయాల్లో బంగారం ధరలు పెరుగుతాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో డాలర్ బలంగా ఉండటంతో బులియన్ మార్కెట్ ఒత్తిడికి లోనైంది. బంగారం, వెండి ధరలు దాదాపు 3.5శాతం వరకు పతనమవ్వడం గమనార్హం. ప్రస్తుతం వీజశలో బంగారం ధర రూ.1.61 లక్షల కంటే తక్కువకు పడిపోయింది.

### మున్ముందు ధరలు ఎలా ఉండవచ్చు?

కోటక్ సెక్యూరిటీస్ నిపుణుడు అనింద్య బెనర్జీ అభిప్రాయం ప్రకారం.. మధ్యప్రాచ్యం ఏటా 65 లక్షల టన్నుల అల్యూమినియంను ఉత్పత్తి చేస్తుంది. సరఫరా గొలుసులో ఇబ్బందులు కొనసాగితే ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో అల్యూమినియం ధర టన్నుకు 3,800 డాలర్ల నుండి 4,000 డాలర్ల వరకు చేరే అవకాశం ఉంది అని ×చీ+ కమోడిటీ స్ట్రాటజిస్ట్ ఎవా మాంథే అంచనా వేశారు. నిర్మాణ రంగం, ప్యాకేజింగ్, ఆటోమొబైల్ పరిశ్రమల్లో అల్యూమినియం వాడకం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఈ ధరల పెరుగుదల ఆయా రంగాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

## ఎన్ని సంవత్సరాలు రెంట్‌కి ఉంటే.. అద్దె ఇల్లు సొంతమవుతుంది.? ఎవ్వరికీ తెలియని నిజం




అద్దెకున్న వ్యక్తులు 12 సంవత్సరాలకు పైగా అద్దె చెల్లిస్తే ఆస్తికి యజమానులుగా మారతారనేది ఒక అపోహ. అయితే, భారతీయ చట్టాల ప్రకారం, అద్దెదారుడు అద్దె చెల్లిస్తూనే ఉంటే శాశ్వత అద్దెదారుడిగా మారతారే తప్ప, ఆస్తి యాజమాని టైటిల్ డీడ్ ద్వారా మాత్రమే బదిలీ అవుతుంది. యజమాని ఆస్తి పన్ను చెల్లింపుదారుగా కొనసాగుతాడు. అద్దెకున్న వ్యక్తులు ఆస్తికి పూర్తి యజమానిగా మారగలడా? అనే ప్రశ్న అనేక మందిలో గందరగోళాన్ని సృష్టిస్తుంది. అద్దెదారులు, యజమానుల మధ్య ఆస్తి హక్కులు, బాధ్యతలు, ముఖ్యంగా దీర్ఘకాలిక అద్దెకు సంబంధించిన చట్టపరమైన అంశాలను ఇప్పుడు తెలుసుకుందామా.. అద్దెదారుడు 12 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం అద్దె చెల్లిస్తూ ఉంటే, ఆ ఆస్తి అతనికి సొంతం అవుతుందనే ఒక అపోహ ఉంది. అయితే, వాస్తవ చట్టపరమైన స్థితిని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

### అద్దెదారుడి పట్ల యజమానుల తీరు, అద్దెదారుడి సమస్యలు:

అద్దె ఇళ్లల్లో నివసించేవారు అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. ఉదాహరణకు, 25 సంవత్సరాలకు లీజుకు ఇచ్చిన షాపులను, గడువు ముగియకముందే మూడు రోజుల్లో ఖాళీ చేయమని ఆదేశించారు. జిమ్ వంటివి దశాబ్దాలుగా అద్దెకు నడుస్తున్నప్పటికీ, కొత్త యజమానులు ఖాళీ చేయమంటే తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. దీర్ఘకాలం ఒకేచోట వ్యాపారం చేయడం వల్ల ఏర్పడిన కస్టమర్ బేస్, సెటిల్మెంట్ వదిలి వెళ్లడం అద్దెదారులకు కష్టతరం. యజమానులు రెంట్ పెంచడం లేదా సమస్యలు సృష్టించడం ద్వారా వారిని ఖాళీ చేయించే ప్రయత్నాలు చేస్తుంటారు.

### యజమానుల సమస్యలు, 12 సంవత్సరాల నిబంధన:

అద్దెదారులకు సమస్యలు ఉన్నట్టే, యజమానులకు కూడా కొన్ని సవాళ్లు ఉంటాయి. కొందరు అద్దెదారులు దీర్ఘకాలం ఒక ఆస్తిలో నివసిస్తున్నప్పుడు, "12 ఏళ్లు దాటితే ఇది నాదే" అని వాదిస్తారు. దీనికి ఢిల్లీలోని కరోల్ బాగ్ ఉదాహరణ. అక్కడ ఒక ఆస్తిని 150 రూపాయల అద్దెకు తీసుకుని 50 సంవత్సరాలుగా ఖాళీ చేయకుండా ఉన్న సందర్భం ఉంది. హైదరాబాదులోని ఓల్డ్ సిటీలో వక్ఫ్ బోర్డు ఆస్తుల్లో కొందరు నెలకి ఐదు రూపాయల అద్దె కడుతూ 50 ఏళ్లుగా ఉంటున్నారు. ఇక్కడ కీలకమైన అంశం ఏమిటంటే, 12 సంవత్సరాల నిబంధన అద్దెదారుకు ఆస్తిపై యాజమాని హక్కులను కల్పించదు. చట్టం దృష్టిలో, మీరు "శాశ్వత అద్దెదారు"గా మాత్రమే ఉంటారు.

### చట్టపరమైన వివరణ -- యాజమాని ఎం. శాశ్వత అద్దె:

భారతీయ చట్టం ప్రకారం, 12 సంవత్సరాలకు పైగా అద్దె చెల్లించినప్పటికీ, అద్దెదారు ఆస్తికి యజమానిగా మారడు. యజమానిని టైటిల్ డీడ్ ద్వారా నిర్ణయిస్తారు. ప్రాపర్టీ టాక్స్ ఎప్పుడూ ఆస్తి యజమాని పేరు మీదే ఉంటుంది. యజమానే దానిని చెల్లిస్తాడు. అద్దెదారుడు తన పేరు మీద ప్రాపర్టీ టాక్స్ రసీదు తెచ్చుకున్నా లేదా ఇతర బిల్లులను(ఎలక్ట్రిసిటీ, వాటర్) తన పేరు మీద మార్చుకున్నా, అది అతనికి టైటిల్ డీడ్ హక్కును ఇవ్వదు. యజమానిగా కావాలంటే, సదరు యజమాని ఆస్తిని అమ్మడానికి అంగీకరించాలి. అందుకు సంబంధించిన చట్టపరమైన పత్రాలు(అగ్రిమెంట్ ఆఫ్ సేల్, మనీ రిసీప్ట్) ఉండాలి. ఒక తెల్ల కాగితంపై యజమాని సంతకం తీసుకుని, దానిని అమ్మకం ఒప్పందంగా, డబ్బు అందుకున్న రసీదుగా చూపిస్తే తప్ప, కేవలం అద్దె చెల్లింపు ద్వారా ఆస్తి యజమాని కాలేరు. అందువల్ల, 12 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం అద్దెకు నివసించడం వల్ల ఒక వ్యక్తి "శాశ్వత అద్దెదారు"గా మారతాడే తప్ప, ఆస్తికి పూర్తి యజమానిగా మారడు. యజమాని ఆస్తిని ఖాళీ చేయించాలంటే, చట్టపరమైన ప్రక్రియను పాటించాలి, కొన్నిసార్లు అద్దెదారుకు నష్టపరిహారం చెల్లించాల్సి వస్తుంది.

## తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.. మార్చి 11 నుంచి పరుగులు.. ఈ రూట్ ఫిక్స్..




తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఏపీ, తెలంగాణలో మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. మార్చి 11న ఈ రైలు ప్రారంభం కానుందని సమాచారం. ఇంకా అధికారికంగా ప్రకటన రానప్పటికీ.. దాదాపు ఆ రోజు నుంచి ప్రారంభం కానుందని తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల ప్రజలకు రైల్వేశాఖ శుభవార్త అందించింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల గుండా పలు అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు సర్వీసులు అందిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికులకు మెరుగైన ప్రయాణం సౌకర్యం అందించేందుకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను నడపాలని రైల్వేశాఖ నిర్ణయం తీసుకుంది. ఈ రైలు త్వరలోనే ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. తెలంగాణ, ఏపీ మీదుగా తమిళనాడుకు ఇది వెళ్తుంది. దీని వల్ల సరమైన రైలు కనెక్టివిటీ ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైలు గురించి మరిన్ని వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఈ స్టేషన్ల మధ్య ప్రయాణం

త్వరలో తెలుగు రాష్ట్రాలకు కొత్త అమృత్ భారత్ రైలు రానుంది. నాగర్ కోయిల్-చర్లపల్లి మధ్య ఈ రైలును ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ రైల్లో సూపర్ క్లాస్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి. దూర ప్రయాణికులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ట్రైన్ ప్రవేశపెడుతున్నారు. మూడు రాష్ట్రాలను ఈ రైలు కలుపుతుంది. దీంతో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కేరళ ప్రజలకు మెరుగైన రైల్వే కనెక్టివిటీ లభించనుంది. త్వరలోనే ఈ రైలు ప్రారంభం కానుండగా.. షెడ్యూల్, స్టాప్ వివరాలు ప్రారంభం తేదీకి ముందు ప్రకటించనున్నారు. తమిళనాడు, ఏపీ, తెలంగాణ మధ్య ప్రయాణించేవారికి సులభతర ప్రయాణాన్ని అందిస్తుందని రైల్వేశాఖ స్పష్టం చేసింది. ఇక చర్లపల్లి నుంచి రైలు కనెక్టివిటీని పంచనుంది.

### మార్చి 11న ప్రారంభం

మార్చి 11న ఈ రైలును ప్రారంభించనున్నారని తెలుస్తోంది. చర్లపల్లి నుంచి బయల్దేరే ఈ రైలు... నల్లగొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, రేణిగుంట మీదుగా తమిళనాడులోకి ప్రవేశిస్తుంది. కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈ రోడ్, కోయంబత్తూర్, పాలక్కాడ్, ఎర్నాకులం, కొట్టాయం, కొల్లాం మీదుగా తమిళనాడుకు చేరుకుంటుంది. 1500 కిలోమీటర్ల మేర ప్రయాణించే ఈ రైలు.. 30 గంటల్లో గమ్యస్థానానికి చేరుకుంటుంది. ఇక ఈ రైలులో బయో టాయిలెట్లు, సీసీటీవీ కెమెరాలు, ఛార్జింగ్ పాయింట్లు వంటి సౌకర్యాలు ఉంటాయి. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు ఇది మంచి అవకాశంగా చెప్పవచ్చు. ప్రస్తుతం హైదరాబాద్ నుంచి ముజఫర్‌పూర్, తిరువనంతపురం మధ్య అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌లు నడుస్తున్నాయి. ఇది కూడా అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి మూడు రైళ్లు వెళ్లినట్లు అవుతుంది. సామాన్యుల కోసం ఈ రైళ్లను తీసుకొస్తున్నారు. నాన్ ఏసీ ప్రయాణికుల కోసం వీటిని ప్రవేశపెడుతున్నారు. తక్కువ ధరలో బెస్ట్ జర్నీ వీటిల్లో చేయవచ్చు. దీంతో ఈ రైళ్లకు డిమాండ్ ఎక్కవగా ఉంటుంది.

## దేవుడా.. బంగారం అంత పెరుగుతుందా.. నోస్ట్రాడమస్ జోస్యంతో ప్రపంచం షాక్..



ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తోంది. ఇలాంటి అనిశ్చిత సమయాల్లో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం, వెండి ధరలు ఊహించని విధంగా తగ్గుముఖం పట్టాయి. అటు నోస్ట్రాడమస్ ప్రవచనాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంటే, ఇటు మార్కెట్ నిపుణులు మాత్రం భిన్నమైన విశ్లేషణలు చేస్తున్నారు.అసలు బంగారం ధరలు మళ్లీ ఎప్పుడు పుంజుకుంటాయి..? పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేస్తుంది. ఇజ్రాయెల్, ఇరాన్, లెబనాన్ మధ్య దాడులు తీవ్రతరమవ్వడం, హార్ముజ్ జలసంధి మూసివేత వంటి పరిణామాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఒత్తిడిలోకి నెట్టాయి. సాధారణంగా యుద్ధం ఉంటే బంగారం ధరలు పెరుగుతాయి. కానీ ప్రస్తుతం మార్కెట్లో సీన్ రివర్స్ అవుతోంది. బంగారం, వెండి ధరలు తగ్గుతున్నాయి. ఈ క్రమంలోనే ఫ్రెంచ్ జ్యోతిష్కుడు నోస్ట్రాడమస్ అంచనాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నోస్ట్రాడమస్ తన ప్రవచనాల్లో ఏడు నెలల యుద్ధం, రాత్రిపూట దాడుల గురించి ప్రస్తావించారు. వీటిని విశ్లేషకులు ఆధునిక డ్రోన్ దాడులకు, ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధానికి సంకేతంగా భావిస్తున్నారు. యుద్ధం కారణంగా బంగారం ధరలు విపరీతంగా పెరుగుతాయని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. 2026 నాటికి తులం బంగారం ధర రూ.4.5 లక్షలకు చేరుకోవచ్చని ఆయన అంచనా వేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇవి కేవలం ఊహాజనిత ప్రవచనాలు మాత్రమేనని, వీటికి మార్కెట్ నిర్ధారణ లేదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### మార్కెట్లో ప్రస్తుత పరిస్థితి

యుద్ధం ఉన్నప్పటికీ, సురక్షితమైన ఆస్తులుగా భావించే బంగారం, వెండి ధరలు ప్రస్తుతం కొత్త లాభాలను అందుకోలేక ఇబ్బంది పడుతున్నాయి. వీజశ మార్కెట్లో బంగారం ధర దాదాపు 1శాతం తగ్గి రూ.1,59,400 కనిష్ట స్థాయికి చేరింది. ఏప్రిల్ 2026 నాటి రికార్డు గరిష్టం నుండి చూస్తే దాదాపు 18శాతం తగ్గింది. కిలో వెండి ధర రూ.2.60 లక్షల వద్ద ట్రేడవుతోంది. ఇది 2026 ఆరంభంలో ఉన్న గరిష్ట స్థాయి నుండి 41శాతం పడిపోవడం గమనార్హం. స్పాట్ గోల్డ్ ఔన్సుకు 5,100 డాలర్ల కంటే తక్కువకు, వెండి 84 డాలర్ల కంటే తక్కువకు పడిపోయాయి. అమెరికా డాలర్ బలోపేతం కావడమే దీనికి ప్రధాన కారణం.

### ధరలు ఎందుకు తగ్గుతున్నాయి?

యుద్ధ సమయంలో బంగారం పెరగాలి, కానీ అమెరికాలో ద్రవ్యోల్బణ భయాల వల్ల ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచుతుందనే అంచనాలు ఉన్నాయి. దీనివల్ల డాలర్ విలువ పెరిగి, పెట్టుబడిదారులు బంగారం వైపు కాకుండా డాలర్ వైపు మొగ్గు చూపుతున్నారు. రిద్దిసిద్ధి బులియన్స్, ఎన్రిచ్ మనీ నిపుణుల ప్రకారం.. దీర్ఘకాలంలో బంగారం, వెండి ఇప్పటికీ బలంగానే ఉన్నాయి. బంగారం 5,000 డాలర్ల వద్ద బలమైన సపోర్ట్ ఉంది. ఒకవేళ 5,400 -- 5,600 డాలర్ల స్థాయిని దాటితే మళ్లీ కొత్త రికార్డులను సృష్టించవచ్చు. ఇక వెండి వెండి 90-95 డాలర్ల పైన స్థిరంగా కొనసాగితే, మళ్లీ 110 డాలర్ల మార్కును తాకే అవకాశం ఉంది. యుద్ధ వాతావరణం, భౌగోళిక అనిశ్చితి ఉన్న నేపథ్యంలో, ప్రస్తుత తగ్గుదల కేవలం తాత్కాలికమేనని దీర్ఘకాలికంగా బంగారం తన విలువను నిలుపుకుంటుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే నోస్ట్రాడమస్ చెప్పినట్లు లక్షల రూపాయల ధర పెరుగుతుందా లేదా అనేది వేచి చూడాలి..

## మార్చి 31 డెడ్ లైన్.. ఆలోపు ఈ పని చేయకపోతే జరిమానా కట్టాల్సిందే..



కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి వాటిల్లో పెట్టుబడులు పెడుతున్నారా.. అయితే మార్చి 31లోపు మీరు ఖచ్చితంగా ఈ పని చేయల్సిందే. లేకపోతే అకౌంట్ ఇనాక్టివ్ అవ్వడంతో పాటు జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. అందుకే ఈ విషయాన్ని ముందే గమనించాలి. మీరు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ పెన్షన్ సిస్టమ్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల్లో పెట్టుబడులు పెడుతున్నారా..? అయితే మీకు బిగ్ అలర్ట్. మార్చి 31వ తేదీలోపు మీరు మినిమం డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. లేకపోతే మీ అకౌంట్ ఆటోమేటిక్‌గా ఇనాక్టివ్ అవుతుంది. దీంతో మార్చి 31లోపు తప్పకుండా చెల్లించండి. ఆ తర్వాత మీరు భారీగా జరిమానాలతో పాటు అకౌంట్ కూడా ఇనాక్టివ్ అవుతుంది. ఏయే స్కీమ్‌లో మినిమం డిపాజిట్ ఎంతవరకు చెల్లించాలి..? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### పీపీఎఫ్ స్కీమ్

పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. 18 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఎవరైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. బ్యాంకులు లేదా పోస్టాఫీసుల ద్వారా అకౌంట్ సులువుగా ఓపెన్ చేయవచ్చు. సంవత్సరానికి మినిమం రూ.500 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. లేకపోతే అకౌంట్‌ను ఇనాపరేటివ్‌గా పరిగణిస్తారు. అకౌంట్ ఆగిపోతే లోన్, విత్‌డ్రా సౌకర్యాలు ఆగిపోతాయి. ఒక్కసారి ఇనాక్టివ్ అయితే మళ్లీ యాక్టివ్ చేసుకునేందుకు ఏడాదికి రూ.50 పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది.

### సుకన్య సమృద్ధి యోజన

ఇక ఈ పెట్టుబడి అకౌంట్ ఉన్నవారు ప్రతీ ఆర్థిక సంవత్సరంలో రూ.250 తప్పనిసరిగా జమ చేయాలి. లేకపోతే రూ.50 జరిమానా పడుతుంది. అంటే రూ.300 చెల్లించాల్సి ఉంటుంది. ఆ తర్వాత అకౌంట్ మళ్లీ యాక్టివ్ అవుతుంది. అకౌంట్ ఇనాక్టివ్ అవ్వకుండా ఉండాలంటే ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి 31లోపు మినిమం అమౌంట్ జమ చేయండి

### నేషనల్ పెన్షన్ సిస్టమ్

ఇక నేషనల్ పెన్షన్ సిస్టమ్‌లో కనీసం ప్రతీ ఆర్థిక సంవత్సరంలో మినిమం డిపాజిట్ రూ. వెయ్యి జమ చేయాల్సి ఉంటుంది. మార్చి 31లోపు చేయకపోతే ఆ తర్వాత ఖాతా ఇనాక్టివ్ అవుతుంది. ఆ తర్వాత మళ్లీ యాక్టివేట్ చేసుకోవాలంటే రూ.100 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. ఇక మినిమం డిపాజిట్ వేయకపోతే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా నిలిచిపోతాయి. ఇక కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ఇతర బీమా పథకాలకు కూడా ఇవే రూల్స్ వర్తిస్తాయి. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాల్లో లక్షల మంది ఖాతాదారులుగా ఉన్నారు. వీటి ద్వారా లక్షల మందికి ఆర్థిక, ఆరోగ్య భద్రత లభిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు కావడంతో భద్రత ఉంటుందనే కారణంతో చాలామంది ఇన్వెస్ట్ చేస్తున్నారు. తక్కువ మొత్తంలో పెట్టుబడితో వీటిని కొనసాగించవచ్చు. గరిష్టంగా ఎంతవరకైనా వీటిల్లో డబ్బులు పొదపు చేసుకోవచ్చు. వీటిల్లో దీర్ఘకాలంలో ఆదాయం కూడా అధికంగా లభిస్తుంది.

## బంగారం ధరలు మరింత చౌక.. త్వరలో మరోసారి భారీ పతనం..! కారణం ఏంటంటే..?

బంగారం ధరలు గత వారం రోజులుగా కుప్పకూలుతూనే ఉన్నాయి. రోజురోజుకి పడిపోతూ కొనుగోలుచేసేవారికి ఊరట కల్గిస్తున్నాయి. అయితే గోల్డ్ రేట్లు రానున్న రోజుల్లో మరింత తగ్గిపోతాయనే వార్తలు వస్తున్నాయి. దీనికి పలు కారణాలు బలంగా వినిపిస్తున్నాయి. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. బంగారం, వెండి ధరలు గత కొద్ది రోజులుగా భారీగా పడిపోతూ వస్తోన్నాయి. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం, పశ్చిమాసియాలో దారుణ పరిస్థితుల క్రమంలో కూడా ఊహించని విధంగా పసిడి ధరలు తగ్గడం చాలామంది పెట్టుబడిదారులను ఆయోమయంలో పడేస్తోంది. సాధారణంగా యుద్ధ పరిస్థితుల క్రమంలో ధరలు పెరుగుతాయి. కానీ ఈ సారి సీన్ రివర్స్ అవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. యుద్ధ సమయాల్లో పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల్లోకి తన డబ్బులను తరలిస్తారు. దీని వల్ల పసిడి ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఈ సారి చమురు ధరలు పెరగడం, యుద్ధ ప్రభావం క్రమంలో కొంతమంది పెట్టుబడిదారులు బంగారం, వెండిని విక్రయించడానికి ప్రేరేపించాయి.

### లాభాల బుకింగ్

బంగారం ధరలు తగ్గడానికి లాభాల బుకింగ్ ఒక కారణంగా తెలుస్తోంది. ఇటీవల సంక్షోభం క్రమంలో బంగారం పెరగడం వల్ల చాలమంది పెట్టుబడిదారులు లాభాలు పొందారు. ఆ తర్వాత ముడి చమురు ధరలు పెరగడంపై స్టాక్ మార్కెట్లపై ఒత్తిడి పెరిగింది. దీంతో కొంతమంది ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల్లో కొంత భాగాన్ని విక్రయించి ఇతర చోట్ల నష్టాలను భర్తీ చేశారు. బంగారం ధరల తగ్గుదలకు ఇదొక కారణంగా చెప్పవచ్చు.

### డాలర్ బలపడటం

ఇక డాలర్ బలపడటం కూడా గోల్డ్ రేట్లు కుప్పకూలడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. డాలర్ పెరిగినప్పుడు ఇతర కరెన్సీలను ఉపయోగించే కొనుగోలుదారులకు పసిడి మరింత ఖరీదు అవుతుంది. ఇక యూఎస్ ట్రెజరీ రాబడి పెరగడం వల్ల బంగారం వంటి రాబడి లేని ఆస్తుల ఆకర్షణను తగ్గిస్తుంది. ఇక ద్రవ్యోల్బణం పెరుగుతున్న క్రమంలో ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లలో కొతను ఆలస్య చేస్తోందనే అంచనాలు మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. దీంతో పసిడి ధరలపై దీని ప్రభావం పడుతుంది.

సెంట్రల్ బ్యాంకుల సెంటిమెంట్



ఇక ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ బంగారు నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇది పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. మార్కెట్లలో ఒత్తిడి నెలకొన్నప్పుడు లిక్విడిటీని పెంచుకోవడానికి సెంట్రల్ బ్యాంకులు తమ గోల్డ్ నిల్వల్లో కొంత భాగాన్ని విక్రయించుకుంటూ ఉంటాయి. ఇది జరిగితే మార్కెట్ సరఫరా పెరుగుతోంది. డిమాండ్ బలంగా ఉన్నప్పటికీ ధరలపై ఒత్తిడి తెచ్చే అవకాముంది.



# చదువులో ఇద్దరూ ఇద్దరే

## విజయ్, రష్మికల డిగ్రీలపై సోషల్ మీడియా షేర్

టాలీవుడ్ ప్రేమజంట విజయ్ దేవరకొండ- రష్మిక మంధాన ఫిబ్రవరి 26న పెళ్లి బంధంలోకి అడుగు పెట్టబోతున్నారు. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ లో వీరి వివాహ వేడుకలు జరుగుతున్నాయి. ఇప్పటికే కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి ఈ జంట అక్కడికి చేరుకుంది. ఈ నేపథ్యంలో వీరిద్దరి వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా విద్యాభ్యాసానికి సంబంధించిన ఆసక్తికర విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల్లోకి రాకముందు విజయ్, రష్మిక ఇద్దరూ తమ చదువును పూర్తి చేసి తర్వాతే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. విజయ్ దేవరకొండ తొలుత హైదరాబాద్‌లోని లోకల్ స్కూల్‌లో చదివారు. ఆ తర్వాత పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి హయర్ సెకండరీ స్కూల్లో హాస్టల్‌లో ఉంటూ 10వ తరగతి వరకు చదివారు. అనంతరం హైదరాబాద్‌లోని లిటిల్ ఫ్లవర్ జూనియర్ కాలేజ్‌లో ఇంటర్ పూర్తి చేశారు. తర్వాత హైదరాబాద్‌లోని భద్రుక కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో కామర్స్ డిగ్రీ చేశారు. డిగ్రీ పూర్తయ్యాకే సినిమా

రంగంలోకి అడుగుపెట్టారు. మొదట క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు చిత్రాల్లో నటించి, తరువాత 'పెళ్లిచూపులు' సినిమాతో హీరోగా గుర్తింపు పొందారు. ఇక రష్మిక మందన్న మొదట కూర్గ్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్నారు. ఆ తర్వాత గొనికొప్పలోని స్కూల్‌లో స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేశారు.అనంతరం బెంగుళూరులోని ఎంఎస్ రామయ్య కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ సైన్స్ అండ్ కామర్స్ లో సైకాలజీ, జర్నలిజం, ఇంగ్లీష్ లిటరేచర్‌లో డిగ్రీ చేశారు. కాలేజీ రోజుల నుంచే మోడలింగ్ ప్రారంభించిన రష్మిక, తరువాత కన్నడ చిత్రం కిరిక్ పార్టీతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఆ సినిమా సక్సెస్‌తో దక్షిణాది ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ఇలా విజయ్ ? రష్మిక ఇద్దరూ డిగ్రీ పూర్తిచేసి తర్వాతే

సినిమాల్లోకి వచ్చారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో స్టార్ హోదాలో కొనసాగుతున్నారు. ఇప్పుడు పెళ్లి బంధంతో ఒకటవుతున్న ఈ జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ, వారి వెడ్డింగ్ ఫోటోల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. చదువులోనూ మెరుపులు మెరిపించిన ఈ స్టార్ కపుల్? జీవితంలోనూ సక్సెస్ ఫుల్ జర్నీ కొనసాగించాలని ఫ్యాన్స్ ఆకాంక్షిస్తున్నారు.

# దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలి

తమన్నా భాటియా వెల్లడి

నటీనటులు ఇండస్ట్రీలో వరుస అవకాశాలు ఉన్నప్పుడే వేరే ఆదాయ మార్గాలు చూసుకోవాలని నటి తమన్నా అన్నారు. లేదంటే తర్వాత చాలా ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. 15 ఏళ్ల వయసులో పరిశ్రమలోకి వచ్చిన తమన్నా 21 సంవత్సరాల నుంచి అగ్ర హీరోల సరసన నటిస్తూ మెప్పిస్తున్నారు. కొత్తగా నగల వ్యాపారాన్ని కూడా ప్రారంభించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన తండ్రి నుంచి ఆర్థిక ప్రణాళికలు నేర్చుకున్నట్లు తెలిపారు. నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలినాళ్లలో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నే చూసుకున్నారు. నాకు ఎంతో మద్దతు ఇస్తూ.. మార్గనిర్దేశర చేశారు. ఇప్పుడు నేను జాగ్రత్తలు తీసుకుంటూ రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతో పాటు ఎన్నో రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. అవే నాకు భవిష్యత్తులో ఉపయోగపడతాయి. నేను ఇలా ఆలోచించడానికి నా తండ్రే కారణం. ఆయనే వల్లే ఈ క్రమశిక్షణ నేర్చుకున్నాను. అందరికీ ఈ విషయంలో దూరదృష్టి అవసరం. ముఖ్యంగా ఇండస్ట్రీలో ఉన్నవారు అవకాశాలు ఉన్నప్పుడే సరైన మార్గాల్లో డబ్బు ఆదా చేసుకోవాలి. దాన్ని పెంచుకునే దారులు కనిపెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు' అని తమన్నా అన్నారు. ఇక ఈ ఏడాది తమన్నా వరుస ప్రాజెక్ట్‌లతో సందడి చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'వివాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్' మే15న విడుదల కానుంది. అలాగే అజయ్ దేవ్‌గణ్, సంజయ్‌దత్ నటిస్తోన్న 'రేంజర్'లో తమన్నా కూడా కీలక పాత్రలో కనిపిస్తున్నట్లు సమాచారం.



# మార్చి 4న ఆహాలోకి ఓం శాంతి శాంతి శాంతిః

తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'ఓం శాంతి శాంతి శాంతిః' ఓటీటీలోకి రాబోతుంది. ఇటీవలే ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం డిజిటల్ వేదికగా రాబోతున్నట్లు తాజాగా ప్రకటించింది. మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జయ జయ జయ జయ హే' చిత్రానికి అధికారిక రీమేక్‌గా తెరకెక్కిన ఈ సినిమా, మార్చి 4 నుంచి ప్రముఖ తెలుగు ఓటీటీ ఎ÷-లాట్‌ఫారమ్ 'ఆహా'లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. అయితే ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్లకి మాత్రం ఒకరోజు ముందుగానే




అందుబాటులోకి రాబోతున్నట్లు తెలిపింది. ఏఆర్ సజీవ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో భర్త వేధింపులను ఎదిరించి తన ఆశయాల కోసం పోరాడే ఇల్లాలు ప్రశాంతి పాత్రలో ఈషా రెబ్బా, ఆమె భర్త ఓంకార్ నాయుడుగా తరుణ్ భాస్కర్ నటించారు. జనవరి 30న థియేటర్లలో విడుదలైన ఈ మూవీలో బ్రహ్మాజీ, రోహిణి, శివన్నారాయణ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు.

# కొత్త తిరుపతిని చూస్తారు: దర్శకుడు అజయ్ భూపతి

'ఆర్‌ఎక్స్ 100', 'మంగళవారం' వంటి వైవిధ్యభరితమైన చిత్రాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే ఈ సినిమా గురించి ఆసక్తికరమైన అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు అజయ్. ఈ సినిమా ద్వారా ప్రపంచానికి తెలిసిన ఆధ్యాత్మిక కేంద్రం తిరుపతిలోని మరో కోణాన్ని, ఇప్పటివరకు ఎవరూ చూడని సరికొత్త పార్శ్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేయబోతున్నట్లు ఆయన ప్రకటించారు. మీరు




ఇప్పటివరకు చూడని తిరుపతిని చూపిస్తాను.. సిద్ధంగా ఉండండి' అంటూ ఆయన చేసిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం ద్వారా సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయకృష్ణ ఘట్టమనేని టాలీవుడ్‌కు హీరోగా పరిచయం అవుతుండటం విశేషం. ఆయన సరసన ప్రముఖ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్టును వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ మరియు సి.కె. పిక్చర్స్ వంటి దిగ్గజ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం తిరుపతి నేపథ్యంలో అజయ్ భూపతి శైలిలో ఎంత 'రా' అండ్ 'రస్టిక్'గా ఉండబోతుందో అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# అక్షయ్ మాటలు నాలో ధైర్యాన్ని నింపాయి: మృణాల్ ఠాకూర్

శరీరాకృతి ఎలా ఉన్నప్పటికీ.. ముందుగా మనల్ని మనం గౌరవించుకుంటే ఇతరులు కూడా విలువిస్తారంటోంది హీరోయిన్ మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె గతంలో శరీర బరువు కారణంగా ఎదుర్కొన్న ట్రోలింగ్ గురించి మాట్లాడారు. అది తన ఆత్మవిశ్వాసాన్ని, మానసిక ఆరోగ్యాన్ని ఎంతగా ప్రభావితం చేసిందో పంచుకున్నారు. వాటిని పట్టించుకోవడం మానేసిన తర్వాత హీరో అక్షయ్ కుమార్ సలహా తనలో ధైర్యాన్ని నింపిందని వెల్లడించారు. "నాకు ఇంకా ఆ రోజులు గుర్తున్నాయి. ఏడుస్తూ నిద్రపోయి.. వాచిన కళ్లతో మేల్కొన్న రోజులు చాలానే ఉన్నాయి. శరీరాకృతి కోసం అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నాకు నేను చెప్పుకునేదాన్ని. కానీ, నిరంతరం చేసే వ్యాఖ్యలు నన్ను నేను ప్రశ్నించుకునేలా ఉండేవి. దాన్ని అధిగమించడానికి చాలా ధైర్యం కావాలి. అప్పట్లో నా చుట్టూ ఉండేవారు కూడా నన్ను ట్రోల్ చేసేవారు. కానీ, ఒక రోజు జిమ్‌కు వెళ్లినపుడు సన్నగా ఉన్న ఓ అమ్మాయి నా దగ్గరికి వచ్చి 'నేను మీలాగా మారాలంటే ఏం చేయాల'ని అడిగింది. అప్పుడే అర్థమైంది. మనం ఎలా ఉన్నా నచ్చేవాళ్లకు నచ్చుతామని. ముందు మనల్ని మనం ప్రేమించుకోవాలి. ఇతరులు అభిప్రాయాల కోసం చూడకూడదు. మనకు మనం అలా ఇచ్చుకునే గౌరవమే మనకు ఇతరులలో విలువనిస్తుంది. ఓ సందర్భంలో అక్షయ్ కుమార్ ఇచ్చిన సలహా తర్వాత నాలో చాలా మార్పు వచ్చింది. 'ట్రోల్స్ పట్టించుకోకుండా మీరు మీలానే ఉండే స్వభావం బావుంది. ఇలానే చుట్టూ వేలమంది ట్రోల్స్ చేసిన అవేవి వినకుండా కొనసాగాలి. సినిమాలో పాత్ర కోసం సన్నగా మారాల్సి వస్తేనే మారాల'ని చెప్పారు. అప్పుడు ఆ మాటలు నాలో ధైర్యాన్ని నింపాయి. వాటినే అనుసరిస్తున్నాను" అని అన్నారు. ఇటీవలే 'దో దివానే సెహర్ మే' చిత్రంలో కనిపించిన మృణాల్.. త్వరలోనే అడివి శేష్ సరసన 'డెకాయిట్' సినిమాతో థియేటర్లలో ప్రేక్షకుల్ని పలకరించనుంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com